# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## *OFFICIAL REPORT*

*Twenty-eigth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**Saturday, the 5th March, 1966.**

The House met at Half-past Eight of the Clock

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS

REPRESENTATION FOR REDRESSAL OF GRIEVANCES OF DETENUES

**502—**

* 137 Q.—*Sarvasri P. Sundarayya, T. Nagi Reddy and C. K. Narayana Reddy* [*put by Sri S. Vemayya (Buchireddipalem)* .— Will the hon. the Chief Minister be pleased to state:

(a) whether the Chief Minister has received a representation for redressal of grievances of detenues from Sri P. Sundarayya and Sri T. Nagi Reddy on 1-4-1966; and

(b) if so, the action taken on the issues raised in the representation?

*The Chief Minister (Sri K. Brahmananda Reddy)*.—(a) No, Sir. A representation, dated 2-4-1965 was, however, received.

(b) The issues pertain to grant of family allowances, lodging of detenues at one jail or their transfer to their places of residence, supply of party papers and books, liberalisation of interviews and letters and radio sets with short-wave bands.

Family allowances in all deserving cases were granted ranging from Rs. 30 to Rs. 120 per mensem. Now the minimum has been increased to Rs. 50 and the family allowances

granted previously up to Rs. 100 were enhanced by 20 per cent with effect from 1-9-1965. The request for transfer detenues to jails nearer to their places of residence was considered by the Government and transfers to the extent possible were effected from 27-5-1965 onwards 'Janasakti' and 'People's Democracy' are now permitted to be purchased subject to the scrutiny in accordance with the existing rules. As regards other requests the Government considered it not necessary to deviate from the existing position.

శ్రీ పి. సుబ్బయ్య :—(యర్రగొండిపాలెం) :—అయా రాష్ట్రములలోవుండే డిటెన్యూస్‌ను వదలడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కులు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అటువంటప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ఈ డిటిన్యూస్‌ను విడుదల చేయడానికి ఆలోచిస్తుందా?

*Sri K. Brahmananda Reddy.*—They are all under constant review, Sir.

*Mr. Deputy Speaker.*—The question is about redressal of grievances.

*Sri P. Subbaiah.*—Release of 9 detenues is also redressal.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) :—జనశక్తి, పీపుల్స్ డెమోక్రసీ గురించి చెబుతూ రూలు ఎట్లా పర్మిట్‌చేస్తే అట్లా రూల్సు ప్రకారం చేస్తున్నాముఅన్నారు. సబ్జక్టుటు రూల్స్ పర్మిట్‌చేశామ అంటున్నారు. ఇంతవరకు అలా చేశారా లేదా అనేది క్లారిఫై చేయవలసి వుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చేశారనుకుంటాను. ఏదైనా అబ్జక్షనబుల్ మాటరు వుంటే బ్లాక్ అవుట్ చేస్తారనుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : (సత్తెనపల్లి) :—రాజమండ్రి జైలులోవున్నవారికి అక్కడ నీటిలో ఫ్లోరిన్ ఎక్కువగా వున్నందువల్ల జబ్బులు వస్తున్నాయని, అందువల్ల వారిని హైదరాబాదుకు ట్రాన్సుఫరు చేయాలని కోరారు. అసలు రిలీజుచేస్తే సమస్యేలేదు. ఆ విషయం ఏమి ఆలోచిస్తున్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రాజమండ్రి సెంట్రలు జైలులో వాటరు విషయం నా నోటీసుకు తెచ్చారు ఆ వాటర్ అక్కడ నూతినుంచే తీసి ఇస్తున్నట్లు వున్నది. టౌన్‌లో పైపు సిస్టంనుంచి వచ్చే వాటర్ సప్లయి చేయడానికి చూస్తున్నాము. అదీ కాకుండా, వేరే ఎక్కడికైనా మార్చడానికి అవకాశం వుందా లేదా అనే విషయంకూడ ఆలోచనలో వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అందరినీ రిలీజుచేస్తే ఈ ఇబ్బందివుండదుకదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారికి ఇబ్బంది లేకపోవచ్చు. కాని దేశానుకు ఇబ్బంది వుండవచ్చు.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—రెండుమూడు మాసాలలో డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సును తొలగించే అవకాశం వుందని ఈవేళ పత్రికలలో వచ్చింది. మదరాసు రాష్ట్రంలోను,

ఇతరచోట్ల రిలీజు చేశారు. డి.ఐ.ఆర్. ను స్లాక్ చేయాలనేది నందాగారు పార్లమెంటులో ప్రకటించారు. దేశంలో అంత ప్రమాద పరిస్థితులు లేనపుడు అందరికంటే ముందుగా మన రాష్ట్రంలోనే ఈ సేషను పూర్తయ్యేలోపున డెటిన్యూస్‌ను అందరిని విడిచిపెడితే ఆదర్శంగా వుంటుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కాన్‌స్టెంట్‌గా రెవ్యూ చేస్తుంటాము. రెవ్యూచేసి దేశానికి భంగకరంకాదు అనుకుంటే కన్సిషన్ చేయబడుతుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—ఈ మధ్యకాలంలో రెవ్యూచేసి ఎక్కువ సంఖ్యలో విడుదల చేద్దామనే సంకల్పం ప్రభుత్వానికి వున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కొంతమందిని ఇదివరకే రిలీజు చేశాము.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి : (మైదారం) :—సుందరయ్యగారికి, నాగిరెడ్డిగారికి ఇచ్చిన సౌకర్యాలు బాగానే వున్నాయి. అవి అందరికీ ఇచ్చారా లేక ప్రత్యేకంగా వీరు లీడరు, డెప్యూటీ లీడరు అని ఇచ్చారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అందరికీ ఇస్తున్నారు.

శ్రీ వి. విశ్వేశరరావు (మైలవరం) :—రివ్యూ చేశామని, కొంతమందిని విడిచి పెట్టామని చెబుతున్నారు. కాని, ఈమధ్య ఎవరినీ విడిచిపెట్టినట్లు లేదనుకుంటాను. రెవ్యూ ఎంతమందిని చేశారు? రెవ్యూ ఫలితంగా ఎంతమందిని విడిచిపెట్టారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కొంతమందిని విడిచి పెట్టాము, పేర్లు నాదగ్గరలేవు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—6 నెలలకు ఒకసారి రెవ్యూ చేయాలని రూల్సులో వుంది, ఆప్రకారం చేస్తున్నాము అన్నారు. ఆ ఫలితంగా ఎంతమందిని రిలీజు చేశారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇదివరకే రిలీజు చేశాము. కొంతమందిని ఇప్పుడు రెవ్యూ చేస్తున్నాము.

శ్రీ ఎస్. వేమయ్య :—ఇంతవరకు ఫామిలీ అలవెన్సు కొంతమందికి ఇవ్వలేదని నిన్న మొన్న కూడ నాకు ఒక నివేదిక అందింది. ఇంకా ఎంతమందికి ఇవ్వాలని కన్సిడరేషనులో వుంది? దానిని తొందరగా చేయిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చాల ఇచ్చాము, 84 మందికి అప్పుడే శాంక్షను చేయబడింది. ఇంక 10–15 కేసులు మాత్రం పెండింగులో వున్నాయి.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లె) :— కొన్ని కేసులు రెవ్యూ చేస్తామని చెప్పారు. ఆ రెవ్యూ చేయడంలో క్రైటిరియా ఏమిటి?

*Sri K. Brahmananda Reddy*:—Security of the Nation, Sir.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—రెండుమూడు నెలలో అత్యయిక పరిస్థితి రద్దు ఆవుతుందనే వార్తకూడ వస్తున్నది. ప్రస్తుతం అట్లా రద్దు చేసే ఆలోచన వుంది కాబట్టి రెవ్యూ చేయవలసిన అవసరంలేదు. గుజరాత్‌లో వలె మొత్తం అందరినీ రిలీజు చేసేందుకు ప్రభుత్వం ఆలోచించాలి. ఎమర్‌జన్సీలేదు అనుకునే పరిస్థితులలో దీనిని పునరాలోచించవలసిన అవసరం వుంటుంది కదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—డి.ఐ.ఆర్. లేకుండా చేస్తారని నాకు తెలియదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :— డెటిన్యూస్ జైలులో వున్నారు. వారికి యాక్టివిటీస్‌లేవు కాబట్టి యాక్టివిటీస్ రెవ్యూ చేయడానికి లేదు. పూర్వం ఏ కారణాలవల్ల జైలులో పెట్టారో అవి కాగితంమీద అట్లాగే వున్నాయి. ఇక, వేటిని అధారంగా చేసుకొని రెవ్యూ చేస్తారు. దేశంలోవున్న పరిస్థితినిబట్టి రెవ్యూ చేయాలి. దేశంలో ఎమర్జన్సీ పెద్దగా లేదనేది చూస్తున్నాము. అయితే ఏయే ఫ్యాక్టర్సును రెవ్యూ చేయవలసిన అవసరం వుంటుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—సెవరల్ కన్సిడరేషన్స్ వుంటాయి. వారు ఎవరు, ఏమి చేస్తున్నారు, ఏమిచేసారు, ఏమి చేయబోతున్నారు, వారి ఇంపార్టెన్స్ ఏమిటి—ఇటువంటి విషయాలు అనేకం వున్నాయి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—వారు జైలులో వున్నారు. ఎవరూ ఎక్కడికి పారిపోలేదు. వారు ఎవరో ఏమిటో అందరికీ బాగా తెలుసు. దేశంలో పరిస్థితులనే రెవ్యూ చేసుకోవాలి, అవి మనం చూస్తునే వున్నాము. అటువంటప్పుడు కొత్త ఫ్యాక్టర్స్ రెవ్యూ చేయడానికి ఏమి వున్నాయి? ఆటోమాటిక్‌గా వారిని రిలీజు చేయవచ్చు. కొత్త పరిస్థితులేమీ రెవ్యూ చేయడానికిలేవు. కనుక వెంటనే రిలీజు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మాకు ఇన్‌ఫర్‌మేషను వుంది. వారి యాటిట్యూడ్ ఏమిటి, చేంజి వుందా లేదా, ఎంతవరకు వున్నది, ఇంకా పాకిస్తాన్ వారు వచ్చిన తరువాత వారి యాటిట్యూడు ఏమిటి? చైనావిషయంలో వారి యాటిట్యూడ్ ఏమిటి ఇటువంటి అనేక విషయయాలు వున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—పేపర్లలో "emergency may go soon" అని వచ్చింది. కేంద్రంవారు చేసేటంతవరకు ఆగేబదులు ముందే చేస్తే బాగుంటుంది, రేపు రాజ్యసభ ఎన్నికలు జరుగబోతున్నాయి. అసెంబ్లీ సభ్యులుగా ఉన్నవారు జైలులో ఉన్నారు. వాళ్లను disenfranchise చేస్తున్నాము. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అవుతుంది. రాజ్యసభ ఎన్నికలలోగా అందరిని వదలి పెట్టే పద్ధతి చూస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఎన్నికలనేవివస్తూంటాయి; పోతూంటాయి, వాటిని దృష్టిలో పెట్టుకుని ఏమీచేయము.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ—సౌత్):—ఎమర్జెన్సీ తొలగించబోతున్నారు. కాబట్టి వదలి పెట్టుమని ప్రతిపక్షాల వారు చెబుతున్నారు. ఎమర్జెన్సీలో detain చేయడం ధర్మం అని ఒప్పుకుంటున్నట్లేనా ?

*Sri D. Seetharamiah.*—How can Dr. Chalapathi Rao expect the answer from the Opposition, Sir? He must put the question only to the Ministers and not to the Opposition.

*Mr. Deputy Speaker.*—He has not referred to the hon. Member for answer. He has referred to the hon. Chief Minister and not to the hon. Member.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ముఖ్య మంత్రిగారు ఒకవిషయం స్పష్టం చేశారు. పాకిస్థాన్ యుద్ధం యెడల వారి భావాలు గమనిస్తున్నామని అందుకే అట్లా ఉంచామని అన్నారు. చేసినవాటి బట్టి, చేస్తామని తలపెట్టే చర్యలనుబట్టికదా detain చేసేది. అట్లాకాక వారి మనసులోని అభిప్రాయాలనుబట్టి detain చేసినట్లు స్పష్టం అవుతోందికదా, భావ ప్రకటన లేకుండా చేయడమేనా మీ ఉద్దేశం ?

*Sri K. Brahmananda Reddy.*—It is a matter of opinion for him, Sir.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి) :—డిటెన్యూలను వదలిపెడుతున్నాం అన్నారు. 18 మంది శాసన సభ్యులు జైళ్లలో ఉన్నారు. నాగిరెడ్డిగారు, సుందరయ్యగారు, నారాయణరెడ్డిగారు ముగ్గురు ప్రశ్నలు వేశారు. కనీసం సప్లిమెంటరీలు వేయడానికి కూడా 18 మందిలో ఒక్కరూ లేరు. శాసన సభ్యులను వదలి పెట్టలేదు, ఎవరిని వదలిపెట్టారో ముఖ్యమంత్రిగారు చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కొంతమందిని వదలి పెట్టాము, మీకే తెలుసు పేర్లుబాగా.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) :—రెండు మూడు నెలల్లో ఎమర్జెన్సీని తొలగించే అభిప్రాయం కేంద్ర ప్రభుత్వానికి ఉందని చెబుతున్నారు. వీరందరిని అరెస్టు చేయడానికి దేశంలో వుండే ఎమర్జెన్సీ పరిస్థితులే అన్నారు. ఈ మధ్య వారి cases రివ్యూ చేయడానికి కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి కీఆదేశాలు వచ్చాయా, లేక ప్రభుత్వమే ప్రత్యేకమైన ఆలోచన చేయడానికి పూన కుంటున్నారా ?

*Sri K. Brahmananda Reddy.*—The matter of detention is for the State Government, Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ చైనా, పాకిస్థాన్ల యెడల వారి attitude గురించి చెప్పారు. It is a matter of opinion దానికి వారిని detain చేయడమనే సమస్యేగాకుండా రివ్యూ చేయవలసింది opinions కాదు; emergency ని రివ్యూ చేయవలసి ఉంది. వారి opinions ను ఆధారంగా చేసుకుని రివ్యూ చేస్తారా ? ఈ పొరపాటును అంగీకరిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను ఇంత కంటె ఏమీ చెప్పలేను. The security of the Nation is the paramount consideration.

శ్రీ వంకా సత్యనారాయణ :—విడిచిపెట్టాము, మీకేతెలుసు అన్నారు. రివ్యూ చేసి ఎవరిని విడిచి పెట్టలేదు. సభ్యులు కాని వారిని వదలి పెట్టారు. ఇతరు లెవరినైనా unconditional గా review చేసి వదలినట్లు చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వదలి పెట్టిన వారి నందరిని unconditional గానే వదలి పెట్టారు.

### Menu to Political Prisoners and Detenues

**503—**

* 197 Q.—*Sri T. V. S. Chalapathi Rao.*—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) what is the menu of the diet or food that is given to political prisoners detenus that are lodged in the several jails of the State:

(*b*) what is the average amount of money spent by the Government towards the food of each of the above categories per day; and

(*c*) whether the food is supplied by the contractors or **by** the department **itself?**

*Sri K. Brahmananda Reddy.*—(*a*) At present there are no political prisoners or detenus under the Preventive Detention Act, 1950 in the jails of the State. All the detenus now confined in the jails are detained under the Defence of India Rules, 1962. The menu of diet supplied to the detenus under the Defence of India Rule, 1962 is left to their choice.

(b) Rs. 3-50 P. per detenu per day for the diet of the detenus detained under the Defence of India Rules, 1962.

(c) For the detenus detained under the Defence of India Rules, 1962 the raw food articles are purchased locally by the jail authorities every day at a cost not exceeding Rs. 3-50 P. per detenu and the food is cooked inside the jail only.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—వారినుంచి రు 3.60 పై. లు చాలవు. ఇంకా ఎక్కువ చేయాలని representation ఏమైనా వచ్చిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రిప్రజెంటేషన్ వచ్చి ఉండవచ్చును. ఇస్తున్నది చాలును అను కుంటున్నాము. ఇదికాక several other facilities ఇస్తున్నాము. Fans, books, spectacles at Government cost, chappals at Government cost, dresses at Government cost, several other facilities are extended to them, Sir.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఇప్పుడు ఇస్తున్నది ఏ సంవత్సరంలో నిర్ణయం చేసారు ? ఈ నాటి ధరల రీత్యా revise చేసే అవకాశం ఉందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—General గా లేదు—medical grounds పై extra diet కు ఇవ్వవచ్చును.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఇప్పుడు ఇస్తున్నది ఏ సంవత్సరంలో, ఏ ఆధారంపై నిర్ణయం చేసారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇదివరకే నిర్ణయం చేసారు. 1964 లో అనుకుంటాను. చలపతిరావుగారు అడిగినది నిజమే. There is a request, Sir, by detenus that it should be raised to Rs. 4½ per day.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గుడ్డలకు ఇచ్చే allowance ఆరు నెలలకు ఒకసారి ఇస్తున్నార్నా, సంవత్సరానికి ఒక సారి ఇస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—గుడ్డలకు వేరే ఇస్తారు. రు. 10 లు. నెలకు సిగరేట్లకు మిగతా ఖర్చులకు ఇస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—Clothing allowance ఆరునెలలకా, సంవత్సరానికా అని.

*Sri K. Brahmananda Reddy.*—I have not got that information. అట్లాగే ఉంటుందేమో.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :— Non-vegetarian food తినే వారికి మీరు ఇచ్చేది సరిపోదేమో, వారికైనా ప్రత్యేకంగా హెచ్చించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఒక్కొక్కసారి vegetarian food non-vegetarian food కంటె costlier.

### MISAPPROPRIATION OF N.D.F.

**504—**

* 1779 (Z) Q.—*Sarvasri Ramachandra Rao Deshpande (Narayankhed), P. Rajagopal Naidu and R. Ramachandra Reddy.*—Will hon. the Chief Minsiter be pleased to state:

(a) whether it is a fact that the Zilla Parishad Chairman of Medak district, Sri Jagpathi Rao has misappropriated certain amounts collected by him towards the National Defence Fund in 1962 as reported in the issue, dated 13th November 1965 of the Andhra Reporter;

(b) if so; what is the amount involved therein; and

(c) what are the steps that the Government has taken so far in this regard?

*Sri K. Brahmananda Reddy.*—(a) No complaints have been received, nor any other information is available with Government about the alleged misappropriation of National Defence Fund collections in 1962 by Sri P. Jagapathi Rao, Chairman, Zilla Parishad, Medak district.

(b) and (c) Do not arise in view of answer to (a) above.

*Sri Ramachandra Rao Deshpande.*—Mr. Speaker, Sir. It is very strange that the hon. Chief Minister says that there are no complaints. But there are press reports saying that the complaints have been lodged in the court itself. And then how is it that he says that there are no complaints? There are even receipt books that are given for the amounts paid and the amounts have been misappropriated. In the face of it, how is it he says that it is not true, Sir?

*Sri K. Brahmananda Reddy.*—No, Sir, in a question of this type it is better if friends observe some restraint instead of merely trying to ventilate their differences in the districts.

*Mr. Deputy Speaker.*—On the authority of the newspaper he is saying.

*Sri P. Rajagopal Naidu (Tavanampalle).*—Yes, Sir, certainly so.

*Mr. Deputy Speaker:*—Possibly Government have no information.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అది సరేనండి. వారు అనేది ఏమిటంటే ఇలాంటి question వేయకుండా ఉంటే మంచిది అన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అట్లా అనలేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఇంక ఏమిటి అన్నారు.

*Mr. Deputy Speaker.*—Did he say that such question should not be repeated

*Sri K. Brahmananda Reddy.*—No, Sir, I only said.........

*Mr. Deputy Speaker.*—'Restraint'......

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—'Restraint' అంటే ఆయన misappropriate చేస్తే అడగ కూడదవా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Misappropriate చేయలేదని నా information అని మనవి చేస్తున్నాను కదా.

*Sri Ramachandra Rao Deshpande.*—It is not a complaint in that sense, but there are complaints in the sense that they have been lodged in the regular Court and there are charges against the Medak Zilla Parishad President. So, in the face of that, am I to understand that every thing is not true?

*Sri K. Brahmananda Reddy.*—I have no information, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, జిల్లా పరిషత్తు అధ్యక్షునిమీద ఆట్లా తీసుకు రావద్దని అన్నారు. బాగానే ఉంది. Restraint అన్నారు. గవర్నమెంటు restraint గా ఉన్నదా? ఏమి డబ్బు మింగినా ఏది తిన్నా ఏమీ మాట్లాడకుండా ఉండామనే restraint ను గవర్నమెంటు అబ్జర్వ్ చేస్తున్నదా? Defence funds గురించి ప్రశ్నలువేస్తే enquiry జరిగితే అది బయటికివస్తే బాగుండదని డిఫెన్సు బాగా గౌరవంగా జరుగుతోందని చెప్పడానికి దాపరికం చేయడానికి గవర్నమెంటు restraint ను observe చేస్తున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—లేదు. అదికాదు. దాపరికం చేసేదిలేదు. Questions వేయ వచ్చు. Against a responsible man, a Zilla Parishad Chairman, a capable and good man ఊరికే ఏదో అంటే నేను సులభంగా చేయకూడదని మనవి చేశాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, వారు information లేదని చెప్పారు. అంత వరకు చెప్పి ఉంటే బాగా ఉండేది. Restraint గా ఉండాలి. జిల్లా పరిషత్తు చైర్మన్ కాబట్టి అన్నారు. ప్రశ్న వేసే ఆయన ఎం. ఎల్. ఏ. ఆయన జిల్లా పరిషత్తు చైర్మన్ కాబట్టి restraint గా ఉండాలా? ఇంకొకరు అయితే free గా వేయవచ్చునా? ఏమిటి వారి ఉద్దేశ్యం? What is the difference ? ఒక official misappropiate చేసినదానికి non-official misappropriate చేసినదానికి వారిదృష్టిలో ఏమైనా తేడా ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను మనవి చేసేది తేడాలున్నాయని కాదు. My information is that there is nothing. అటువంటి దానికి ఎందుకు వేస్తారని చెప్పడం తప్ప మరేమి కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల):—అధ్యక్షా, ఇందులో ఉన్నది ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

"Complaints have been lodged under sections 409 and 477-A of the Indian Penal Code. The Zilla Parishad Chairman also faces a change for mis-appropriation of the national defence fund collected by him." చాలా వివరాలున్నాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎక్కడండి అది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఏ రిపోర్టు అయితేనేం పీనల్‌కోడ్ సెక్షన్సు 409–477 క్రింద కంప్లయింటు దాఖలైనదన్న తరువాత ఏపేపరు అయితేనేం; కాని పేపరుకూడా పంపిస్తాము.

*Sri K. Brahmananda Reddy.*—There are papers and papers, Sir. They can put a specific question. I will get the information and answer that.

*Sri Tenneti Viswanatham.*—Any way, Sir, I am putting it specifically before the hon. Chief Minister. This is reported in "Andhra Reporter" dated November 13, 1965. Will the hon. Chief Minister please enquire into it? I shall pass on the paper.

*Sri K. Brahmananda Reddy.*—No, Sir, unless an hon. Member puts the question on his responsibility, I am not prepared to do it.

శ్రీ వి. శ్రీకృష్ణ:—Specific question వేయాలంటున్నారు. ఇక్కడ ఇచ్చింది ఏమిటంటే 13–11–65 తేదీ "ఆంధ్ర రిపోర్టర్"లో పడినటువంటిది. National Funds గురించి కంప్లయింటు డేటు పత్రికలన్నీ ఇచ్చిన తరువాత ఆ పత్రిక చదివి అందులో పేరు చదివి అవసరమైతే కావలసిన explanation అడిగి అయినా సరే డిపార్టుమెంటల్ ఎన్‌క్వయిరీపెట్టి అయినా సరే సమాధానం చెప్పాలి. తెలియదు అనడం సరియైన సమాధానంకాదు. సరియైన సమాధానం ఇప్పించుతారా ?

*Sri K. Brahmananda Reddy.*—No, Sir, I do not take cognisance of it. Unless a specific question is put to me I cannot answer.

*Sri V. Srikrishna.*—Specific question mentioning the date...

*Sri K. Brahmananda Reddy.*—I have no information.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఇక్కడ question లో అది ఉంది. 13th November 1965 "ఆంధ్ర రిపోర్టరు"లో ఇట్లా అచ్చువేసి ఉన్నది అది నిజమా కాదా అని అడిగారు. Particularly they have given reference to that.

*Sri K. Brahmananda Reddy.*—I do not know. No complaints have been received nor any other information is available with the Government about the alleged misappropriation of national defence found collection in 1962, by Sri P. Jagapati Rao, Chairman, Zilla Parishad, Medak district. I have already read that, Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—విశ్వనాథంగారు చదివినదిగాని దానిలో ఉన్నదిగాని అదంతా తప్పని చెప్పితే అభ్యంతరంలేదు, ముఖ్యమంత్రిగారు చెప్పింది చెప్పనట్లుగా తీసుకొనడానికి కాని దీనిలో ఉన్నటువంటిది ఫలానా specific గా sections క్రింద కంప్లయింట్సు ఉన్నాయని చెప్పారు. ఆ question లోపల చెప్పినవాటికి సమాధానం తెప్పించుకోవలసిన అవసరముంది. అస్పష్టంగా vague గా corruption charges

ఉన్నాయని అంటే అది తీసివేసినా ఫరవాలేదు. Specific గా item by item వచ్చిన తరువాత తప్పక ఏదో ఒకటి సమాధానం చెప్పవలసిన అవసరముంది.

"I have no information" is no information.

*Sri K. Brahmananda Reddy.*—This is my information. I have no other information.

*Sri Pillalamarri Venkateswarlu.*—We do protest, Sir. This is not the way how to treat this House. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు I have no information. ఇదే ఇంతకంటే చెప్పను అంటున్నారు. దానిలో specific question వచ్చిన తరువాత ఫలానా ఫలానా సెక్షన్స్ క్రింద జరిగినావని చెప్పారు. Reply చెప్పేముందు he has to verify whether these particular sections దానిమీద పెట్టినవి కరెక్టు అవునా కాదఅని. అది కూడా లేకుండా no information అంటే ఎట్లా కుదురుతుంది ? He must give some information to the House.

*Sri K. Brahmananda Reddy.*—I have given necessary information according to the question. The question is whether it is a fact that the Zilla Parishad Chairman of Medak district has misappropriated certain amounts collected by him toward National Defence Fund in 1962 as reported in the issue, dated 13th November 1965 of the Reporter. I said I have no information. No complaints have been received.

***Sri V. Srikrishna:***— Point of order raise చేస్తున్నాను. Dates ఏమైనాకాని as reported in the issue of "Andhra Reporter" on a particular date అని date ఇచ్చినప్పుడు దానిలో ఫలానా సెక్షన్స్ క్రింద బుక్ చేశారని కోర్టు విషయం వచ్చింది. అన్నీ వచ్చినప్పుడు 1962 సంవత్సరానిదా అనికాదు పత్రికలో పడ్డది specific గా details ఇచ్చిన తరువాత it is the responsibility of the Government to get the information or enquire about it and then give a specific reply to the question.

*Sri K. Brahmananda Reddy.*—I have given the information. I have no other information.

*Mr. Deputy Speaker.*—The information that they have said, *viz.*, that complaints have been filed in the Court whether that information according to the..............

*Sri K. Brahmananda Reddy.*—I have no information, Sir.

*Sri Tenneti Viswanatham.*—Sir, may I ask the hon. Chief Minister to be a little more considerate to this House? The question raised in this specifically was that cases also have been filed and the reference to the newspaper also was given. It is only proper for the department to supply the hon. Chief Minister with all the necessary information instead of letting him down in this manner. I think the hon. Chief Minister.................

*Sri K. Brahmananda Reddy.*—No, Sir, with due respect to Viswanatham Garu no body let me down. It is not our duty to go into what 'Andhra Reporter' has said. We have got to answer the question put by hon. Member. My information is that no complaints have been received nor any other information is available with the Government about the alleged misappropriation. That is my information.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—Suits file చేశారో లేదో information తెప్పించి చెబితే సరిపోతుంది.

*Sri K. Brahmananda Reddy.*—If the hon. Member puts a question, I will bring it.

*Mr. Deputy Speaker.*—The whole thing is boiling to that.

*Sri K. Brahmananda Reddy.*—It is not my business. If the hon. Members take the responsibility I will certainly bring it. What is there Sir? Let any hon. Member put the question, I will get it within a week.

శ్రీ వి. శ్రీకృష్ణ :—విషయం అదికాదు. ఏదైనాసరే. ప్రెస్సులో రిపోర్టు అయితే గవర్నమెంటు తన డిపార్టుమెంటు ద్వారా enquire చేయించాలి. మెంబర్సుకి మాకు responsibility ఉంది. కంప్లయింట్సు individuals నుంచే కాకుండా responsible గా ప్రెస్సులో వచ్చిన విషయాలు అనేక విషయాలు question రూపంలో information తెలుసుకొనడానికి ప్రయత్నం చేస్తాము. That news goes to the press and then the public will read it. ఆ responsibility ఉన్నది. ఫలానా ప్రెస్సులో వార్త వచ్చింది. ఏమి జరిగిందని ప్రశ్నవేసిన తరువాత ఇంకా specific గా వేయాలంటే ఇంక ఇంతకంటే specific గా ఎట్లా ఉంటుందో అర్థం కావడంలేదు. Information ఇవ్వవలసిన responsibility గవర్నమెంటుమీద ఉంది. దానిని evade చేయడం మంచిదికాదు.

*Mr. Deputy Speaker.*—He has agreed to give the information.

*Sri V. Srikrishna.*—That is true, Sir. He has asked for another question.

శ్రీ పి. రాజగోపాల నాయుడు :—ఏలాంటి question వేయాలని అడుగుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—దానిలోనే ఉంది. ఇండియన్ పీనల్ కోడ్ క్రింద రెండు కేసులు file చేశారా అని. If he puts the question he will get the information.

*Sri P. Rajagopal Naidu.*—That is here, Sir.

*Sri V. Visveswara Rao.*—Point of order, Sir.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— "Point of order" తీసుకుని attempt చేయడం బాగాలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—స్పెసిఫిక్ క్వశ్చను వేయాలని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇది పాయింటు ఆఫ్ ఆర్డరా ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—తమరు విని తరువాత point of order వుందో లేదో చెప్పండి. వేసిన క్వశ్చనును స్పీకరుగారు admit చేసిన తరువాత ఇది specific question కాదు. దీనికి answer లేదు అనిచెప్పి, ఏదైన సరే ఇంకొక మెంబరు ప్రశ్నవేస్తే చెబుతాను అనడము సరియైనదేనా అని తమరూలింగు అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—రూలింగు ఏమీలేదు. There is no question of ruling and no point of order.

*Sri V. Visweswara Rao.*—The question is in order. The hon. Speaker has admitted the question and in that it was specifically stated that there is a case against the Zilla Parishad President. Now the hon. Chief Minister is asking us to put a specific question.

*Mr. Deputy Speaker.*—The specific question is whether he has misappropriated as reported in the papers. Specific question does not mean whether suits are filed in the court or not. There is no point of order. If he wants any clarification, he can ask.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :—అధ్యక్షా, 1962 లో జగపతిరావు అనే ఆయన జిల్లా పరిషత్తు చైర్మన్‌గా వున్నారా ? అసలు ఈ ప్రశ్నను డిపార్టుమెంటు ఆన్సరు చేయడములోనే తప్పుచేసినది. జగపతిరావుగారు 1962 లో జిల్లా పరిషత్తు చైర్మన్‌గా వున్నారని అర్థమవుతున్నది. ప్రభుత్వము దానిని clarify చేసి, అప్పుడు చైర్మన్‌గా ఎవరున్నారో చెబుతారా ?

*Sri K. Brahmananda Reddy.*—In 1962 so far as I know he was not the Chairman, Zilla Parishad. Mr. Baga Reddy was the Chairman, Zilla Parishad.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—అధ్యక్షా, specific question వుంటేనే సమాధానము చెబుతాను. ఇట్లా question వస్తే నేను సమాధానము చెప్పను. అని ముఖ్యమంత్రిగారు అన్న పాయింటును తీసుకుని వస్తున్నాను. I would like to draw your attention, Sir. It is a very serious matter for us. It affects the privilege of the House itself. మాకు ఇప్పుడు question చేసే పద్ధతి ఫలానా పేపరులో ఈ informationవుంది. అవి correct అవునా కాదా అని అడిగాము అనుకోండి. కరెక్టు కాదని అంటే I can understand and appreciate it. అంతేగాని దానిలోవున్నది మేము confidence లోకి తీసుకోము. That is not the way of questioning. మాకు ఎట్లా questions వేయాలో ఇన్ని సంవత్సరాలు అయిన తరువాత ఉపన్యాసము చెబితే we will not able to do anything. You kindly excuse me, Sir. Question లో అన్నీ specific గా వున్నవి. He has to give some sepecific reply, దానిలోవున్న విషయము తప్పు అయితే ఆపేపరుమీద damage suit వేసుకోవచ్చు. ఆ చైర్మన్‌గారి conduct సరిగా వుందని justify చేయడానికి అన్ని అవకాశాలుంటాయి. He can also come out openly unblemished. He must give us a categorical reply. If he has no information today, let the question be postponed for tomorrow and let him get the information and then put it before the House, Sir, at least by tomorrow. Or else it is a bad precedent. You should not allow the hon. Chief Minister to give such replies. అవేమీ లేకుండా ఇట్లా చేసినట్లయితే చాల చిక్కు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మనము దారితప్పిపోకూడదు. Let us not go off the rails. The point is I have answered the question as put. I have no other information. If hon. Members want anything I would request them to put that question specifically.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, నేను దీనికి సంబంధించి 5 ప్రశ్నలు వేశాను. ఫలానా జగపతిరావు ఫలానా గ్రామములో ఫలానా వ్యక్తినుంచి 1100, 500, 600 రూపాయలు వసూలు చేశారని రసీదులు ఇచ్చారని, అది దేశరక్షణ నిధికి జమ చేయలేదని specific questions వేశాను. ముఖ్యమంత్రిగారు specific questions వేయండి అంటున్నారు. నేను specific question వేస్తే నాపేరు దీనికి add చేశారు. నావి 5 ప్రశ్నలు వున్నవి. మెదక్ మున్సిఫ్ కోర్టులో కేసులు నడుస్తున్నవి. వేమారెడ్డి అనే ఒకవ్యక్తి కోర్టులో కేసు పెట్టారు. 5 వేల రూపాయలు కొట్టేశారని రసీదులు produce చేశారు. కేసులు లేవు అని....

*Sri K. Brahmananda Reddy.*—It is all leading into gossip, Sir If he has put that question, let it come, I will answer.

*Mr. Deputy Speaker.*—I will find out.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి :—5 ప్రశ్నలు వేశాను అని చెబుతున్నాను. గసిప్ కాదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—5 ప్రశ్నలు వేయండి. 10 వేయండి. ఎన్ని ప్రశ్నలైనా వేయండి. It is our duty to answer. అవి వచ్చినప్పుడు మేము answer చేస్తాము.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి .—గాసిప్ అని ముఖ్యమంత్రిగారు ఎట్లా అన్నారు. Specific గా 5 ప్రశ్నలు వేశాను అని చెప్పినప్పటికి gossip అని అంటున్నారు. ఆ gossip ఏదైతే వుందో దానిని withdraw చేయాలని demand చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—రామచంద్రారెడ్డి గారూ, ఇలా నిలబడ్డం సరిగాలేదు. సమంజసంకాదు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— Specific questions వేయాలి అంటే specific questions వేశాను అని దృష్టికి తీసుకొని వస్తున్నాను. Gossip అని వారు అంటున్నారు.

*Sri K. Brahmananda Reddy.*—This is not the time, Sir. If they have put 5 or 6 or 10 questions, certainly they will come up for answer and I will answer them.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అధ్యక్షా, "whether it is a fact that so and so has misappropriated" అనేది question. Misappropriation అయినదో లేదో, enquiry ఎవరు చేశారు ? "Not misappropriated" అని చెప్పారుకదా. ఎవరు ఎంక్వయిరీచేసి వుంటారు. ఆ ఎంక్వయిరీ రిపోర్టు మాకు ఏమైన చెబుతారా ? అదంతా table పైన పెడితే పోతుందికదా !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Enquiry ఎవరు చేసినది information లేదు. My information in this file is that he has collected some funds for the Medak college in his individual capacity.

Only additional Secretary to Government went and enquired into the matter and found there is nothing.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:—ఆ ప్రశ్న వేరు. ఇంకొక ప్రశ్న వస్తున్నది. నేను రామచంద్రరావు దేశపాండేగారు కలసి ఒక ప్రశ్న ఇచ్చాము. రామచంద్రారెడ్డిగారు వేరే ఇంకొక ప్రశ్న ఇచ్చారు. రామచంద్రరెడ్డిగారి క్వశ్చనువేరు. వారి ప్రశ్న వేరే వుంటే బాగుండేది. దానిని, దీనిని club చేశారు. మా ప్రశ్న wording వేరు. వారిచ్చిన ప్రశ్న wording వేరు అని తెలుస్తున్నది. రెండు ప్రశ్నలుగా వస్తే బాగుండేది. Specific question లేదని ముఖ్యమంత్రిగారు

చెబుతున్నారు. Enquiry చేశారా అని అడిగితే కాలేజీకి అయన ఏదో individual గా వసూలు చేసిన దానిమీద enquiry చేశామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. కాలేజీకి సంబంధించిన విషయము మేము అడగలేదు. N.D.F. ను అతను misappropriate చేసినది నిజమేనా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—లేదని చెప్పారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు :—లేదు అంటే దేని ఆధారముగా చెప్పారు? Enquiry చేశారా ? Enquiry చేసివుంటే ఎవరు చేశారు అని విశ్వనాథంగారు అడిగిన ప్రశ్నకు సమాధానం కావాలి.

*Sri K. Brahmananda Reddy.*—If he had seen my answer he would have known. My information here is "No complaints have been received."

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—Complaints receive కానక్కరలేదు. "Is it a fact that he has misappropriated" అనేది ప్రశ్న. Complaints మేము అడిగామా ? "Whether any complaints have been received by the Govern ment." అంటే వారు చెప్పింది వస్తుంది. మేము అడిగినది ప్రశ్న whether it is a fact that an amount has been misappropriated by him" అని అయినపుడు misappropriate చేశారా? చేసినది fact అవునా కాదా అనే దానికి సమాధానము చెప్పాలి.

*Sri K. Brahmananda Reddy.*—No complaints have been received and no other information is available with the Government. Where is the question of enquiry?

*Mr. Deputy Speaker.*—I think the whole confusion is because Sri Ramachandra Reddy's questions have been clubbed with this. In clubbing this question, the answer is also confusing. Let me see what Mr. Ramachandra Reddy's specific questions are and after looking into the file if they are to be separated, I will spearate them. They must be sent to Government. Our office will do it.

*Sri Vanka Satyanarayana.*—Meanwhile let him withdraw the word 'gossip'. అధ్యక్షా, వీరు specific question వేశారు. కాని అది club చేశారు Confuse అయినారు. దానికి దీనికి సంబంధం లేదేమో అని. Specific గా అడిగితేవారు gossip అని సమాధానము చెప్పారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారు ఏమి కృశ్నను వేశారో నాకు ఎట్లాతెలుస్తుంది. నాకు వచ్చిన కృశ్నను నాకు తెలుస్తుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—"గాసిప్" అని ఉపయోగించడము పార్లమెంటరీయా ?

*Mr. Deputy Speaker.*—It is not unparliamentary.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—మంత్రిగారు గాసిప్ కొట్టటం లేదు కదా ?

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అధ్యక్షా, ఇప్పుడేకాదు, ఇదివరకు ఇటువంటివి జరిగాయి. నేను పంపిన questions ను club చేయటంతో నాకు ఇబ్బంది వచ్చింది. మేము ఏమి question వేశామో గవర్నమెంటుకు తెలియదు. కనుక on all facts ఒకటె matter అయితే తప్ప లేకపోతే club చేయకూడదనిమీరు instructions ఇవ్వాలి. లేకపోతే ఇబ్బంది వస్తున్నది.

*Mr. Deputy Speaker.*—If Mr. Ramachandra Reddy's question is separate, I shall see that the information is given by the Government. If Ramachandra Reddy's specific questions are there...

శ్రీ వి. శ్రీకృష్ణ :—విశ్వనాధంగారు ఒక మిస్ ఎప్రిహెన్షన్ జరిగిందన్నారు. ఫలానా ఇండివిడ్యువల్ గురించి, ఫలానా సంవత్సరంలో ఫలానా దానిలో report అయినదా అని అడిగితే దానిని విచారించి సమాధానం చెప్పటం ప్రభుత్వ responsibility. గసిప్ అని తీసుకు వచ్చి ఇక్కడ చెప్పటం మంత్రుల బాధ్యత కాదు కదా. Proper enquiry చేయాలి. దాని మీద ఏమి రిపోర్టు వచ్చిందో మాకు చెప్పాలి. ఎట్లా విచారణ చేశారు ? ఎవరు విచారణ చేశారు ? దాని result ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— చాలా మిస్అండర్‌స్టాండింగ్ ఉంది. నా answer కనుక మీరు చదివితే 'No complaints have been received and no other information is available with the Government'. The question of enquiry does not arise. Where is the complaint?

*Sri V. Srikrishna.*—This is the complaint. The question itself is a complaint.

*Sri K. Brahmananda Reddy.*—No.

*Mr. Deputy Speaker.*—That is not a complaint. It is only the information that is being sought, but not a complaint. If Mr. Ramachandra Reddy's question is separate the whole question would come to the House. Members should be satisfied now that if Mr. Ramachandra Reddy's questions are really sent to them, the answer will come here and then we will certainly have discussion. I request that let us keep the decorum of the House.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఇప్పుడు వారు తోచిన సమాధానం వారు చెప్పారనుకోండి. రామచంద్రారెడ్డిగారు 5 ప్రశ్నలు పంపించారు, ఇవన్నీ వున్నాయి' అని అంటే గాసిప్ అని త్రోసేయటం, గాసిప్‌ను ఆధారంగా చేసుకొని ప్రశ్నలు వేయటం అని మోషన్ గురించి అనటం బాగాలేదు.

It is a reflection and I will request you to see that it is withdrawn by the hon. Chief Minister. That is a very serious point which has affected the opposition and the hon. member.

*Mr. Deputy Speaker.*—In discussions and talks certain issues do come up but they do not mean any aspersions on anybody.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—'గాసిప్' మీద రైజ్ చేయలేదు. సీరియస్‌గా వారికి వచ్చిన information బట్టి చెప్పారు. రామచంద్రారెడ్డిగారు తెలంగాణా నాయకులలో ఒకరు. వారికి వచ్చిన information ను ఆధారంగా తీసికొని ఎంతో శ్రద్ధతో ప్రశ్నల రూపంలో పంపితే office లో అన్నీ club చేస్తే వారు నా ప్రశ్నల సంగతి ఏమిటి అని అడిగి నప్పుడు It is a serious thing Sir. The Chief Minister has no need or any occasion to pass such a remark. I take strong objection to the remark made by the Chief Minister.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— శ్రీ వెంకటేశ్వర్లుగారు పెద్దవారు కాదని, రామచంద్రారెడ్డిగారు అంతకంటే పెద్దవారు కాదని నేను అనలేదు. నా point ఏమిటంటే ఆయన ఆ వూళ్ళో 1,100 చేశాడు. ఈ వూళ్ళో 500 చేశాడు అనే ధోరణిలో మాట్లాడుతుంటే మాదగ్గర information ఏమీ లేదన్నాను. మాదగ్గర information వుంటే I can get up and say మీరు అడగవచ్చు. నేను అయిదు ప్రశ్నలు వేశాను. దాని సంగతి ఏమైనదని అడగవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అంతేనండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—No, Sir. కావాలంటే టేప్‌రికార్డు తెచ్చి చూడండి. ఆ వూళ్ళో 1,100 రూపాయిలు చేశాడు. ఈ వూళ్ళో 300 రూపాయిలుచేశాడు అని ఊరికేమాట్లాడితే it is not proper Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—స్పెసిఫిక్‌గా విూముందు పెట్టారు.

*Mr. Deputy Speaker.*—He has no information.

*Sri Pillalamarri Venkateswarlu.*—The Chief Minister has no occasion to call it as a gossip and pass such aspersion against the hon. Member.

### CHANGE IN SYLLABI OF LANGUAGE TEST

**505—**

* 1335 *Q.*—*Sri P. O. Satyanarayana Raju (Kosigi).*—Will the hon. Chief Minister be pleased to state:

(a) whether there are any proposals before the Government to change the syllabi of the language test conducted by the State Public Service Commission; and

(*b*) if so, what are the changes proposed?

*Sri K. Brahmananda Reddy.*— (*a*) and (*b*) A proposal to prescribe a specific curriculum for the Second Class Language Test in Telugu is under consideration.

*Sri P. O. Satyanarayana Raju.*—Is the scheme going to be implemented, Sir?

*Sri K. Brahmananda Reddy.*—It will be implemented Sir. At present there is a specific proposal. I cannot say the actual time. But it will be implemented.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అసలు implement చేశారా? చేస్తే ఎప్పుడు చేశారు?

*Sri K. Brahmananda Reddy.*—They are awaiting the proposal from the Public Service Commission.

### Communication from the Planning Commission to effect economy in expenditure

**506—**

* 1484 *Q.*—*Sarvasri A. Sarveswara Rao, V. Satyanarayana and B. Dharmabiksham.*—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) whether the State Government received any communication either from the Planning Commission or from the Union Government in September or October 1965 suggesting some measures of economy such as cutting down of administrative expenditure and rationalising tax structure during Pakistan aggression; and

(*b*) what are the measures of economy adopted?

*Sri K. Brahmananda Reddy.*—(*a*) Yes, Sir. A communication on the subject was received from the Planning Commission on 14-9-1965.

(*b*) The Government have decided to undertake the following economy measures—

*Economy on staff—*

(i) that the expenditure on staff in each department should be reduced by about 10 per cent;

(ii) that no fresh non-technical staff should be sanctioned during the current year and that even technical staff should be sanctioned only where absolutely necessary.

(iii) that no proposals for upgrading of existing posts or changes in the existing pay scales should be entertained.

*Economy in purchase of staff cars and Government vehicles—*

(i) that proposals for the purchase of staff cars and other Government vehicles should be deferred;

(ii) that strict economy should be observed in the consumption of petrol for Government vehicles.

*Economy on project and building costs:—*

(i) that expenditure on projects should be cut down by 5 per cent without reduction of the physical targets;

(ii) that ordinarily schemes involving construction of buildings should not be taken up during the period of the emergency and no tenders should be called for even under sanctioned building schemes without the prior approval of the Government.

*Economy in stationery:—*

That every Government office should secure a minimum economy of 10 per cent in the expenditure on stationery and other office contingencies whether obtained from the Stationery Department or purchased from the open market.

*Schemes:—*

Plan and non-Plan schemes which do not yield quick results will be deferred or slowed down.

శ్రీ విశ్వేశ్వరరావు:—Offices లో 10% cut చేయాలన్నారు. గుమాస్తాలలో ఎంత మందిని cut చేశారు ? డిప్యూటీ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, ఎసిస్టెంటు సెక్రటరీలను ఎంత మందిని పెంచారో చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఆ information నావద్ద లేదు. This is what we have decided and they have got to be enforced by the departments. దీని implementation లో ఎంతవరకు ఏమి జరిగిందో ఆ సమాచారం లేదు. That information is not with me.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రశ్నలోనే "ఎంతవరకు implement చేశారు?" అనివుంది.

*Sri K. Brahmananda Reddy.*—These are the measures.........

*Sri Vavilala Gopalakrishnayya.*—They are not adopted.

*Sri K. Brahmananda Reddy.*—These are the measures that are being taken. I think, probably, before the end of this month or by the time I reply to the debate in the House, I will be able to give some information. ఎంతవరకు దేనిలో చేశారనేది ఎవాల్యుయేషన్ చేస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—లోడ్ ఆఫ్ వర్క్‌ను బట్టి స్టాఫ్ ప్యాటర్న్ రేషనలైజ చేయటానికి ఆలోచిస్తారా ?

*Sri K. Brahmananda Reddy.*—There is an organisation and methods division which continually goes into these things.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—ఎకానమి మెజర్స్‌లో—మంత్రులు ప్రారంభోత్సవాలకు పోవటంవల్ల జరిగే వృధావుంది కనుక దాని గురించి ప్రభుత్వం ఆలోచించిందా ? ఒక పాత హెల్త్ సెంటర్ రిపేర్సు చేస్తే దానికి ఇక్కడనుండి మంత్రిగారు కర్నూలు వెడతారు ప్రారంభోత్సవం చేయటానికి. కనుక ఈ విూట నొక్కుడు కార్యక్రమాలను ప్రారంభోత్సవ ఖర్చులను తగ్గించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మంత్రులు పోయేది వృధాకాదు. ప్రారంభోత్సవం ఇన్సిడెంటల్. మంత్రుల main duty ఏమిటంటే to meet public, to know their demands an to meet their wishes. That is more important. These are incidental. ప్రారంభోత్సవం అయితే మంత్రిగారు మరి ఇద్దరే లోపలికి వెడతారా ? అక్కడకు 2,3 వేలమంది ప్రజలు వస్తారు. Public meeting వుంటుంది. వారి గ్రీవెన్సెస్ తెలుసుకోవచ్చు. వారి ఇబ్బందులుతెల్సుకొని చూడవచ్చు. వారికి ఏమిచేయాలో చెప్పవచ్చు. In this demorcacy that is the most vital thing.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఈ 10% cut ను staff కు apply చేస్తున్నారు. ప్రతి కేటగరీలో కొంత తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా ? లేక మొత్తం కేటగరీలనే ఎత్తివేస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మొత్తం కేటగరీలను ఎత్తివేయడం అనే ప్రశ్న లేదు. ఏదైన ప్రత్యేక కారణాలు ఉంటే తప్ప.

శ్రీ వంకా సత్యనారాయణ :—10% cut యిప్పుడు పెట్టారు. మంత్రుల పర్యటనల గురించి ప్రజాస్వామ్యం అంటున్నారు. ఈ మధ్య క్రొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రిగారు, గ్రామ గ్రామానికి, ఇంటింటికి వెళ్ళి వెంకు వెం, 30 రోజులు తిరిగారు. 20 మంది కంటె లోపల విందులలో ఏర్పాటు చేయరాదని ఆర్డర్లు ఉన్నాయి, ఈ విధంగా డిన్నరుమీద డిన్నర్లు జరుగు తున్నాయి. దీని గురించి ఆలోచించారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—30 రోజులు టూరు అంటె అంత contacts ప్రజలతో ఉన్నాయి అని అనుకోవాలి. డిన్నర్సు గురించి—They are not good either by ministers or by others—అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :—మొదట appoint చేయడం, తరువాత రిట్రెంచ్ చేయడం ఎందుకు జరగాలి? మొదటే సరిగా చూచుకొని ఎందుకు చేయరాదు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పరిస్థితుల ప్రభావాన్నిబట్టి ఉంటుంది. Financia implications and so many other things ఉంటాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ఎకానమీ మెజర్సును ప్రతి ప్రభుత్వం చేస్తుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు, ఎమర్జన్సీ టైములో, జిల్లా heads ను, మంత్రుల చుట్టూ మూగవద్దని ఒరల్‌గా చెప్పారు. అది అమలు జరుగుతున్నదా? ఈ 10% cut. మంత్రివర్గానికి కూడ వర్తిస్తుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఈ cut మంత్రివర్గానికి, ప్రతిపక్షానికి వర్తించదండి. రెండవదాని గురించి—I think so, Sir. I think instructions have been sent by the Chief Secretary. I will, any way, confirm it later.

## Discussion of the plan by the Planning Commission with the Soutern States

**507—**

* 1478 *Q.—Sarvasri A. Sarveswara Rao and V. Satyanarayana.—* Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Planning Commssion had discussion on the Plan schemes jointly with the States in the Southern Region in the last week of August, 1965;

(b) whether Andhra Pradesh has participated in this meeting; and

(c) if not, the reasons therefor and whether the deliberations and outcome of the above meeting was informed to this State.

*Sri K. Brahmananda Reddy.*—(a) The Deputy Chairman of the Planning Commission and the Union Finance Minister had discussion with the Chief Ministers of Madras and Mysore and the Governor of Kerala at Bangalore on 29-8-1965 on questions relating to resources mobilisation by the States for financing their States' plans.

(b) No, Sir.

(c) The Deputy Chairman informed me on 14-9-1965 that due to an unfortunate slip in his office, I was not invited for this meeting. He also referred in this letter to the decision arrived at this meeting to convene a meeting of the concerned officers of the Southern States under the chairmanship of the Chief Secretary to the Government of Madras to consider problems relating to bringing of a greater degree of uniformity in certain tax rates with a view to preventing evasion and mobilising additional resources for development and requested that the State Government might permit its officers also being associated with these discussions. The Government have accepted the suggestion.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—మనది బ్రహ్మాండమైన రాష్ట్రం. బ్రహ్మానందరెడ్డిగారి రాష్ట్రం. ఎందుచేత slip అయిందో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నాకు చెప్పారు. The ex-Finance Minister and Mr. Ashok Mehta told me in person saying that "we regret this mistake and we are very sorry."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అక్కడ జరిగిన ప్రొసీడింగ్సు ఏమిటో సెలవిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చాలా issues వచ్చాయి. Tax structure లో ఎంతవరకు uniformity ఉండాలి ? ఒక రాష్ట్రానికి ఇంకో రాష్ట్రానికి, దీనిలో ఉండే difficulties ఏమిటి ? ఆంధ్రప్రదేశ్‌లో అగ్రికల్చరల్ మీద ఎక్కువ వుంది. మదరాసులో తక్కువవుంది. ఇంకో చోట Sales tax ఎక్కువ ఉండవచ్చు. అన్నిచోట్ల uniformity కలవడం కష్టం. కాని ఎంతవరకు వీలుపడుతుందో అంతవరకు uniformity ఉండవచ్చు. ఆ విషయంలో మన ఆఫీసర్లను కలవమని చెప్పాను Chief Secretary ని Finance Secretary ని కలవమని కోరాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అక్కడ discuss చేసిన proposals ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎలక్ట్రిసిటీ రేట్లు ఎలా వుండాలి? వాటర్‌రేట్లు, సేల్సుటాక్సు రేట్లు ఎలావుండాలి మొదలైన విషయాలు.

## CHROME TANNING UNIT STARTED BY KHADI AND VILLAGE INDUSTRIES BOARD

**508—**

* 930 Q.—*Sarvasri A. Vasudeva Rao (Huzurnagar) and K. Rajamallu (Chinnoor).*—Will the hon. Minister for Finance be pleased to state:

(a) whether a scheme for starting a chrome tanning unit, retaining and finishing unit and footwear unit was sanctioned by the Khadi and Village Industries Board; and

(b) if so, what is the total outlay of expenditure estimated, for implementing the above scheme?

*The Minister for Finance* (*Dr. M. Chenna Reddy*).—(a) Yes, Sir.

(b) A statement is laid on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

[*Vide* clause (b) of L.A.Q. No. 508 (*930)]

The financial outlay of the scheme is as follows: —

| *Sl. No.* | *Item* | *Sanctioned Amount* *loan.* | *grant.* | *Total* |
|---|---|---|---|---|
| I. | *Chrome Tannery Unit* : | | | |
| 1. | Land and Building .. .. | 13,500 | 13,500 | 27,000 |
| 2. | Machinery and Equipment .. | 14,500 | 14,500 | 29,000 |
| 3. | Establishment and labour charges not exceeding Rs. 6,000 .. | .. | 6,000 | 6,000 |
| 4. | Working Capital loan in the first instance to start with, later on working capital loan will be increased at 25% of the expected turn over .. .. | 10,000 | .. | 10,000 |
| | Total .. | 38,000 | 34,000 | 72,000 |
| II. | *Retaining and Finishing Unit* : | | | |
| 1. | Building .. .. | 6,500 | 6,500 | 13,000 |
| 2. | Machinery and Equipment .. | 13,250 | 13,250 | 26,500 |
| 3. | Establishment and labour charges not exceeding Rs. 4,500 per year to be reduced by 25% every year .. .. | .. | 4,500 | 4,500 |
| 4. | Working Capital loan Rs. 10,000 will be given to start with. Later on it will be increased at Rs. 25% of the expected turn over .. | 10,000 | .. | 10,000 |
| | Total .. | 29,750 | 24,250 | 54,000 |

| | | | | |
Moreover, Sri Balarami Reddy, Minister for Education quoted Rule 42 (d) of University Rules which lays down that "the Pro-Chancellor, Chancellor, Vice-Chancellor and the Deans of Faculties and a member of the Senate shall wear the academic robes prescribed and assemble in the convocation room at the appointed hour and that the robes consist of a black-gown of silk and scarf of scarlet *etc*." It appears that there is a similar rule in all other Universities also from a long time though it is not known whether it is strictly adhered to or not. However there is no known instance of a similar nature like the one raised by Sri Gopalakrishnayya. The point for consideration is whether the authorities of the University insisting on the strict observance of this rule by the Members of the Senate elected by the Legislature while attending the convocation, involve any breach of privilege if such members who fail to conform to the said rule are prevented from attending the convocaton. As is seen, the rule is mandatory and irrespective of the fact whether a particular member is a degree holder or not, he has to wear the academic robes, failing which the authorities will be justified in preventing the member from assembling in the convocation room and "take part in the procession." I do not consider that this enforcement of the rule by the University authorities comes under the purview of the breach of privilege of a Legislator, as while doing so, the authorities are only acting according to the rules of the University and not with intention of slighting

the member concerned. In the particular instance of Sri Gopalakrishnayya, the authorities brought to his notice the necessity of putting on the academic robes as per the rules and Sri Gopalakrishnayya who was reluctant to do so wisely stayed away without giving room for any unpleasant scene. However it is a matter for the Universities to consider whether it is still necessary to continue this rule. Hon. Member can take necessary steps to amend the existing rules.

Hence I rule this motion out of order.

## BUSINESS OF THE HOUSE

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఆయుర్వేదిక డిప్లొమా హోల్డర్సుకు convocation జరుగుతున్నది. ఆ కాన్వోకేషనులో కూడా గౌన్సు తీసుకోవాలని insist చేస్తున్నారు. ఇది ఏమంత న్యాయంగా కనబడ్డంలేదు. Universities వాళ్ళు ఏవో రూల్సు వ్రాసుకున్నారని అప్పుడు అనుకున్నాం కాని ఇది కేవలం గవర్నమెంటు చేస్తున్నటువంటిది. డిప్లొమా పుచ్చుకునే ఆయుర్వేదిక్ విద్యార్థులకు గౌన్లు అనేవి కొంచెం ఇబ్బంది. దాన్ని తప్పించడానికి మీరు ప్రయత్నం చేయాలి. అది ఒకటి—రెండవది. నిన్న Finance Minister గారు correspondence లో కొన్ని abstracts చదివారు ఆ correspondence Table మీద పెట్టమని కోరినాం. అవి ఇంకా పెట్టలేదు. Further discussions కు ఇబ్బంది వస్తుంది గనుక అవికూడా పెట్టించమని కోరుతున్నాను.

శ్రీ డి. సీతారామయ్య :— శాసనసభ గేటుముందు ఒక హరిజనవ్యక్తి సత్యాగ్రహం చేస్తున్నాడు. అతను వారి సమస్యలను గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినా శ్రద్ధ తీసుకొనకుండా వుంచబడినట్లు తెలుస్తున్నది. concerned మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఉవిషయంలో దర్యాప్తుచేసి వారి సమస్యలు తెలుసుకొంటూరా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఏదైనా వుంటే నాకు ఇవ్వండి. ప్రభుత్వానికి పంపించేట్లు చేస్తాను.

శ్రీ డి. సీతారామయ్య :—నిరాహారదీక్ష చేస్తున్నాడు. చనిపోతే ప్రమాదం. అత్యవసర పరిస్థితులలో వెంటనే చర్య తీసుకొనవలసిన అవుసరం వుంది. ఉందువలన చెప్పవలసి వస్తున్నది.

## POINT OF INFORMATION

### re: RAMAGUNDAM THERMAL PLANT

శ్రీ వంకా సత్యనారాయణ :—రామగుండం థర్మల్ ప్లాంటు విషయంలో ధర్మతేజగారితో సంబంధాలు తెగతెంపులు చేసుకొనుటకు ప్రభుత్వంనిర్ణయించినదని ఒకవార్త వచ్చింది. session లో వున్నప్పుడు, దానిపై controversies జరుగుతున్నప్పుడు, శాసనసభలోకి రాకుండావే నిర్ణయం చేయడం ఎంతవరకు నిజమో ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీనిని గురించి ఒక Call Attention Notice వుంటే details చెప్తాను. అంతకంటే వేరే చెప్ప వలసినది లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—వారితో తెగతెంపులు చేసుకుంటున్నట్లుగా, వేరే alternatives చేసుకొంటున్నట్లుగా నిర్ణయం తీసుకొన్నట్లు పత్రికలలో వచ్చింది. అది వాస్తవమేనా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Alternatives చూచుకొనడం లేదు. ఆ పద్ధతినేరు. చెప్పదగినటువంటిది చెప్పారు. కావాలంటే statement ను roneo చేయించి అందరికీ అందచేస్తాను.

## PAPERS LAID ON THE TABLE

### RULES RELATING TO CONSTITUTION AND POWERS OF FUNCTIONAL COMMITTEES UNDER THE ANDHRA PRADESH GRAM PANCHAYATS ACT, 1964.

*The Minister for Panchayati Raj (Dr. M. N. Lakshminarasaiah).*— Sir, I beg to lay on the Table under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964. a copy of the rules relating to constitution and powers of Functional Committees under the Andhra Pradesh Gram Panchayats Act, 1964, issued in G.O. Ms. No. 1291, Panchayati Raj Department, dated 13-12-1965 which have been published in the Rules Supplement to Part VII of *the Andhra Pradesh Gazette*, dated 12-12-65.

*Mr. Deputy Speaker.*—Papers laid on the Table.

## BUSINESS OF THE HOUSE

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కావాలంటే పెడతామన్నారు. మీరు పెట్టమని చెప్పకపోతే official గా వారు పెట్టరు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—నిన్న Finance Minister గారు కాగితాలు చదివారు. అవి ఎప్పుడు అందచేస్తారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—సోమవారంనాడు Table పై పెడతారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—Tuesday table పై పెడతాను.

శ్రీ డి. సీతారామయ్య :—అధ్యక్షా, నేను చెప్పిన point కు సమాధానం చెప్పేదానికి అవకాశంవుంది. వారు చనిపోయిన తరువాత చెప్పిస్తారా ?

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :—చెల్లపల్లి రాజాగారి బంగళాముందుకూడా ఒకరు నిరహారదీక్ష చేస్తున్నారు. బహుశః ఆహారకొరత తగ్గించేందుకు ఇలా చేస్తున్నారేమో ?

## PRESENTATION OF THE SEVENTH REPORT OF THE COMMITTEE ON PETITIONS

*Smt. A. Kamala Devi.*—Sir, I beg to present the Seventh Report of the Committee on Petitions (first meeting of VI Session)".

*Mr. Deputy Speaker.*—Report presented.

## BUSINESS OF THE HOUSE

శ్రీ వంకా సత్యనారాయణ :—Agricultural Demands ఈరోజు ఇచ్చారు. సాంప్రదాయం ప్రకారం ఒకరోజు ముందుగా ఇవ్వాలి చదువుకొనడానికి అందులో కూడా సరిగాలేవు. కొన్ని పేజీలు కూడాలేవు. ఆహార సమస్య ఎంత అధ్వాన్నంగావుందో, ఇదికూడా అలాగేవుంది. దానిని ఏమైనా బాగుచేస్తారా? ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందో, లేదో వివరణ చే యాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సాంప్రదాయం ప్రకారం ఒకరోజు ముందుగా ఇవ్వాలి.

శ్రీ వంకా సత్యనారాయణ :—రిపోర్టుకూడా సక్రమంగాలేదు, సగం అయిన వాక్యంతో, 17 వ page లో ప్రారంభమైనది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—కుట్టుకూడా సరిగాలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—కొన్ని పేజీలు లేవు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Agricultural Demand ఇప్పుడే ఇచ్చారు. ఆహారసమస్య ఏమైనా వుందేమో చూశాము. అందులో 8 lines ఇచ్చారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నేను కొండా వెంకటప్పయ్య పంతులుగారి సెంటినరీ సంగతి మాట్లాడితే ముఖ్యమంత్రిగారితో మాట్లాడమన్నారు. వారికి మనవి చేశాను. ఏమి చేస్తున్నారో చెబితే సంతోషిస్తాను.

శ్రీ. కె. బ్రహ్మానందరెడ్డి :—దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి సెంటినరీ చేయాలని గోపాల కృష్ణయ్యగారు మాట్లాడినారు. Concerned మంత్రిగారితో మాట్లాడినాము.

During the course of today or tomorrow, we shall consult other friends and try to do something.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—80 వేల రూపాయలు వసూలు చేశారని రెవిన్యూ మంత్రిగారు సమాధానం చెప్పారు. విచారణ రిపోర్టు Table పై పెడతా మన్నారు. 10 రోజులు అయినది. Revenue Demand రాబోతున్నది. కనుక రేపు Table పై పెట్టేట్టుగా order ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

*Dr. M. Chenna Reddy.*—I would like to take at least 2 days to lay the information on the Table of the House. On Tuesday I will lay it on the Table.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1966-67—VOTING OF DEMANDS FOR GRANTS

DEMND NO. XX—AGR,CULTURE—RS. 8,74,98,000 DEMAND NO. XLV—CAPITAL OUTLAY ON SCH-MES OF AGRICULTURAL IMPROVEMENT AND RESEARCH—RS. 48,28,000.

*The Minister for Irrigation and Agriculture (Sri A. C. Subba Reddy)*.—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 8,74,98,000 under Demand No. XX Agriculture".

"That the Government be granted a sum not exceeding Rs. 48,28,000 under Demand No. XLV—Capital outlay on schemes of agricultural improvement and research."

*Mr. Deputy Speaker*.—Motion moved. అహారంమీద ఏమీాలేదంటున్నారు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఉపన్యాసం ఇచ్చేట్లయితే ఇదంతా ఎందుకు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—డిమాండుపై ఇచ్చారు. కాని ఆహారంపై ఇవ్వలేదు ఉపన్యాసంచేస్తే బాగుంటుంది.

*Sri A. C. Subba Reddy*.—Sir, I know that everything is going on well. I would like to hear the hon. Members and then reply to them in the end.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఆహార పరిస్థితి మీద note ఇవ్వాలి. Debate కాస్త సక్రమంగా వుంటుంది. సంవత్సరంలోపల ఎన్ని orders Pass చేశారు, వాటిని modify చేసినవి ఎన్ని అనే list ఇచ్చినట్లయితే బాగుంటుంది. చాలా confusion గా వుంది. ఏది అడిగినా లేదని, orders వుందనిచెప్పడం జరిగితే చాలానష్టం అవుతుంది. మాకుచెప్పడానికి కష్టమవుతుంది. ఇందులో 8 lines 2 తప్పులతోవ్రాసి వుంది. ఈ విషయమై pass చేసిన orders ఏమిటి కేంద్రప్రభుత్వం చెప్పిన points ఏమిటి? మన ప్రభుత్వం నడిపిస్తున్న వ్యవహారమేమిటి? అప్పుడు వున్నటువంటి list లేనిచో మాకు సాధ్యంకాదు చెప్పడానికి. చివరలో మంత్రులు చెబుతారు. ఈలోగా సమాచారం ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఆ G.Os. అన్నీ అందరికీ ఇవ్వాలంటే సాధ్యంకాదు. Table మీాద one set of copies పెట్టమంటే సాధ్యం అవుతుంది.

---

Notes on Demands Nos. XX, XLV are printed as appendices.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఒక సెట్ ఆఫ్ కాపీస్ పెట్టించండి.

*Sri A. C. Subba Reddy*:—Yes, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దీనిలో food గురించి లేదు. It is going according to schedule అంటే deteriorate అయి జనం చచ్చిపోయే స్కీము వేసుకొన్నారా? అది చెబితే అర్థం చేసుకొంటాము. ఇది సీరియస్ క్వశ్చన్ అధ్యక్షా. Food situation మీద వివరాలు, ఈనడుమజరిగిన డెవలప్‌మెంట్సు, ప్రొక్యూర్‌మెంట్, ఎంత పండింది, ఎంత ప్రొక్యూర్ చేశారు, జిల్లాలవారిగా వివరాలు; ఈస్టేటునుంచి ఇతర స్టేట్సుకు ఎంత పంపారు; వైజాగ్, హైదరాబాదులో requirement ఎంత ఎంత సప్లయిచేశారు, చేయనందున నష్టం ఎంత, సీరియల్స్, గోధుమ, మైదా, సోజి, ఎంత తెచ్చారు ఈ వివరాలన్నీ కావాలి. లేక food మీద చర్చకు ఇంకొక రోజు ఇస్తారా?

శ్రీ కె. గోవిందరావు :—" Every thing is going according to schedule " అన్నారు. కాని మాకు వచ్చే రిపోర్ట్సు టెలిగ్రామ్స్ చూస్తుంటే ప్రజల famine affected areas లో ఎంతో బాధ పడుతున్నారు. Drought affected areas కు ఎంతెంత సరుకు పంపిస్తున్నారు. ఆ వివరాలు ఇవ్వలేదు. ఆ figures అన్నీ ఇస్తే discussion కు తోడ్పడతాయి.

శ్రీ వి. శ్రీకృష్ణ:—ప్రభుత్వం ఇక్కడ డిమాండు పెట్టి ఇంత డబ్బు ఇవ్వమని అడుగుతున్నప్పుడు ప్రభుత్వ food policy ఏమిటో, ఇవ్వాళ ఉన్న పరిస్థితులు ఎలా solve చేయడానికి ప్రయత్నిస్తున్నారో వారి అభిప్రాయాలు చెబితేగదా మేము పాల్గొనేది ?

శ్రీ పి. సుబ్బయ్య :— Schedule ప్రకారం నడుస్తోందన్నారు. మాకు టెలిగ్రాం వస్తున్నాయి.—మార్కాపురం తాలూకాలో ఇంతవరకు బియ్యం ఇవ్వలేదని, కదిరిలో 84 గ్రామాలలో బియ్యంలేవని, చాల acute పరిస్థితులు ఉన్నవని వార్తలు వస్తున్నాయి. మరి మేము మంత్రిగారు చెప్పింది నమ్మి ఎలా డిమాండుకు వోట్ చేయాలి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Food గురించి టెలిగ్రామ్స్ ప్రభుత్వానికి ఇంతవరకు ఒక్కటి కూడ రాలేదు; మెంబర్సుకు వచ్చియుండవచ్చును; అవి మా నోటీసుకు తెస్తే తప్పకుండ ఏర్పాటు చేయడానికి వీలుంది. ఎందుకంటే at important centres, stocks పెట్టి యున్నాము. అనంతపురం జిల్లాలో తిమ్మంచర్లలో—complete godown is full now. అదే మాదిరి వైజాగ్‌లో గాని, తిమ్మంచర్లలో గాని, చిత్తూరు జిల్లాలోగాని. వర్షాభావ ఏరియాస్‌లోగాని, సిటీస్‌లో గాని stocks పెట్టాము. దాదాపు 1 లక్ష 84 వేల టన్నులు ఇంతవరకూ చేశాము. దానిలో 40 వేల టన్నులు ఖర్చు పెట్టాము. దాదాపు 1 లక్ష 40 వేల

టన్నులు rice stock ఉన్నది. దానికి తోడుగా దాదాపు 30 వేల టన్నులు అన్ని సెంటర్సులో గోధుమలు ఉన్నవి. ప్రభుత్వ ఉద్దేశం 4 లక్షల టన్నులు buffer stock క్రింద పెట్టుకొని ఎక్కడైనా తక్కువ అయితే అక్కడకు పంపాలని, కలెక్టర్సుతో 14, 15, తారీకులలో ఒక Conference పెట్టాను—each district on population basis ఎంత deficit వస్తుందో అది తయారుచేసి కావలసిన సరుకు అక్కడ godowns లో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాను. అందువల్ల according to plan అంటే మన రాష్ట్రంలో ఎంత జనాభా ఉన్నారు, ఎంత పండింది, ఇదివరకు ఒకసారి నన్ను అడిగితే టేబుల్ మీద పెట్టాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ figures క్రిందటి సంవత్సరం పెట్టారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—పెట్టాను, లేకపోతే సోమవారం ఇస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—House కు ఇస్తామన్నారు, అది ఎప్పుడు?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—Last time food మీద మాట్లాడటం ఆదినం అన్ని figures ఇక్కడ పెట్టారు. Any way on Monday I will lay it on the Table of the House, i.e., the figures available with the department regarding the quantity of food procured, the quality required and what the Government promised to give the districts every year, district-wise.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— చిత్తూరు జిల్లాలో అనంతపురం జిల్లాలో, విశాఖపట్టణం జిల్లాలో కావలసిన బియ్యం స్టాకు ఉంచామని అన్నారు. విశాఖపట్టణం జిల్లాలో నా నియోజకవర్గం మాడుగులలో మామూలు రోజులలో నెలకు 12 లారీల బియ్యం వస్తున్నవి. అది డిఫిసిట్ ఏరియా ఇప్పుడు రెండు లారీలు రావడం కూడ కష్ట ముగ ఉన్నది. అదైనా ఒక్క wholesaler కు ఇస్తున్నారు. ప్రజలకు అందటం లేదు. అక్కడకు కావలసిన స్టాక్సు పంపుటకు ఏర్పాటు చేశామని శుభవార్త చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మాకు 'Economic trends' పుస్తకం ఇచ్చినప్పుడు అది పాతవి అన్నారు. Latest వి ఇవ్వలేదు. మరి దేనిమీద ఆధార పడి ఉపన్యాసం చెప్పాలి? మంత్రిగారైనా వివరాలు ఏమీ ఇవ్వలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—సోమవారం ఇస్తామన్నారు. ఇప్పుడు అగ్రికల్చర్ మీద మాట్లాడండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది ఎడ్మినిస్ట్రేషన్ అంటారా? Is there a department at all? Are there statistics? ఇది జంగిల్ రాజ్యమా నడుస్తున్నది ?

*Mr. Deputy Speaker.*—He has nothing to add further.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఈ బడ్జెట్ చర్చ సందర్భం అన్నది సీరియస్ ఆకేజన్, మామూలుగా కానిది, ఇప్పుడు గట్టిగా చెబుతారు అన్న ఉద్దేశ్యముతో మేము అడుగుతున్నాము. మాకు ఉన్న కోపం కొంచెం మీరు కూడ తెచ్చుకొని వారిని అడగాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, కట్‌మోషన్స్ లిస్ట్ మాకు అంద లేదు. కౌంటర్ దగ్గర ఇచ్చారేమో, అక్కడ కాకుండా ఈ హవుస్‌లోనే మాకు ఇప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అలాగే, గౌ. సభ్యులు వారి cut motions ను ప్రతిపాదిస్తారు.

## DEMAND No. XX—AGRICULTURE—Rs. 8,74,98,000

*Sri Pillalamarri Venkateswarlu.*—Sir, I beg to move:

| | Rs. |
|---|---|
| To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... | 100 |

Failure of the Government to launch prosecution against the management of Challapalli Sugars for committing grave irregularities in spite of the fact the Sugarcane Commissioner had recommended for the same.

| | |
|---|---|
| To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... | 100 |

The failure of the Government to take drastic steps to prevent the recurring losses sustained by Sugar Factories in the Co-operative Sector and investigate the charges brought forward against the Managing Boards and Directors of those Co-operative Sugars.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

Sri *P. Ranganayakulu.*—Sir, I beg to move:

| | |
|---|---|
| To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... | 100 |

గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా కోస్తా ఏరియా ఖుష్కీ కూరగాయలు, రాగి పండించే రైతులకు కావలసిన రసాయనిక ఎరువులు కోటా పద్ధతిపై పంపిణీ చేయనందుకు.

Rs.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

గుంటూరు జిల్లాలో రసాయనిక ఎరువులు బ్లాకు మార్కెటులో 900 రూపాయలు అమ్ముతున్నాయి. ఈ బ్లాకు మార్కెటును అరికట్టి కంట్రోలు రేటుకు ఎరువులందించనందుకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

గుంటూరుజిల్లా గుంటూరు తాలూకాలో పండించుచున్న మిర్చి తోటలకు సరిపడినంత ఎరువులు సప్లయి చేయనందుకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ఎరువుల్లో జరుగుతున్న బ్లాకు మార్కెట్టును అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

గుంటూరు మార్కెటింగు బోర్డుకి సరుకు తెచ్చినరైతులకు బండ్లు నిలువుచేసే స్థలము; భోజనం చేయడానికి విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన వసతి కలుగజేయనందుకు విచారించుచూ.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

గుంటూరు మార్కెటింగు యార్డుకు తెచ్చిన మిరపగాయల బోరెలు ఎండకు ఎండిపోతున్నా, వానకు తడిసిపోతున్నా దిక్కులేకుండా వుంది. ఈ లోపాన్ని తొలగించి అవసరమైన రక్షణ కలుగచేయనందుకు గర్హిస్తూ.

Mr. Deputy Speaker—Cut motions moved.

*Sri P. Rajagopal Naidu*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For the failure of the Government to utilise all the tractors in the State economically.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For not allotting more money for the development of agriculture in this hour of need.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sr. A. Ramachandra Reddy.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకైనా ధాన్యం బజారులో విక్రయింప బడుటలేదు. రైతుచేతికి ధాన్యం వచ్చినప్పుడు మార్కెటులో ధాన్యపు ధర తగ్గించటం ధాన్యమంతా మార్కెటుకు చేరివాక కాలం తరువాత ధాన్యాల ధర పెరిగిపోవుటం మామూలైంది. ధాన్యం ధర హెచ్చుతగ్గులు కాకుండునట్లు చూచుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసికొనుటలో విఫలమైనందువల్ల కలుగుచున్న నష్టాన్ని విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ట్రాక్టర్లు బుల్‌డోజర్లు తదితర ఆధునిక వ్యవసాయ యంత్రాలను తయ్యారు గావించుటకు ప్రభుత్వం కర్మాగారాలను స్థాపించుటకు విఫలమైనందుకు విచారాన్ని తెలుపుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

వ్యవసాయాన్ని ఆధునిక యంత్రాలద్వారా గాలించి అధికాహారోత్పత్తి గావించుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసికోనందుకు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

భువనగిరి తాలూకాలోని ఆలేరు తాలూకా గోదాంనుండి 100 బస్తాల యూరియాను రుమ్మల రాంరెడ్డి అను వ్యక్తి మోసగించి వాటిని బ్లాకులో అమ్ముకొనుచుండ పట్టుకొని డైరెక్టరు, వ్యవసాయశాఖగారికి, నలుగొండ జిల్లాకలెక్టరు, ఎస్.పి., నల్లగొండ డి.యస్.పి. భువనగిరి గారు దృష్టికి తెచ్చినప్పటికి నేటివరకు ఎలాంటి చర్య తీసుకొనబడనందువల్ల ఏర్పడిన పరిస్థితులను తెలుపుటకుగాను

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ప్రభుత్వము సప్లై గావించుచున్న ఆ 3,4 లక్షల టన్నుల ఎరువులనుండి కొన్నిసమయాలందు అందు ఎక్కువగా మరికొన్ని సమయాలందు అందు కొంతభాగం బ్లాకు మార్కెటులోకి వెళ్లినప్పటికి బ్లాకు మార్కెటు దార్లపై కటినచర్యలు తీసుకొనుటలో బ్లాకు మార్కెటును ఆపుటలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ప్రభుత్వం రైతాంగానికి కావలసివున్న 13 లక్షల ఎరువులో 2,3 లక్షల టన్నుల ఎరువులనైనా సకాలంలో సప్లై చేయనందువల్ల కలుగుచున్న నష్టము ప్రభుత్వదృష్టికి తెచ్చుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

అధికాహారోత్పత్తికి తోడ్పడే ఎరువులను సకాలములో కావాల్సివున్న 13 లక్షల టన్నుల ఎరువులను సప్లై గావించుటలో ప్రభుత్వం విఫలమైనందుకు ప్రభుత్వ అసమర్ధ విధానాన్ని విమర్శించుటకుగాను.

*Mr. Deputy Speaker.*—Cut motions moved:

Sri P. Cubbaiah.—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For having reduced ration supply in the towns and Government's failure to supply grain to villages even though Government declared the district of Anantapur as famine district. ... ... ... ...

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

The failure of the Government in not supplying food-grains to the villages which are drought-affected in Rayalaseema and other areas of the State.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

Government's failure to implement the promises to form District Food Committees representing all parties thus allowing bureaucratic methods leading to corruption, favouritism and waste.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

Failure of the Government in supply fodder to the ryots of Markapur taluk, etc., drought-affected areas.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

Failure of the Government to conduct Geological Survey of sub-soil water in the districts of Anantapur, Chittoor, Kurnool and Cuddapah.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri Vithal Reddy.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

సివంపేట గ్రామం నర్సాపురం తాలూకా, జిల్లా మెదకులో సర్పంచిగారు హైదరాబాదు ఎరువు ఫ్యాక్టరీనుండి తీసుకువచ్చిన రసాయనిక ఎరువులను బ్లాక్‌మార్కెటు చేస్తూవున్న సందర్భములో రసాయినిక ఎరువులు పంచబడిన సందర్భములో ఏవిూచర్యలు తీసుకొననందుకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

తాలూకా అందోల్, మెదక్ జిల్లాలోని కొత్తపల్లి గ్రామం మజారెలక్ష్మీ నగరంలో అమోనియా మందులు రైతులకు బ్లాకుమార్కెటుపైన విక్రయించుచుండగా E.O, గారు పట్టుకొవడం జరిగింది. కాని ఇంతమట్టుకు ఎలాంటి చర్య తీసుకొననందుకుగాను.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri P. V. Ramana.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

విశాఖజిల్లా ప్రజలకు అవసరం మేరకు ఆహార ధాన్యాలు సరఫరా చేయగలిగే స్థితిలో ప్రభుత్వం లేనప్పుడు శ్రీకాకుళం, విశాఖపట్నణం, తూర్పు గోదావరి జిల్లాలు ఒక ఆహారమండలంగా ఏర్పాటు చేయుటకు అంగీకరించని ప్రభుత్వ విధానమును నిరసించుటకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

విశాఖపట్నణం జిల్లాలో వర్షాభావంవలన పంటలు పోవడంవలన ఈ సంవత్సరం 1966 జనవరి నెలనుండి జిల్లాలో ప్రజలందరకు ఆహార ధాన్యం అవసరమై వున్నప్పటికి ఒక్క విశాఖపట్టణములో మాత్రమే రేషనింగ్‌పెట్టి మిగతా గ్రామాలకు ఆహారధాన్యాలు సరఫరా చేయుటకు ప్రభుత్వం ఎట్టి ప్రయత్నం చేయనందుకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

Failure of Government to supply sufficient food-grains to Visakhapatnam district.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రోజురోజుకు చుక్కలంటుతున్న ధరలను అదుపులో పెట్టుటకు ఎట్టి చర్యలు తీసుకొనలేని ప్రభుత్వ అసమర్థతను గర్హించుటకు.

*Mr. Deputy Speaker*:—Cut motions moved.

*Sri M Lakshmanaswamy*.—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For not executing Yenugulakodu Drainage Scheme in Krishna district though it was sanctioned in April, 1965.

*Mr. Deputy Speaker*.—Cut motion moved.

*Sri Y. Peddayya*.—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

గ్రామాదులలో కనీసం పంచాయితీ గ్రామానికొక చౌక ధాన్యము దుకాణము ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము నిర్ణయం తీసుకోక పోవడం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రెండి ప్రాజెక్టులోగల వ్యవసాయ క్షేత్రములోగల వ్యవసాయ కూలీలకు వేతనాలు పెంచకుండా వారిని పర్మనెంటు లేబరుగా గుర్తించకపోవడం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ఆహార ధాన్యాలు ఇతర రాష్ట్రాలకు అయ్యే బ్లాక్కు మార్కెట్టు రవాణ అరికట్టుటలో ప్రభుత్వము విఫలము చెందుట గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

సకాలంలో రైతులకు ఎరువులు సరఫరా చేయుటలో ప్రభుత్వము విఫలం కావడం గురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రైతులకు మేలిమి విత్తనాలు సప్లయికొరకు ఏర్పాటుచేసిన వ్యవసాయ క్షేత్రములు అధికంగా ఏర్పాటుచేసి మేలిమి విత్తనాలు అందించుటలో ప్రభుత్వం విఫలమైనందుకు చర్చించుటకుగాను.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri T. K. R. Sarma.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

Failure to supply adequate quantities of chemical manures.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

The curruption and black-marketing in the distribution of fertilisers and the adulteration of the fertilisers.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

Failure to work efficiently the seed-farm at Thangadamalla, Kurnool district

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

To urge to establish an Agricultural Research Centre at Nandyal.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri. K. Govinda Rao.*—Sir, I beg to move

To reduce the allotment of Rs 8,74,98,000 for agriculture by . .. ... ... .. 100

For hesitating to shift the District Agricultural office at Visakhapatnam from the present building which is very old, leaky and not having sufficient accommodation and paying rent much too high than it deserves all because the said building is owned by one of the top officers of the Revenue Board

To reduce the allotment of Rs 8,74,98,000 for agriculture by . ... .. .. ... 100

For not implementing the minimum wages notified in Viskhapatnam district in the year 1965 for the casual labour employed in the Sugarcane Research Station, Anakapalli for both men and women

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by .. ... ... ... ... 100

For not creating a zone consisting of Visakhapatnam, Srikakulam and East Godavari districts for movement of food-grains without any restrictions

*Mr Deputy Speaker* —Cut motions moved.

*Sri V. Visweswar Rao* —Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... .. ... 100

హెలీకాప్టర్ ద్వారా పైర్లపై మందులు చల్లుటను ఇంతవరకు ప్రభుత్వం ఒక హెలీకాప్టర్ కొనకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 8,74.98,000 for agriculture by .. .. ... .. ... 100

Sugercane Control Act ప్రకారం 15 రోజులలో రైతులకు షుగర్ ఫ్యాక్టరీస్ డబ్బు చెల్లించవలసి యున్నను, చల్లపల్లి షుగర్ రైతులకు డబ్బు చెల్లించక పోవుటను గురించి.

To reduce the allotment of Rs 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

చల్లపల్లి షుగర్సులో బెండెడ్ కేన్ తీసుకోకుండా సృష్టించిన కొళ్ల భూములనుండి కేన్ తీసుకొనుటను అరికట్టుటలో విఫలమగుటను గురించి.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

అధికాహారోత్పత్తికొరకు సకాలంలో రైతాంగమునకు ఐ. ఎమ్. ఎస్. తక్కావీ లోన్స్ మంజూరు చేయుటలో జరుగు జాప్యం గురించి.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

సాంద్ర వ్యవసాయం కృష్ణా జిల్లాకు విస్తరింప చేయకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ప్రభుత్వం అనవసరంగా డబ్బు దుబారా చేస్తూ చెవుటూరు (విజయవాడ) తాలూకాలో నడుపుటకు గురించి. అటువంటి చిన్న పారమ్సను ఎత్తి వేయాల్సి వుంటుంది.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

పెస్టిసైడ్స్ మొదలగు తెగుళ్ళు మందులు కాన్‌స్టిట్యూషన్ బేసిస్‌పైన సమితులద్వారా డిపార్టుమెంటు సప్లయి చేయుటను గురించి.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

అమోనియా మొదలగు రసాయనిక ఎరువులు సకాలంలో రైతులకు అందచేయకపోవుటను గురించి.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri S. Vemayya.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

To urge on Government to raise the animals particularly sheep with modern methods for food now.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For the failure of the Government to distribute improved seeds, tools and improved agriculture implements for the ryots in proper season.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For the failure of the Government to distribute the fertilisers to properly in time to the ryots who are put too much inconvenience for the same.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For the failure of the Government to arrange agents to take delivery of paddy from the ryots of Nellore and Kovur taluks of Nellore district though they are willing to give to the Government Agents.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For the failure of the Government to see that ryots get fixed controlled prices for their paddy which is given to the Government Agents, who are paying reduced rates in the name of moisture, *etc.*

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri A. Ramachandra Reddy.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

భువనగిరి తాలూకాలోని అనంతారం (వెనికిరాల) నుండి ఫిబ్రవరి ఆఖరి వారంలో ఒకరైతు తన ఇంట్లోగల పెండ్లి నిమిత్తం 8 బస్తాల ధాన్యాన్ని ఎదులాబాదు గ్రామానికి తీసుకువెళ్ళి పర్కించు చేయించుకుందామని బండిపై తీసుకువెళ్ళుచుండగ ఆ బండిని, ఆ బండిని తీసుకువెళ్ళుచున్న మనిషిని బీబీనగరం పోలీసు అరెస్టు గావించి భువనగిరి మునిసిఫ్ కోర్టులో కేసు పెట్టినందువల్ల ఏర్పడిన పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

హైదరాబాద్ జిల్లా పర్గి తాలూకాలోని వేదులాబాదు గ్రామానికి తహశీల్దారు, నాలాబు తహశీల్దారు, ఇరువురు రెవెన్యూ ఇన్స్పెక్టరులో 26,27,28 ఫిబ్రవరి తేదీలందు వెళ్లి ఇండ్లలో చొరబడి 200 బస్తాల ధాన్యాన్ని బలవంతంగా స్వాధీనపరచుకొన్నందువల్ల ఏర్పడిన పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకుగాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

Food corporation ద్వారా ప్రభుత్వం ధాన్య సేకరణ చేయుట మానివేసి మిల్లర్స్‌ద్వారా ధాన్యాన్ని సేకరించుటకు పూనుకున్నందువల్ల, రైతాంగానికి కలుగుచున్న ఇబ్బందులను, నష్టాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చుటకు—

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

భువనగిరిలో గల ఐ.ఒ.సి. డీలరుగా వరకాంతం ఇంద్రసేన్‌రెడ్డి డీసెలు ఆయిల్‌లో రెడ్ కిరోసిన్‌ను కలిపి అమ్ముచుండగ భువనగిరి డి.ఎస్.పి., కంపెనీ వారి దృష్టికి జూన్ 1965లో తెచ్చినప్పటికి ఈనాటివరకు బ్లాకు మార్కెటు దారైన పై వ్యక్తిపై ప్రభుత్వం ఏలాంటి చర్య తీసుకోనందుకు చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భువనగిరి డీలర్‌గా వరకాంతం ఇంద్రసేన్‌రెడ్డి కార్పొరేషన్ సప్లయి గావించుచున్న కిరోసిన్‌ను (26 వేల లీటర్లు) బ్లాకులో అమ్ముచున్నాడని 11 జూలై తేదీన వ్యవసాయమంత్రి, నల్లగొండ జిల్లా కలెక్టరుగారు దృష్టికి తేబడినప్పటికి నేటివరకు ఏలాంటిచర్య తీసుకోనందుకు ప్రభుత్వ నిర్లక్ష్యభావం అసమర్థత, పక్షపాత దృష్టికిని విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 8,74,98,000 for

ఆయిల్ ఇంజన్స్‌ద్వారా వ్యవసాయం పెద్ద ఎత్తున నిర్వహించబడుచున్నది. డీసెలు ఆయిల్, కిరోసిన్‌ద్వారా నడపబడుచున్న ఆయిల్ ఇంజన్స్‌కు బజారులందు డీసెలు, కిరసనాయిల్ కంట్రోలు ధరకు దొరకక రైతాంగం అనేక కష్టనష్టాలకు గురియగుచున్నారు. డీసెలు ఆయిల్‌ను, కిరోసిన్‌ను బ్లాకులో అమ్మకుండగ కంట్రోలు ధరలకు రైతాంగానికి ఇప్పించుటలో ప్రభుత్వం విఫలమైనందుకు చర్చించుటకుగాను.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri N. Prasada Rao.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

వరి ధాన్యమునకు ప్రభుత్వం ధర నిర్ణయించక దానిలో రైతుకు న్యాయమైన రేటు ఇవ్వకుండా మిల్లర్లకు ఒక్క క్వింటాలుకు సుమారు 10 రూపాయల లాభం వదులుతున్న ప్రభుత్వ విధానాన్ని విమర్శించుటకు

*Mr. Deputy Speaker.*—Cut motion moved.

*Sri B. Dharma Bhiksham.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ప్రభుత్వం ఆహార ధాన్యాల ధరలు అదుపులో పెట్టజాలక కరువు పరిస్థితుల తెచ్చిపెట్టుటవల్ల ఏర్పడ్డ క్లిష్ట పరిస్థితిని చర్చించుటకుగాను—

*Mr. Deputy Speaker.*—Cut motion moved.

*Sri Ramachandra Reddy.*—Sir, I beg to mope:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రైతాంగానికి తెగుళ్ల నివారణకు సరిపోను—స్ప్రేయర్సులు మందులు చల్లడానికి సప్లయి చేయలేక పోతున్నందుకు—

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

లెవీ సేకరణ విధానమును కొన్ని జిల్లాలలో ప్రవేశపెట్టడం మరికొన్ని జిల్లాలలో అమలుపర్చక పోవడం ఈ ద్వంద్వ విధానం విడనాడి మొత్తం రాష్ట్రంలో ఒకే విధానం లెవీ వసూళ్ల విధానమును విరమించనందుకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రైతాంగానికి మంచి విత్తనాలు సప్లయి చేయుటలో ప్రభుత్వము విఫలత జెందినందుకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ఎరువుల బ్లాకు మార్కెటింగు విధానమును నిరోధించడములో ప్రభుత్వం విఫలత జెందినందులకు—

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

సస్య సంరక్షణకు, తెగుళ్ల నివారణకు పెద్ద ఎత్తున సకాలములో తగిన చర్యలు తీసుకోలేనందులకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

సకాలములో ఎరువులు రైతాంగానికి సప్లయి చేయనందున పంట తక్కువ పండటానికి దో[illegible]స్తుంది కాబట్టి ప్రభుత్వము దానికి బాధ్యత వహించినందుకు—

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

ప్రభుత్వము స్వయముగ మార్కెటులో ప్రవేశించి ధాన్య టోకు వ్యాపారం చేపట్టనందుకు

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రైతుకు ప్రోత్సాహకరంగా వుండే విధంగా వ్యవసాయ వస్తువుల ధరలు నిర్ణయించి రైతుకు అందుబాటులో వుంచి సప్లయి చేయనందుకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర యిప్పించనందులకు.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

రైతాంగానికి అవసరమైన యినుము, సిమ్మెంట్, ఒండిపట్టాలు సరసమైన ధరలకు అందించలేక పోతున్నందుకు—

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

*Sri Vavilala Gopalakrishnayya.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

To criticise the Government for failing the responsibility in arresting the prices and allowing black-marketing in food and essential articles and the thoroughly refusing to give allowance proportionate to the rise of prices to the employees in all sectors.

*Mr. Deputy Speaker.*—Cut motion moved.

*Sri M. Ram Gopal Reddy.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For failure to supply fertilisers in West Godavari district particularly in Chintapudi and Peddapadu Samithi areas for fruits gardens, chilli and tobacco fields.

To reduce the allotment of Rs. 8,74,98,000 for agriculture by ... ... ... ... ... 100

For failure to supply manures to the crops in time.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

DEMAND No. XLV—CAPITAL OUTLAY ON SCHEMES OF AGRICULTURAL IMPROVEMENTS AND RESEARCH—Rs. 48,28,000

*Sri P. Ranganayakulu.*—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 48,28,000 for capital outlay on schemes of agricultural improvements and research by ... ... ... ... ... 100

జెల్లవాగు పొంగి గుంటూరు తాలూకా, చమళ్లమూడి, క్రొటపాడు, ముట్లూరు మున్నగు గ్రామాలు మునిగిపోయి యేటా వేలాది పుట్ల ధాన్యం నష్టమగుచున్నది. దాని నివారణకు యెస్టిమేట్సు తయారైనా యింతవరకు పని ప్రారంభించనందుకు.

*Mr. Deputy Speaker.*—Cut motion moved.

*Sri K. Ramachandra Reddy.*—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 48,28,000 for Capital Outlay on schemes of agricultural improvement and research by ... ... ... ... ... 100

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయానికి అవసరమైన ఆధునిక పరికరాల యంత్రాగారంను నిర్మించుటలో ప్రభుత్వం విఫలత జెందుతున్నందుకు.

To reduce the allotment of Rs. 48,28,000 for Capital Outlay on schemes of agricultural improvement and research by ... ... ... ... ... 100

కోసె ర్చిచేసి పరినాట్లు వేయడానికి యంత్రాలను కనిపెట్టనందుకు.

To reduce the allotment of Rs. 48,28,000 for Capital Outlay on schemes of agricultural improvement and research by ... ... ... ... ... 100

మన రాష్ట్రములో అతి ప్రధానమైనది వ్యవసాయము కాబట్టి ట్రాక్టర్సు ఎంతో అవసరమున్నది కనుక ప్రభుత్వము ట్రాక్టర్సు యంత్రాగారం నిర్మించి రైతాంగానికి చౌక ధరలకు అందింపలేనందుకు.

To reduce the allotment of Rs. 48,28,000 for capital outlay on scheme of agricultural improvement and research ... ... ... ... ... 100

కనీసం ప్రతి జిల్లాకు ఒక రీసర్చి స్టేషన్ నిర్మించి ఏవి భూమి ఏవి పంటకు పనికి వస్తుందో పరిశీలన చేసి రైతాంగానికి సలహాలు యివ్వలేక పోతున్నందుకు.

*Mr. Deputy Speaker.*—Cut motions moved.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి :—అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్న డిమాండుపైన ప్రభుత్వం చాలా చులకనగా వ్యవహరిస్తున్నందుకు మేము చాలా నిరసన తెలుపవలసిన అవసరం ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లోని మూడు కోట్ల జనాభాకు సంబంధించిన ఆహార సమస్యమీద మనం చర్చిస్తున్నాం. ఈనాడు ఆంధ్రదేశంలో ఆహారపరిస్థితి ఎట్లా ఉన్నదో, ప్రభుత్వం ఏమి చేయదలచుకొన్నదో, తమ దగ్గర ఎంత స్టాకు ఉన్నదో, ఏ ప్రాంతంలో ఎంత కరువు ఉన్నదో దానిని మీట్ కావటానికి ఏమి చేయబోతున్నదో—ఆ వివరాలేమీ మంత్రిగారు మాముందు పెట్టకుండా ముందు మీరు చర్చించండి, తర్వాత నేను చెబుతాను అనటం ఈ అసెంబ్లీని చాలా చులకనగా చూడటం, అగౌరవ పర్చటం తప్ప, మరొకటి కాదని చెబుతూ, అందుకు నా నిరసన తెలియ జేస్తున్నాను. ఆహార సమస్య విషయంలో మొత్తం ఆంధ్రదేశం గాలిలో ఉన్నట్లు, మంత్రిగారు గాలిలో ఉన్నట్లు, మనం కూడ గాలిలో దానిపైన చర్చించవలసిన పరిస్థితితో ఉన్నాము. ఇది చాలా బాధ్యతా రహితమైన విధానమని, ఇది డెమోక్రటిక్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను అవమానించే విధానమని, తెలియజేస్తున్నాను. డెమోక్రటిక్ ఇన్‌స్టిట్యూషన్స్ గౌరవాన్ని రక్షించటానికి స్పీకరుగారు మరెంత జాగ్రత్తగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ బడ్జెట్‌లో కొత్త విధానాలేమీ. పాత విధానాలే, త్వరగా ఫలితం ఇవ్వని విధానాలే ఈనాడు కూడ బడ్జెట్‌లో పేర్కొన బడినవి. వ్యవసాయంలో ఈ సంవత్సరం బడ్జెట్‌తో రెండు కోట్లు అదనంగా ఖర్చు పెట్టటానికి చాలా కష్టమైన పరిస్థితిలో గ్రాంట్ చేశామని అంటున్నారు. అదనంగా కేటాయించిన మొత్తం దేనికి ఖర్చు పెట్టబడుతున్నది జాగ్రత్తగా చూడాలి. ఈ రోజు ఎగ్రికల్చర్ ఇంజనీరింగుకు 94 లక్షల నుండి 123 లక్షలకు పెంచబడింది. అంటే దాదాపు 30 లక్షలు అదనంగా కేటాయించబడింది. ఈ ఇంజనీరింగ్ శాఖ ఏ విధంగా పనిచేస్తున్నది. ఇప్పుడు దానికి కేటాయింపులు అధికంగా చేయటంవల్ల ఆంధ్రదేశానికి [illegible] ఏమైనా లాభం వస్తున్నదేమో జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాము. ముఖ్యంగా ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ బుల్‌డోజర్స్, ట్రాక్టర్స్, డ్రిల్లర్స్ నష్టాయిని చేస్తుంది. అది పనిచేసే విధానము చూద్దాము. 64—65 అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు చూస్తే,, 126 బుల్‌డోజర్స్ ఉన్నాయి. ఒక్కొక్క బుల్‌డోజర్ రోజుకు గంటన్నరకంటె తక్కువ పనిచేసింది. మరియు 49 ట్రాక్టర్స్ ఉన్నవి, ఒక్కొక్క ట్రాక్టర్ రోజుకి అరగంట కూడా పనిచేయలేదని—మనకు తెలుస్తున్నది. వాటికొరకు ఎంతో డబ్బు మనం ఖర్చు పెడుతున్నాము. ఈ నాడు ట్రాక్టర్స్ అవసరంలేదు, బుల్‌డోజర్స్ అవసరంలేదు, వాటికి డబ్బు ఎక్కువ కేటాయింపు అవసరం లేదా—[illegible] నేను [illegible]. మనం అదనంగా ఎంతో డబ్బు వాటికోసం కేటాయిస్తున్నాం [illegible] డోజర్స్, ట్రాక్టర్స్ [illegible]. అవి [illegible] లేవు. ఏ గ్రామానికి వెళ్ళినా బుల్‌డోజర్స్

పెరేడ్ మాత్రం అగుపడుతున్నది. అవి నట్ లేదనో, పెట్రోల్ లేదనో నిలచిపోతున్నవి. ఇది దుబారా ఖర్చు, రైతాంగం నవ్వే ఖర్చుగా కనబడుతున్నది. ఈ లోపాలు సరిదిద్దకుండా వాటికి అదనంగా డబ్బు ఇస్తే, అది దుబారా ఖర్చు అవుతుంది. డ్రిల్లింగ్ మెషిన్స్ పేద రైతులకు అందుబాటులో ఉండేవి కావు. వారికి వీటి అవసరం చాలా ఎక్కువగా ఉన్నాసరే—వారికి అందుబాటులో అవి దొరకాలంటే చాలా కష్టం. కనుక; ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మరింత శ్రద్ధగా పనిచేయాలి. అదెట్లా పనిచేస్తున్నదో నాకు సంబంధంలేదు; దానికి డబ్బు ఎక్కువ కేటాయించటమే నాకు సంబంధించింది అని మంత్రిగారు ఆలోచిస్తే, ఇంత దండుగమారి డిపార్ట్మెంటు మరొకటి ఉండదు. "ఎగ్రికల్చర్ డిమాన్స్ట్రేషన్ అండ్ ప్రొపగండ ఇన్క్లూడింగ్ పబ్లిక్ ఎగ్జిబిషన్స్ అండ్ ఫెయిర్స్"కు 65–66లో 148 లక్షలు అయితే ఇపుడు బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో 2.13 కోట్లు దాదాపు 65 లక్షలు అదనంగా కేటాయించబడింది. ఈ కేటాయింపులన్నీ ఫాల్స్ ఒచర్స్ తయారు చేయటానికి ఉపయోగపడే మంచి కేటాయింపులు. ఒక డిమాన్స్ట్రేటర్ అంటారు— ఈ జిల్లాలో ఈ పైరులు పండించటానికి 20 డిమాన్స్ట్రేషన్స్ చేశాను అంటారు. ఈ 20 డిమాన్స్ట్రేషన్స్‌లో వాస్తవంగా నడిచేది ఏ ఒకటి రెండో తప్ప, మిగిలినవన్నీ పేపర్‌మీద నడుపుతున్న డిమాన్స్ట్రేషన్స్ తప్ప, నిరుపయోగమైన డిమాన్స్ట్రేషన్స్ తప్ప మరొకటి కాదు. ఈ మొత్తాలు నీటికి ఖర్చు పెట్టే బదులు, ఒక్కొక్క జిల్లాలో 500,600 బావులు త్రవ్విస్తే ఉత్పత్తి దండిగా ఏర్పడుతుంది. స్కీము ఫర్ కిచెన్ గార్డెన్స్ అని 50 వేలు కేటాయించారు. దీనికి స్టాఫ్ వేశారు. ట్విన్ సిటీస్‌లో 26 వేల కిచెన్ గార్డెన్స్ నాటారట. దీనికి విత్తనాలకుగాను 1-0-0 సబ్సిడి ఇస్తారు; ఎరువులకుగాను 8 అణాలు సబ్సిడి ఇస్తారు. ఈ స్కీము క్రింద బ్రహ్మానందరెడ్డిగారి గార్డెన్‌లో వంకాయలో మరేమిటో ఈ మధ్య పండిస్తున్నారని పత్రికలలో వచ్చింది. ఇలాంటివి అనేక రకములైన కేటాయింపులు ఉన్నవి. సబ్సిడిల పేరుతో, రూపాయి, ఎనిమిది అణాలు—ఇలాంటివి లెక్కవేస్తే కొన్ని లక్షల రూపాయలు అవుతుంది. ఈ సబ్సిడి మొత్తము జనానికి ముట్టటంలేదు గాని, ప్రజానీకం నెత్తిన పన్నుల భారం మాత్రం కొల్లలుగా పెరుగు తున్నది.

ఇంకోస్కీము ఉన్నది. కరిబూజ కాయలు పండించే స్కీము. దానికి రు. 15 వేలు. ఈ 15 వేలు ఎవరికి పంచాలి, ఎవరు యివ్వాలి. దీనివల్ల జరుగుతున్న దుర్వినియోగం ఏమిటి ? ఇట్లాంటి దండుగ మారివి, దుర్వినియోగం చేయటానికి ఉండే కేటాయింపులు ఎన్ని ఉన్నాయి? ఈ department ఎంత దుర్వినియోగం జరుపుతున్నదో అగ్రికల్చర్ మినిస్టర్‌గారు జాగ్రత్తగా పరిశీలన చేస్తే బాగా అర్థం అవుతుంది. నేను ఇట్లాంటివి అనేకం చెప్పగలను. అనేక grants ఉన్నాయి. Sprayers, implements యిలాంటివి యిస్తున్న కొన్ని grants దీనికి subsidy ఈ subsidy కి కొన్ని లక్షల రూపాయలు దండుగ. ఈ Simplements వాడుతున్నది ఎవరు ? ద్రాక్షతోటకు 20,25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతు ఒక sprayer కావాలని కోరితే 100 రూపాయలు subsidy యివ్వడానికి ఈ ప్రభుత్వం తయారుగా ఉన్నది. ఈ రోజు రైతులు కోరుతున్నది sprayers subsidy కాదు. 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన వాడు 100 రూపాయలు subsidy కావాలని కోరడం అసహజమైనది. ఇవ్వడం తప్పు. అది ఒక రకమైన భిక్షాటన. ఈ రోజు అనేక గ్రామాలకు వెళ్లి చూడండి. అనంతపురం జిల్లాకు వెడితే

ఈ department supply చేసిన sprayers, ఈ department supply చేసిన వ్యవసాయ పనిముట్లు యివన్నీ కొల్లలుగా మూలపడి ఉన్నాయి.దానికి కావలసిన spare parts లేవు. అనంతపురంజిల్లాకు అగ్రికల్చర్‌కు సంబంధించిన పెద్దవారు వచ్చినప్పుడు ఈ spare parts గురించిఅడిగినాము. Spare parts supply చేయగల స్థితిలోలేము అన్నారు. ఒక్కసంవత్సరంతో మొత్తం instruments పోతున్నాయి. జాగ్రత్తగా ఆలోచించండి. ఈ department కోట్లను పెడుతున్న ఖర్చు. ఇలాంటి దండుగమారి ఖర్చులన్నీ ఈ రోజు తగ్గించుకోవలసిన అవసరం ఉన్నది. మరొకటి తీసుకుందాము. Research stations ఈ రోజు ప్రధానమైన మరొక పెద్ద కథ దీనికి బహుశః రు. 99 లక్షల నుంచి 118 లక్షలు ఖర్చు పెట్టారు. ఆంధ్ర దేశం మొత్తం మీద అనేక రకాలైన Research stations ఉన్నాయి. సంవత్సరానికి కోటి రూపాయలు పైగా దీనితో డబ్బు ఖర్చు పెడుతున్నాము. దీని నుండి ఫలితం ఏమైన వస్తున్నదా? ఈ Research stations చాల తక్కువగా చే: వటిరే ఎక్కువ డబ్బు కేటాయించి ఫలితాలు [illegible] గాని ఎవరు ఏ demonstration కోరితే, ఎక్కడ research station కావాలంటె ప్రతి చిన్నదానికి research station పెట్టుకుంటూ పోతున్నది. ఆంజనేయులు తోకవలెనే పెరుగుతూనే ఉన్నాయి. పైరులకు రోగాలు పెరుగుతున్నాయి. దానికి ఏమైన లాభం వస్తున్నదా అంటే లాభం రావడం లేదు. రాయలసీమ జిల్లాలో దాదాపు తెల్లజొన్న మానివేశాము. రోగంతో పండదు అని తేలిపోయింది. ఈ రోజు రాయలసీమ జిల్లాలో మెట్టమీద పత్తి వేయడానికి రైతు జంకు తున్నాడు. పత్తి వదలి వేస్తున్నాడు. Research stations ఏమి చేస్తున్నాయి? ఎక్కడ రైతులకు సహకారిగా ఉన్నాయి ? నేను అడుగుతున్నది ఒకటే మంత్రిగారిని జాగ్రత్తగా ఆలోచించమని. ఆంధ్ర దేశంలో ఉత్పత్తి ఎక్కువ అయిందని Agriculture Department రోజూ వ్రాసు కుంటూ ఉంటుంది. మేము ఈ పని చేయడం బట్టి ఉత్పత్తి పెరిగిందని. మేము compost తోలించే ఏర్పాటుచేయడంబట్టి ఉత్పత్తి ఎక్కువపెరిగిందని reports వ్రాస్తే, ఆ reports అన్ని మనం చంకన పెట్టుకొని సంతోష పడుతూ దీనవల్ల ఉత్పత్తి పెరుగుతూ ఉన్నది కనుక ఈడబ్బులు ఖర్చు పెట్టడం దుబారా కాదు అని రెండు కోట్లు మూడు కోట్లు 4 కోట్లు రూపాయలు యిలా పెంచుకుంటూ పోతే వచ్చే లాభం ఏమి లేదు. ఈ రోజు ఉత్పత్తి పెరుగుతూ ఉన్నది అంటే అగ్రికల్చర్ డిపార్టుమెంటు వల్ల కాదు. రైతు ఏది ఏమైనాసరే బ్రతకాలని ఈ ధరలలో ఎక్కు పండించుకోవాలని నానా తంటాలు పడి, అనేక రకాలైన ఖర్చులు భరించుకొని, అనేక రకాలైన experiments రైతులే ఎక్కువ చేస్తూ ఉండడం బట్టి జరుగుతున్నది. అందుకోసం మంత్రిగారిని నేనుఅడుగుతున్నది ఈమొత్తం డిపార్టుమెంటుమగురించి జాగ్రత్తగా ఆలోచించాలి. ఈ డిపార్టుమెంటు లేకపోయినా ఈ రోజు జరుగుతూ ఉండే వ్యవసాయాభివృద్ధి కుంటుపడేది కాదు. అయితే ఈ department అక్కరలేదా అని అడగవచ్చు. ఈ department ను రైతులకు ఉపయోగపడే department గా మార్చాలి. అందుకు అవసరమైన రీతిలో కేటాయింపులు ఖర్చులు కొనసాగాలి. False vouchers పెట్టడానికిఅవసరమైన budget ను తయారు చేసి, false vouchers పెట్టడానికి అవసరమైన అనేక చిన్నరకాల స్కీములు పెట్టినందువల్ల వచ్చే లాభం లేదు. Dry ప్రాంతాలకు ఒక స్కీము ఉన్నది. Intensify scheme అనంతపురం జిల్లాకు ఆదిలాబాద్ జిల్లాకు వర్తిస్తుంది. దాని ప్రకారం E.O.Agriculture నలుగురు V.L.Ws.ను అదనంగా కేటాయించారు. E.O. Agriculture, నలుగురు V.L.Ws. మా జిల్లాలో ఏ రకంగా

ఉపయోగపడుతున్నారంటే—ఏమి పని లేని యువకులకు యిస్పేటాకులు ఆడడానికి నేర్పించే తరికడు దారులుగా ఉపయోగ పడుతున్నారు తప్పితే అంతకంటె యింకేమి అవుపడదు. ఇంత దుబారా ఖర్చులు యిటు చేసే బదులు నీళ్ళు యిచ్చే పద్ధతి, electricity యిచ్చే పద్ధతి, pesticides కు ఎక్కువ కేటాయింపులు చేస్తే బాగా ఉంటుంది. Pesticides కు subsidy యిస్తున్నారు. అధ్యక్షా, మీరు మా వెంటరండి ప్రతి బ్లాక్‌లో B.D.O. సమితి ప్రెసిడెంట్ అతని చుట్టు ఉండే పొలాలకు మాత్రమే ఈ pesticides అందుతున్నాయి. మధ్య పొలాలు రైతులవి ఉంటే ఆ పొలాలలో pesticides లేవు. ఫలితం వాడు బ్రతకడం లేదు, వీడు బ్రతకడం లేదు. Subsidy మాత్రం ఈ రూపంలో అనేక లక్షల రూపాయలు దుబారా ప్రవాహంలో పోతూ ఉన్నాయి. ఏమిలాభం? కనుకనే చేయ వేస్తున్న విజ్ఞప్తి ఈ department ను జాగ్రత్తగా చూచుకోవాలి. Animal husbandry తీసుకుందాము. దాని budget రు. 332 లక్షలు. అనేక రకాలైన ఖర్చులు ఉన్నాయి. పశువులకు అవసరమైన మందుల దగ్గర ఎంత కేటాయించారు. కొంచెం జాగ్రత్తగా చూడండి. ఒంగోలు బ్రీడ్, ఆ breed అవి, మంచి కోళ్ళు యివి, అవి అని అనేక లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. రోగాలు విపరీతమై డాక్టర్లు లేక మందులు లేకుండా ఎద్దులు చచ్చి పోతూ ఉంటే దానిని చూచే దానికి కేటాయింపు 29 లక్షల రూపాయలు. ఇందులో staff కూడ include అయి ఉన్నది. మందులు కూడ include అయి ఉన్నాయి. ఏది ప్రధానమైనదో, ఉత్పత్తికి ఏది ముఖ్యమో, దేనినయితే కాపాడవలెనో దానిని కాపాడడానికి ఈ Animal husbandry ఏమైన పని చేస్తూ ఉన్నదా అంటే ఒంగోలు breed poultry breed అని ఈ breeds ఆ breeds అని అనవసరమైన దండుగ మారి ఖర్చులు తప్పితే వైద్యానికి అవసరమైన డబ్బులు కేటాయించకుండా ఉన్నది. ఇలానే Fisheries Department కొంచెం దండుగ మారి తనం తగ్గించిన మాట వాస్తవం. ఈ రోజు ప్రధానంగా డబ్బులు కొరతగా ఉన్నప్పుడు, N.G.O. లకు డబ్బులు యివ్వలేని పరిస్థితులలో ఉన్నప్పుడు రైతులకు కావలసిన అప్పులు యివ్వ లేనప్పుడు అనేకరకాలైన departments ఏర్పాటు చేసి, ఆ department లో ఈడబ్బులు అంతా ఖర్చు చేసే బదులు తాత్కాలికంగా Fisheries Department ప్రక్కకు పెట్టి ఈ డిపార్టుమెంటులో ఖర్చులన్నీ ఉత్పత్తికి ఉపయోగిస్తే అప్పుడు దేశం బాగు పడుతుంది గాని ఊరికే spend చేసే ఈ పద్ధతి మాత్రం సరైనది కాదు. అనేక ఖర్చులు పెంచారు. Agriculture Demand లో రెండు వేల రూపాయలు పెరిగింది. అయినా ఈ రోజు రైతుకు అవసరమైన engines, electric pumps దగ్గర చూసినట్లయితే ఏమిటో అర్థం అవుతుంది. గత సంవత్సరం 65–66 లో oil engines కు 1000 రూపాయలుకేటాయిస్తే, 66–67 లో 550, power electric motors 65-66 లో 6 వేల చిల్లర, 66–67లో 3 వేలు, అన్నిటికి అభివృద్ధి చేశారు. అయితే పొలానికి నీళ్ళు supply చేయడానికి ఏమి సౌకర్యం ఉండాలో వాటికి సంబంధించినంతవరకు కోత కోశారు. ఇది బాధ్యతతో తయారు చేసిన బడ్జెటా? వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి, ఉత్పత్తిని అభివృద్ధి చేసి దేశాన్ని కాపాడాలి, అన్న దాతగా ఆంధ్ర దేశం ముందుకు రావాలి అని ఏ దృష్టి అయినా ఉంటే యిలాంటి నిర్భాగ్యమైన దివాలకోరు budget ను తయారు చేసి ఉండరు అని స్పష్టంగా చెప్పదలచు కొన్నాను.

ఈ రోజున ఆహార సమస్య అత్యంత తీవ్రరూపం ధరిస్తున్నది. రెండు రోజుల క్రిందటనే నేను కాలింగ్ అటెన్షన్ మోషన్ పంపించాను, కదిరిలో ఏర్పడిన తీవ్రమైన పరిస్థితి గూర్చి మంత్రిగారు అంటారు. తమకేమి అటువంటి టెలిగ్రామ్స్ రావడంలేదని దానినిబట్టే తెలుస్తున్నది. ప్రజలకు వీరిపై ఎంతగా విశ్వాసం పోయిందో కమ్యూనిస్టు పార్టీవారు కమ్యూనిస్టు పార్టీవారికి వైర్స్ పంపించడం సహజమే. కాని ఈ రోజున అనంతపురం జిల్లాలో కాంగ్రెసువారు పేపరు కరపత్రాలుగాని, జాబులుగాని, ఎ.సి. సుబ్బారెడ్డిగారికి రావు, మాకు వస్తున్నాయి. కారణం ఏమిటి? రాయలసీమ జిల్లాలలో ఈ మంత్రివర్గం శ్రద్ధతీసుకుని కరువు కాటకాలనుండి ప్రజలను కాపాడుతారనే విశ్వాసం పోయింది. అందువల్లనే జాబులు, మొదలైనవన్నీ మాకు వస్తున్నాయి. కె. వేమారెడ్డిగారి తమ్ముడు ఒక ప్రముఖ కాంగ్రెసువాది. కదిరి తాలూకా వారిదే కదిరి తాలూకాలో ఈరోజున పరిస్థితి ఏవిధంగా వున్నదో ఆయన తెలియజేస్తున్నారు. ఏమీ లాభం లేకుండా వున్నది; అయ్యా సుబ్బారెడ్డిగారి బ్రోకెన్ రైస్, పశువులు తినడానికి కూడా అధ్వాన్నమనిపించేవి కిలో 85 పైసలకు మార్కెట్టుపై వేస్తున్నారు. వాటివలన ఈరోజున కదిరిలో కలతా వస్తుందని అక్కడ వుండే అధికార్లు, కాంగ్రెసువారుకూడా అంగీకరించే దుస్థితి ఏర్పడినది. ఈరకంగా వున్నాయి. పరిస్థితులు మనం ఆర్థికమంత్రి చెన్నారెడ్డిగారి ప్రసంగం విన్నాం ఆయన ఒకే ఒక పరిష్కారమార్గం, ఈ ఆహార సమస్యకు సంబంధించి, చెప్పారు, ఈరోజున దేశం ఎదుర్కొంటున్న ఈ ఆహార సమస్యను పరిష్కరిస్తామనే నమ్మకం ఆయనకు ఎక్కడనుంచి వచ్చింది? 'అమెరికా ప్రభుత్వం మాకు ధాన్యం supply చేస్తున్నది' అని చెప్పింది. ఈ సమస్యను పరిష్కరిస్తామనే నమ్మకం మాకు వున్నది. అదే ఈ సమస్యకు పరిష్కారమార్గం అన్నారు చెన్నారెడ్డిగారు ఇంతకంటే దివాలాకోరు విధానం ఏమి వుంటుందో ఆలోచించండి. సరే, ప్రధానమంత్రిగారయితే దేశం యొక్క గౌరవాన్ని తమయొక్క ఆత్మగౌరవాన్ని కూడా తాకట్టుగా వున్నారు. ఆయనే అమ్మమంటే మన మంత్రులు 'అమ్మగారూ, నీ వెనకే వస్తున్నాం' అంటున్నారు. ఇదా మీ జాతీయ విధానం? దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ఇదా మీరు ఎన్నుకున్న మార్గం? ఆంధ్రదేశంలోనే కరువు ఏర్పడింది ప్రజలకు ధాన్యం supply చేయమని కోరితే సుబ్బారెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారూ చెప్పేదేమిటి? 'అన్నివోట్లు కావాలంటే కాబట్టి ఏమిచేస్తాం?' అంటారు. 'అన్నివోట్లు కావాలంటే రేట్లు రెమిషన్ ఇచ్చి ఆదుకో కూడదా'? అంటే, ఇంతకే కమ్యూనిస్టులు పరిస్థితిని కొంతంతలుగా చెబుతున్నారు; పండినా పండకపోయినా రెమిషన్ ఇవ్వాలి అంటున్నారు. అంటారు'. అంతేగాక "మాకు కలెక్టర్ల రిపోర్టులున్నాయి" అంటారు. కలెక్టర్లు రిపోర్టుప్రకారం పరిస్థితి ఏవిధంగా వుంది చెప్పండి. పంటలు సమృద్ధిగా పండిన తరువాతకూడా ప్రజలు కరువు అంటున్నారా? కలెక్టర్ల రిపోర్ట్సుపై ఆధారపడతాం అంటున్నారు. ఇది స్పిరిడిలా డిసేటూ, ఈ పాలనలో ప్రజలు నోరుమూసుకొనివుంటారు, అలాగే ఉండలేరు, చివరకు బెంగాల్‌లోవలెగాని, కేరళలోవలెగాని పరిస్థితి వస్తే వచ్చేంతవరకూ ఈ ప్రభుత్వం వూరుకుంటుందా? అంతవరకూ ఈ ప్రభుత్వం ఉంటుందా? చెన్నారెడ్డిగారు వుపన్యాసం ఇచ్చేప్పుడు లెవీ తూర్పు జిల్లాలలో వుంటుంది అన్నారు. ఈరోజు food సమస్య వచ్చేసరికి ఈ లెవీ అయింది. 'ఈరోజున స్టాకు ఎంతవుంది?' అంటే ఆంధ్రప్రదేశ్ అంతటికి లక్ష 40 వేల టన్నులు. ఇదంతా స్టాట్యుటరీ రేషనింగ్ పెట్టినచోట్లకు ఏమాత్రం చాలదు, ఎక్కడనుంచి supply చేసుకుంటారు? ఈరోజున ఆహారం విషయంలో ప్రభుత్వంయొక్క విధానం ఏమిటి? ధాన్యం మాకు ఎక్కడ వున్నది? మిల్లు మేనేజర్లపై సంపూర్తిగా ఆధారపడతారు వారి విధానాలు; వారు ఇచ్చి తీసుకుంటారు; వారు ఇవ్వకపోతే మీరు తీసుకోరు. చివరి, [illegible] జిల్లాలో, ధాన్యం [illegible]

అంటున్నారు. వేమయ్యగారి కట్‌మోషన్లో అదొక భాగం. మరికొన్ని జిల్లాలలో నువ్వు నిర్ణయించిన కంట్రోలు రేటుకంటే తక్కువకు మిల్లు యజమానులు కొంటున్నారు. వెస్టు గోదావరి జిల్లాలలో నిర్ణయించిన ధరకంటే మూడు రూపాయిలు ఎక్కువకు కొంటున్నారు. అది వాస్తవం. ఈ మిల్లు యజమానులకు ఇచ్చేలాభం ఎంత? సుబ్బారెడ్డిగారినడిగితే నూటికి రెండు, మూడు రూపాయిలకంటే అదనంగా లాభంలేదు అంటాడు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక మూటకు మూడు రూపాయిలు అదనంగా చెల్లించి ధాన్యం కొంటున్నారట. అది వాస్తవమా, అవాస్తవమా? ఈరోజున మిల్లు యజమానులకు క్వింటాల్ రైస్‌కు పది రూపాయిలు ఖచ్చితంగా వుండి. అటు రైతుకు లేకుండా, ఇటు తినేవాడికి లేకుండా మధ్యదళానికి మొత్తం అప్పజెప్పే ఈ విధానం వినాశకరమైంది. మీరు చెప్పవచ్చు మిల్లు యజమానులకు ఇంతకు ఇవ్వమని. కానివారు 'మేము 75% ఇవ్వలేము, ఆ కోటాన్ని ఇంకా తగ్గించండి. గతంలో ఎట్లానైతే మాకు 30% 40% బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకోడానికి అవకాశం ఇచ్చారో ఆ పద్ధతిని మాకు మీరు సౌకర్యం కల్పిస్తే మేము మీకు సహకరిస్తాం, లేకపోతే మేము సహకరించలేము' అనే విధానం మిల్లు యజమానులు కొనసాగిస్తున్నారు. ఈ మిల్లు యజమానులు మరి కొంత కాలం ఆగుతారు; ఆహార పరిస్థితి మరింత తీవ్రం అయ్యేవరకే ఆగుతారు; అప్పుడు ఎ.సి. సుబ్బారెడ్డి ఎంత గట్టివాడు అయినప్పటికీ, పరిస్థితులు తీవ్రమైనప్పుడు వారి షరతులకు అంగీకరించక తప్పదు. ఇదంతా ఎందువల్ల వస్తున్నది? మిల్లు యజమానులుపై ఈ ప్రభుత్వం పూర్తిగా ఆధార పడడంవల్ల దీనివల్ల 30% 40% బ్లాక్ మార్కెట్లో వాటిని అమ్ముకోడానికి అంగీకరిస్తే తప్ప వాడు సహకరించడు. ఇంక ఏ విధంగా ఆంధ్రదేశంలోని ప్రజలను పోషించడానికి వీలవుతుంది? నిన్ననే ఆదోని నుండి ఒకవార్త వచ్చింది. సేరు బియ్యం రూపాయి పావలా, రూపాయిన్నర అమ్ముతున్నా రక్కడ. జొన్నలు, కొర్రలు మొదలైన ఇతర ఆహార ధాన్యాల ధరలు కూడా విపరీతంగా పెరిగి పోతున్నాయి. ప్రభుత్వం ఏమంటున్నది. 'మే మక్కడ ఇన్‌ఫార్మల్ రేషనింగ్ పెట్టలేదు స్టాట్యుటరీ రేషనింగ్ పెట్టలేదు, అందువల్ల అక్కడివారికి ధాన్యం సప్లయిచేసే బాధ్యతలేదు అంటున్నారు. ఈస్టాట్యుటరీ రేషనింగ్ పెట్టింది ఎవరు? వెంకటేశ్వరస్వామా? ఇన్‌ఫార్మల్ రేషనింగ్ పెట్టింది ఎవరు? వెంకటేశ్వరస్వామా? రెండూ పెట్టింది నువ్వే. కిలో రైస్, అర్ధ కిలో వీట్ ఆ తహసిల్దార్ న్యాయంగా ఇస్తే ఆరైతుకు అందుతాయి. లేకపోతే, తహసిల్దార్ ఇంకొకరిపేరుతో ఇంకొకరికి ఇచ్చేస్తే అవీ అందవు. ఆరకంగా జరుగుతూ వుంటే ఇంక నీబాధ్యత ఏమిటి? నీవిధానం ఏమిటి? అమెరికా ధాన్యంపై ఆధారపడడమేనా విధానమా? సర్‌ప్లస్‌గా వున్న రైతులనుండి కంట్రోలు రేటుకు వసూలు చేస్తే, ఆవిధంగా వసూలు చేయడంవల్ల పెద్ద రైతుల్లో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడితే, రేపు రాబోయే ఎన్నికలలో గెలివాలి కాబట్టి ఇప్పుడే లేవీని రద్దు చేయడమా? ఈ సౌనివేత విధానం వల్ల ప్రజల్లో ఆందోళన వస్తే: మా సర్కిలు ఇనస్పెక్టర్లను, సబ్ ఇనస్పెక్టర్లను పెట్టి అణిచి వేస్తాం అంటే బెంగాల్‌లోను ఇతర చోట్ల ఏర్పడిన పరిస్థితి వస్తుందని అప్పుడు మీ భవిష్యత్తు చాలా కష్టతర మవుతుందని చెబుతున్నాను. అందువల్ల ఇప్పటికైనా పరిస్థితిని సరిగ్గా అర్ధం జేసుకోండి. అయితే దానిని అప్పుడప్పుడూ కాంగ్రెసు పెద్దలు గుర్తిస్తూనే వుంటారు. కనుకనే వరసగా తీర్మానాలు చేస్తూ వుంటారు. భువనేశ్వర్ కాంగ్రెసుమహాసభలో బ్రహ్మాండమైన తీర్మానం చేశారు వ్యాపారస్తులు దయా దాక్షిణ్యాలపై ఆధారపడకుండావుండాలంటే దేశంలో వుండే మిల్లుల నన్నింటినీ జాతీయం చేసి ప్రభుత్వమే ఆ వ్యాపారం నడపాలనే నిర్ణయం తీసుకొంటున్నారు. ప్రజలను మోసం చేయడానికి ఇటువంటి తీర్మానాలు చేస్తున్నారు? కాకపోతే ఎందుకు అమలు జరపడానికి ప్రయత్నించారు? ఈ విధానాన్ని మీరు అవలంబించి

వంతకాలం భారత దేశంలో ఆహారసమస్య అమెరికా వారికి ఒక రాజకీయ సమస్యగా వుంటుంది. ఇదివరకు ఎంతో అక్రమానికి, అశాంతికి దారితీస్తుంది.

అనంతపురం జిల్లాలో రీజనల్ ఫుడ్ కమిటీలో మేమొక చిన్న కోరిక కోరాము. మీరు ఫలానా వ్యాపారస్థులకు ఫలానా తేదీనాడు ఇంత ధాన్యం ఇస్తున్నామని మాకు తెలియజేస్తే అది బ్లాక్‌మార్కెట్లోకి వెళ్ళకుండా రైతులకు అందేట్లు మేము చూస్తాం అని అడిగితే దానికి కలెక్టరు ఇచ్చిన జవాబు ఏమిటి? ప్రభుత్వంనుండి మాకు అలాంటి వుత్తర్వులులేవు; వారికి మేము ఎంత ఇస్తామో ఎప్పుడు ఇస్తామో, ఏరోజున వాడు దానిని అమ్ముతాడో మేము మీకు ముందుగా చెప్పలేము' అని స్పష్టంగా జవాబు ఇచ్చాడు.

మైదా వుంది, సెనగలువున్నాయి, పప్పులు వున్నాయి, పచ్చిక మైదానంవుంది, ఆకలితో గాడిదవుంది అది మేస్తూనేవుంది కాని జనం చచ్చిపోతున్నారు. కదిరిలో తహసీల్దారు వున్నారు. కమ్యూనిస్టు, పార్టీవారు, కాంగ్రెసుపార్టీవారు కూడ వారిదగ్గరకు వెళ్ళి ధాన్యం కావాలని అడిగితే ధాన్యం లేవు, ఎవరికి రిపోర్టు చేసుకుంటావో చేసుకో అన్నారు. మొత్తం ధాన్యమంతా ఆయన ద్వారానే పంపకం చేస్తారు. ఆయనే మైసూరు స్టేటుకు ఎగుమతి చేస్తారు. కాంగ్రెసువారు మొత్తుకున్నారు, కమ్యూనిస్టువారూ మొత్తుకున్నారు. వీరంతా కలిసి జిల్లాకలెక్టరుకు తెలియజేసినా వీరు చెప్పినదంతా అబద్ధమని తహశీల్దారు రిపోర్టు చేస్తే డిటో అని ఆ ఐ.ఎ.ఎస్. ఆఫీసరు అంగీకరించడం. కాంగ్రెసువారిది కమ్యూనిస్టులది కూడ ఆకలిచావు—అరణ్య రోదనంగావుంది. ఆహార కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. నాలుగునెలల క్రిందట వాగ్దానం చేశారు. కమిటీలు ఏర్పాటు చేయడానికి భయం ఎందుకు ? ప్రభుత్వం యిచ్చిన వాగ్దానం ప్రభుత్వమే అమలు పెట్టడానికి తయారుగా లేనప్పుడు బైట చెల్లుబడి వుంటుందా ? ఇది ఆశ్చర్యంగా వుంది. మంత్రులు అనంతపురం జిల్లాలో పర్యటన చేశారు. నేను ఈ సందర్భంలో చాల బాధతో ఒక విషయం చెబుతున్నాను. సంజీవరెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారు, ఎ.సి. సుబ్బారెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు తిమ్మారెడ్డిగారు—ఇంతమంది వస్తే ఏదో చేస్తారనుకున్నారు రైతులు . మీటింగ్సులో ఒకరిద్దరు రైతులు—ప్రశ్నలు అడిగితే, లేక ఎర్ర జెండా కనబడితే సంజీవరెడ్డిగారు చెప్పిన జవాబు చూస్తే ఆశ్చర్యం అవుతుంది. రైతులు ప్రశాంతంగా రాయబారాలు జరిపారు. రైతు ఏమైనా అడిగితే కూర్చోవయ్యా, జాగ్రత అన్నారు. కదిరిలో రైతులు వచ్చి తమకు బాధలు వున్నాయని చెప్పారు. అది వారు చేసిన నేరం. సంజీవరెడ్డిగారు జాగ్రత, జైళ్ళు వున్నాయి, అల్లరి చేస్తే జైళ్ళలో పెడతాము అన్నారు. బాధ్యతగల మంత్రుల గొప్పతనానికి, గౌరవానికి సరిపోని విధానం యిది. హెడ్ కాన్‌స్టేబిల్స్ ఆ ప్రక్కనేవున్నారు. హెడ్ కాన్‌స్టేబిల్స్ చేసే పని అది. హెడ్ కానిస్టేబిల్స్ రూపంలో మంత్రులు మాట్లాడి బెదిరిస్తే అది తాత్కాలికంగా ఉపయోగపడితే పడవచ్చు కాని ఇది వారి గొప్పతనాన్ని పెంచదు. ఈ పద్ధతి ఎంత త్వరగా విరమిస్తే అంతమంచిదని మనవి చేస్తున్నాను. ఉత్పత్తితోపాటు, ఫర్టిలైజర్సు డిస్ట్రిబ్యూషనువుంది. అసెంబ్లీలో అనేక ఆరోపణలు వచ్చాయి, ఫలానివారు దొంగవ్యాపారం చేశారు, పట్టుకోబడ్డారు, ఎందుకు శిక్షించలేదు అని ఎ.సి. సుబ్బారెడ్డిగారు ఎక్కడకు వెళ్ళినా సమితులు తింటున్నాయి, వారు తింటున్నారు, వీరు తింటున్నారు, రైతులకు ఎట్లా అందుతుంది అని ఉపన్యాసాలు యిస్తారు. పట్టుబడినవారిమీద చర్యలు తీసుకుంటున్నారా అంటే మాత్రం తీసుకోవడం లేదు. నల్లగొండజిల్లాలో దొంగలు ఎరువులతో

పట్టుబడితే చర్యలు తీసుకోడానికి సిద్ధం కారు. బయటవున్న ప్రజలు ఈ వ్యాపారంలో కాంగ్రెసు పెద్దలు కొందరు వున్నారు. అందువల్లనే మంత్రివర్గం చర్యలు తీసుకోడానికి జంకుతోందని అభిప్రాయ పడుతున్నారంటే అది అన్యాయం కాదని చెప్పవలసివుంటుంది. సుబ్బారెడ్డిగారు అటువంటి దేమీ లేదన్నట్లు తలవూపుతున్నారు. కాని నల్గొండజిల్లాలో 6 నెలల క్రిందట దొంగవ్యాపారం చేస్తూ పట్టుబడ్డారు. వారిమీద ఏమి చర్య తీసుకున్నారు? 40–50 కేసులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం వారిమీద చర్య తీసుకోకపోతే ఏమి అనుకోవాలి? బ్లాకు మార్కెటు ఎందుకు జరుగుతోంది? కావలసిన సరుకు లేదు. ప్రభుత్వం సప్లయి చేయడం లేదు. అది వాస్తవం. వ్యవసాయమంత్రిగారు దీనిని పరిశీలించవలసివుంటుంది. రైతుకు ఏ సీజనులో ఏ ఎరువు కావాలో సప్లయి చేయకుండా టైము కాని టైములో, కావలసినదికాక మరొక ఎరువు సప్లయి చేయడం సర్వసాధారణంగా జరుగుతోంది. రైతులకు పెట్టుబడిలేదు కనుక కొన్న వెంటనే అమ్మేస్తున్నారు. బ్లాకుమార్కెటుకు ఇదే ముఖ్యకారణమవుతోంది. కోఆపరేటివ్ సొసైటీ హోల్ సేల్ నుంచి అనేక గ్రామాలకు తరలించుకు పోతున్నారు. ఆ గ్రామాలలో ఇచ్చే డెలివరీ రేట్ ఫిక్స్ చేయడంలేదు. డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ హోల్ సేల్ సొసైటీలో మూటకు 40 రూ.లు ఇది చెల్లించి మీ వూరు పట్టుకు పోయి ఎంతకు అమ్ముకుంటావో నీ ఇష్టం అని చెబుతారు. ఎరువుల పంపకం చేసేటప్పుడు ఎరువు కావాలంటే నెహ్రూ ఫండు అని పది రూపాయలు రాఫిల్ ఫండుకు 5 రూ.లు మరొదానికి 4 రు.లు వసూలు చేయడం ప్రభుత్వవిధానంగావుంది. మా సమితిలోనే ఐ.యు.ఎస్. యుఫ్. లోను క్రింద ఒక రైతుకు 500 రూ.లు వచ్చింది. నెహ్రూ ఫండుకు 5 రూ.లు, రాఫిల్ ఫండుకు 5 రు.లు తీసుకుంటే ఇది పెట్టుబడికి ఉపయోగపడే దేలాగా? ప్రభుత్వం ఇకమీదటనైనాసరే ఎరువులు ఇవ్వడంలోగాని, అప్పులు ఇవ్వడంలోగాని ఇటువంటి పద్ధతులు చేసేవారి మీద చర్య తీసుకుంటామని ఉత్తరువులు ఇస్తారా? అందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఆ పనులు మానుకోవాలి, వాటి పేరుతో మామూలు గొప్పవారు కావాలి. అటువంటివి ఆపవలసి వుంటుంది. ఎరువులను అనేక ఏజన్సీలనుంచి పంపుతున్నారు. కోఆపరేటివ్ పద్ధతి ఒకటి, ప్రయివేటు కంపెనీల ద్వారా కొంత, ఐ.ఎం.ఎస్ [illegible] సమితుల ద్వారా కొన్ని, స్వామిల్ కోటాలు ఆగ్రికల్చరల్ డిపార్ట్మెంటు ఇస్తోంది, 4 ఏజన్సీలు ఎందుకు? ఎవరు ఎక్కడ ఏమి చేస్తున్నారో ఇంతమందిని కాపలా కాయడం కష్టము అవుతోంది. వ్యవసాయంచేస్తున్న రైతే 4 ఏజన్సీలకు వెళ్ళి తెచ్చుకుంటున్నాడు. ఇవన్నీరద్దుచేసి ఒకే ఒక ఏజన్సీద్వారా ఎరువులు పంపే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. స్టాక్ అంతా ఒకరి చేతిలో వున్నప్పుడు వి.ఎల్.డబ్ల్యు ద్వారా పంపకం చేయించవచ్చు, ఏయే గ్రామాలలో ఎంత తరి, ఎంత మెట్ట వుందో ఎంత ఎరువు కావాలో ఆ వివరాలు తెచ్చి ఏ సమయంలో ఏ రైతుకు ఎంత ఎరువు కావాలో పరిశీలించి ప్రతి రైతుకు వాళ్ళ ఇచ్చిన కోటా ప్రకారం ఇస్తే ముక్కాలువంతు బ్లాకుమార్కెటు తగ్గించడానికి వీలవుతుంది. ఈ పద్ధతిలో చేయడానికి ప్రభుత్వం చేయాలి. బ్లాకు మార్కెటు అణచాల అంటే పట్టుబడ్డవారిని డిటెన్షన్ క్రింద కొంతకాలం వుంచి జైలులో పెట్టినట్లు వీరినికూడా 5–6 మందిని పెట్టితే తెలిసివస్తుంది. డిటెన్షన్ క్రింద, పాకిస్తాన్ వాళ్ళు అయితే భయపడము కాని వ్యాపారస్థులను [illegible] ప్రభుత్వం [illegible] అంటారు, తప్పకుండా. కొంచెం అది ప్రయత్నం చేసి చూడాలని కోరుతున్నాను.

[illegible] కాలాంతోపాటు కరువు కాటకాలు [illegible] రైతులకు కావలసిన [illegible] ఎక్కువ [illegible] డిపార్ట్మెంటు ద్వారా ఏడాదికి [illegible]

అప్పు ఇస్తున్నారు. 100 ఎకరాలున్న రైతు I. M. F. loans క్రింద రు. 50 లు పొందుతున్నాడు. కావలసిన credit లేకుండా విపరీతమైన వడ్డీలతో రైతు ఉత్పత్తి చేయాలంటే అసాధ్యం, రాయలసీమ జిల్లాలలో నూటికి రెండు రూపాయిలు నుండి నాలుగు రూపాయిలవరకు వడ్డీ ఉన్నది. అంటే 24% నుంచి 48% వరకు వడ్డీ ఉన్నది. రైతు ధాన్యం కొంటాడా, పొలానికి కావలసిన సౌకర్యాలకు పెట్టుబడి పెడతాడా. నాగార్జున సాగర్ ప్రాజెక్టుక్రింద పల్నాడు ప్రాంతాలలో localization క్రింద అప్పులు ఇస్తున్నారు. ఈ అప్పులు ఎక్కడకు పోతున్నాయి? ధాన్యం పండిన ప్రాంతాలకు వచ్చి ధాన్యం కొనుక్కుని పల్నాడు ప్రజలు తింటున్నారు. మీరు ఇచ్చే అప్పును వాడేది పొలానికికాదు, అపూట బ్రతకడానికి వాడుకుంటున్నారు, చిన్న పరిశ్రమ దారుడు ఆరువేలు పెట్టుబడిపెట్టి 20 వేలు బ్యాంకులో అప్పు సంపాదించుకోగలడు. అలాంటి సౌకర్యం రైతుకు లేనంతకాలం ఉత్పత్తి పెరగడంకాని రైతు కావలసిన డబ్బు సంపాదించుకోడంకాని అసాధ్యం. ఉత్పత్తి పెరుగదు. ఇంకా అధ్వాన్నం అవుతుంది. వారికి అవసరమైన అప్పులు ఇవ్వడానికి బ్యాంకులు తయారుగా ఉన్నాయా అంటే చెన్నారెడ్డిగారు తన రిపోర్టులోనే చెప్పారు ఇది అసాధ్యమని బ్యాంకులు సహకరించడంలేదని అన్నారు. భారతదేశంలో ఆహారం జాతీయ సమస్య అయినప్పుడు భారతదేశ రాజకీయాలకు అటో ఇటో తల్లక్రిందులు చేయగలిగిన అపాయ పరిస్థితిలో ఉన్నప్పుడు ప్రధానమైన ఆటంకం రైతుకు డబ్బు అప్పు పుట్టకపోవడంమే అని అందరూ అంగీకరిస్తున్నప్పుడు ఆడబ్బు సంపాదించడానికి ప్రభుత్వానికి చేతకాకుండా ఉంది. అనేక మార్గాలున్నాయి. నిన్ననే అశోక మెహతా చెప్పాడు ఏదో ఒక రూపంలో అదుపులో పెట్టకపోతే దేశాభివృద్ధి సమగ్రమైన రూపంలో ముందుకు తీసుకుపోవడం అసాధ్యం, బ్యాంకులను జాతీయం చేయకుండా ఆడబ్బును రైతాంగానికి అందజేయడానికి వ్యవసాయ డిపార్టుమెంటు ప్రయత్నం చేయకుండా భారతదేశంలో ఉత్పత్తి అభివృద్ధి అనుకోవడం పొరపాటు, కిరోసిన్ ప్రధానమైన విషయం, ఎక్కడకు వెళ్లినా కిరోసిన్‌విషయం చెబు తున్నారు. మూడు నెలల్రకితం call attention notice పంపాను. మాకు వచ్చిన జవాబు అన్నిచోట్ల కిరోసిన్ కావలసినంత దొరుకు తోందని ఈరోజున electricity cut తో బాటు ఇంజన్లకు కావలసిన డీసెల్ ఆయిలు, కిరసనాయిలు విపరీతమైన ధరలకు అమ్ముడు పోతున్నాయి, I.C.A. కంపెనీలో విపరీతమైన ధరలకు అమ్ముడు పోతున్నాయి. బావులక్రింద సేద్యం ఉంటే ఇంజన్లు పనిచేయకుండా నిలిచిపోతున్నాయి. వ్యవసాయాభివృద్ధి కావడం లేదు. దేశంలో కిరసనాయిలు, డీసెలు ఆయిలు కావలసినంత ఉన్నది. అయితే ఇంజన్లకు కావాలంటే మాత్రం దొరకదు. రెండు కోట్లు రూపాయిలు అదనంగా వ్యవసాయానికి కెటాయించామని సంతోష పడితే లాభంలేదు. ఉత్పత్తికి అవసరమైన కిరసలానాయిలు రైతుకు ఇవ్వకపోతే ఉత్పత్తి అసాధ్యం, అనంతపురం జిల్లా కలెక్టరు చెప్పాడు—కిరసనాయిలు సంగతి మాకు అందుబాటులోలేదు; మేము కేంద్రప్రభుత్వానికి వ్రాసాము; వాళ్ళు సహకరిస్తేనేకాని మేము ఏమీ చేయలేము అని, ఉత్పత్తి కావాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంకాని అగ్రికల్చరు మినిస్టరుకాని ఇంజన్లు ఉన్న రైతులకు వారికి కావలసిన ఆయిలు అందుబాటులో ఇప్పించడానికి ఏమీ చర్య తీసుకోకపోతే బావులపై ఆధారపడే ప్రాంతాలలో తీవ్రమైన కష్టం ఏర్పడుతుంది. ఈరోజున సీసామానె రూపాయి, రూపాయి పావలాకు కొంటున్నారు, గ్రామీణ ప్రాంతానికి పోతే ఎక్కడా light లేదు; చీకటి. ఇటువంటి దుస్థితిని తొలగించడానికి మంత్రివర్గం ప్రయత్నం చేయాలి. నబ్బిడి wells గురించి చెబుతున్నారు ఈరోజు చాలా వాటికి తక్కువగా ఇస్తున్నారు. మద్రాసు రాష్ట్రంలో ఒక సంవత్సరంలో ఒక జిల్లాకు

10 వేల బావులు త్రవ్వడానికి ఉత్తరువులు ఇచ్చారు. ఇక్కడ రెండు దొంతరలలో సబ్సిడి బావులు ఇస్తున్నారు. మొదట సమితి; అక్కడ శాంక్షన్ అయిన తరువాత land mortgage banks కు పోవాలి. నిన్న బ్రహ్మానందరెడ్డిగారు కోపపడి ఏమీ జవాబు ఇచ్చేదిలేదు అన్నారు. వాస్తవం చెప్పాలంటే అక్కడ ఇక్కడ డబ్బు ఇచ్చుకోవలసిన పరిస్థితి వస్తోంది, దాని ఫలితం చాలా late అయిపోతుంది, డిపార్టుమెంటులోనే ఇట్లా ఉంటే 1963—64 లో ఇచ్చిన subsidy wells కు second instalment ఈరోజు ఇవ్వడానికి తయారుగాలేరు, బావులు అర్ధంలో తెగి మిగతా అర్ధంలో ముగించడానికి రైతుకు డబ్బులేక ఆగిపోయాయి, చిన్న రైతులకు జాయింట్ పట్టాలున్న రైతులకు ఏమీ రావడంలేదు. Land mortgage banks కు దానిని పంపిన తరువాత మరింత తూకంవేసి బావి త్రవ్వించిన తరువాత భూమి విలువను చూడకుండా బావిలేకుండా భూమి విలువను బేరీజువేసి ఇస్తున్నాడు, దాని ఫలితంగా బీదవారికి land mortgage bank కు పంపిన తరువాత రాకుండ ఉండే అవకాశం ఉంది, జాయింటు పట్టాలవారికి కూడా అవకాశం ఇవ్వాలి, Land mortgage bank వద్ద ఈహాదు పెట్టకుండా జాగ్రత్తగా మంత్రివర్గం చూడాలని కోరుతున్నాను, ఈరోజున అనేక రకాలైన sugar factories ఉన్నాయి. cane ఎంతకు ఇవ్వాలనే దానికి రైతుకు ఒకరేటు ఉన్నది. అధికారంలో ఉన్న పెద్దలు ఎక్కడెక్కడ డైరక్టర్లుగా ఉన్నారో అక్కడ చట్టాన్ని అగౌరవించడం సర్వ సాధారణమైన విషయం గత అసెంబ్లీలో వచ్చింది చెల్లపల్లి రాజాగారి కంపెనీ 33 లక్షల రూపాయిలు రైతులకు ఇవ్వలేదు. ఇటువంటి అనేక irregularities చేస్తూంటే దానిపై చర్యతీసుకోడానికి అక్కడ ఉండే కమీషనరు, లీగల్ డిపార్టుమెంటువారు అందరూ అంగీకరించారు. ఎవరో ఇతరులు దగా, మోసము చేస్తే అన్యాయం అంటాము, చట్టానికి వ్యతిరేకం అంటాము, అధికారంలో ఉన్నవాడు ఇష్టంవచ్చినట్లు చేస్తూంటే ఏమిచర్య తీసుకోకపోతే అధికారం prostitution చేయడం తప్ప మరొకటికాదు. అధికారం prostitute చేసే రాజకీయ విధానం, డెమాక్రసీని prostitute చేసే రాజకీయ విధానం తీవ్రమైన అపాయాన్ని కలుగజేస్తుంది, మేము మెజార్టీలో ఉంటాము కనుక మా క్రింద ఉండే కంపెనీలకు ఇష్టం వచ్చినట్లు రైతులను మోసముచేసినా మాపై చర్య తీసుకోడం ఉండదు అనే నీతి అయితే చాలా అనర్ధానికి దారితీస్తుందని ఈవిధానం కొనసాగితే తీవ్రమైన వ్యతిరేకత వస్తుంది. ఒక్క విషయం చెప్పి ముగిస్తాను, రాయలసీమలో కొరత తీవ్రంగా ఉన్నది. ఎలాంటి పనులు పెట్టలేదు, ఏటా ఏడుస్తున్నా ఒకటిగానే ఉంది, మద్రాసుతో ఒక అలవాటు ఉన్నదట ఎవరైనా చనిపోతే ఇంటివద్ద ఏడ్చేవారు లేక పోతే ప్రత్యేకవారిని engage చేసి ఏడిపిస్తారట.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :—ఆవిధంగా మద్రాసు రాష్ట్రం గురించి చెప్పడం న్యాయంకాదు.

శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డి :—మద్రాసురాష్ట్రం అంతాకాదు, కొంతమందికి అటువంటి అలవాటు ఉన్నది అని, ఈరోజు కరువును గురించి ఏడ్చే పరిస్థితిలేదు, ఏడిస్తే పరిష్కారమయ్యేదికాదు. కరువు వచ్చిందని మూడు, నెలల క్రితం మంత్రులు వరుసగా తిరిగారు, ధాన్యం ఇస్తామని అన్నారు. దురదృష్టవశాత్తు మంత్రులు వచ్చిన తరువాత ధాన్యం కోటా తగ్గించారు. దానివల్ల, పట్టణాలలో

దొరకడం కష్టమైనది, అది మొదట ఫలితం. నిర్ణయానికి సిండికేటును వేశారు, జిల్లా పరిషత్తు చేర్మెన్, కలెక్టరు, మరొకరు మెంబర్లు, ముగ్గురు ఒకేరోజున కలవడానికి వీలుపడడంలేదు, ఒకరోజు కలెక్టరు **tour** కు పోతే మరొకరోజు మరొకరుపోతే—ఈవిధంగా కలవడం జరగడంలేదు, పనులు ప్రారంభించడంలేదు, ఈ దౌర్భాగ్య పరిస్థితి ఇక మీదట ఉండడానికి వీలులేదు. ఇకమీదట బెదిరించి వచ్చినప్పుడల్లా బెదిరించి "కూర్చో, లేకపోతే పోలీసులను పిల్చుకు వస్తాం" అంటే ఆరోజులు పోయాయి. మమ్మల్ని ఏదో తేల్చుకోమంటారా? శాంతంగా ఉండడానికి ప్రయత్నం చేశాము. ప్రభుత్వంపైన విశ్వాసం ఉంచాము గౌరవం ఉంచాము. అయినా వారు మా మెతక తనాన్ని గౌరవాన్ని రాయలసీమ ప్రజానీకం ఇస్తున్న గౌరవాన్ని సద్వినియోగం చేయకుండా దురదృష్టవశాత్తు దుర్వినియోగం చేయడానికి మమ్మల్ని అన్యాయం చేయడానికి కరువు కాటకాలకు గురి అవుతున్నవారిని ఏడ్పించడానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి. ఈరోజు కొన్నివేల సంఖ్య పది ఎకరాలున్నవారు కూడా పశ్చిమ గోదావరి జిల్లాలో చెరుకు కొసే పనికి వలస వెళ్ళుతున్నారంటే ఈ దుస్థితికి ప్రభుత్వమే బాధ్యులు కాబట్టి కాస్త సానుభూతితో ప్రవర్తించమని లేకపోతే రాయలసీమ ప్రజానీకం తప్పని సరిగా ఒకటిరెండు నెలలో చాలా తీవ్రమైన చర్య తీసుకోవలసి ఉంటుందని హెచ్చరిక ఇస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్య వాదాలుచెబుతున్నాను.

శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు) :—అధ్యక్షా, రాష్ట్ర ఆహారసమస్య విషయంలోనూ వ్యవసాయక విషయాలలోనూ అతిక్లిష్ట పరిస్థితులలో పడ్డప్పుడు యిది చాలా బాధ్యత కలిగిన వ్యవహారం అవుతుంది. ఈ బాధ్యతను వహించడం కొరకే శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు బాధ్యత వహించినందుకు చాలా సంతోషం, రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికొరకు సాగిస్తున్న మన కార్యక్రమం అంతా కూడా అనుకున్న ప్రకారం ఫలితాలను సాధించిందాలేదా అన్నది వేరే విషయంకాని ఫలితం ఏమీ సాధించలేదు ఏమీ అభివృద్ధి లేదనేది అర్థంలేని విషయం. పెట్టిన పెట్టుబడికి వచ్చిన ఫలితాలను పోల్చిచూస్తే ఫలితాలు సాధిస్తూనే ఉన్నాము.అయితే పెట్టిన పెట్టుబడి దృష్ట్యా వాల్యూము దృష్ట్యా లాభాలను చూచి చూసుకున్నప్పుడు ఎంతవరకు సాధించాము అనే విషయం అర్థమవుతుంది, అంతేకాకుండా పెట్టిన పెట్టుబడికి ఫలితాలను fix చేసిన టైములో సాధించాలనేది వ్యవసాయంమీద సాధ్యం కాక పోవచ్చు. ఎందుకంటే కొన్ని కొన్ని ప్రాజెక్టులు కొన్ని కార్యక్రమాలు దీర్ఘ కాలంలో ప్రయోజనాలను సాధిస్తాయి. కొన్ని మాత్రం తక్కువ కాలంలో ప్రయోజనాలను సాధిస్తాయి. అందుకని మనం ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఫలితాలను సమీక్షించే టప్పుడు కాలాన్ని పెట్టిన పెట్టుబడి యొక్క దృష్టిలో పెట్టుకోవాలని అభిప్రాయ పడుతున్నాను. వ్యవసాయ ప్రణాళికలను గూర్చి చాలా ప్రత్యేక మైన శ్రద్ధ వహించవలసిన సమయము ఆసన్నమైనది. ధరలు విపరీతంగా పెరగడం వలను తగ్గిపోవడంవల్ల దేశంలో ఉద్యోగస్థులు కూడా స్కేల్సు పెంచమని D.A. పెంచమని ఆందోళన కూడా ఆహార సమస్యవల్ల ఉత్పన్నం అవుతుంది కాబట్టి ఈ సమస్య చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిన ప్రాముఖ్యం చేయాలని కోరుతున్నాము. ముఖ్యంగా ఆహార సమస్య విషయంలో బహుశా ఆంధ్రదేశంలో గోరంతలు కొండంతలుచేస్తున్నామేమో అనిపిస్తున్నది. ఏదో ఒకటి రెండు జిల్లాలలో మినహాయిస్తే మిగిలిన జిల్లాలలో పంట కొంత తక్కువ మేరకు పండినా దానిని సమన్వయం చేసుకున్నట్లయితే పెద్ద బాధపడవలసిన అవసరముంటుందని అభిప్రాయ పడడంలేదు. అయితే దీనిని ఎక్కడ తక్కువ పండింది ఎక్కడ అధికంగా పండింది శాస్త్రీయమైన పద్ధతులలో లెక్కించమని బహుశా జాన్ అన్నా

మాసములలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయి కాబట్టి జూన్ జూలై మాసములలో ఎక్కడ ఒత్తిడి సంభవించనున్నదో అక్కడ ఒత్తిడిని ఎదుర్కొనడానికి ఎక్కడనుంచి stock తీసుకోవలసి వస్తుందో, సరఫరా చేయడానికి transport bottle necks లేకుండా చేసుకొనడానికి స్టోరేజిచేసుకోవడం కొరకు జాగ్రత్త పడితే తప్ప సమస్య నెదుర్కొనడానికి కష్టపడవలసివస్తుందనే దృక్పధంతో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఆహార సమస్యను పరిష్కరించడానికి రెండురకాల ఏజన్సీలున్నట్లు తెలుస్తోంది. Food Corporation దీనివల్ల ప్రయోజనం అర్ధం కావడం లేదు. దీనివల్ల అవసరమైన కాంప్లికేషన్సు వస్తున్నాయని ఆ చరణలో అనుభవించిన పరిస్థితులను బట్టి చెప్పవలసి వస్తున్నది. నెల్లూరులో నాకున్న అనుభవాన్ని బట్టి చెబుతున్నాను. Food Corporation రాకముందు 75 నయాపైసలు కిలోబియ్యం అమ్ముతూవచ్చారు. Food Corporation వచ్చాక 85 నయాపైసలు అయినది. పదినయాపైసల వ్యత్యాసం ఒకరోజులో ఎందుకు కలిగిందని ప్రశ్నించాను. మా జిల్లాలో ఆహారకమిటీని వేశారు కలెక్టరు. అందులో నేను సభ్యుడుగా ఉన్నాను. వారు నాకు చెప్పినప్పుడు Food Corporation యిచ్చేధర, పండించే రైతుకి యిచ్చే ధర 400 రూపాయలు పుట్టికి ఉంది. అదే పుట్టి Food Corporation process చేసి consumerకి 510 రూపాయలకు అమ్ముతున్నారు. 75 నయాపైసల నుంచి 85 నయాపైసలకు పెరగడానికి యిదే కారణమని చెప్పారు. అందువల్ల Food Corporation ఈ ధర నిర్ణయించారు. కాబట్టి ధర పోయినసారి 75 నయాపైసలు అమ్మిన దానిని యిప్పుడు 95 నయాపైసలకు అమ్ముతున్నారు. మా మిత్రుడు అంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అంతా ప్రభుత్వం అమ్మితే సర్వం పరిష్కారం అవుతుందన్నారు అది నేను నమ్మను. ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అమ్ముతున్న ధర చూస్తే 75 నుంచి 85 కు అమ్ముతున్నారు అంతా స్వాధీనం చేసుకుంటే 95 నయాపైసలు అవుతుందేమో అది పరిష్కారం అవుతుందని నాకు నమ్మకం లేదు. మా వ్యాపారస్థులు చాలెంజి చేశారు మాకు వదిలేయండి 75 నయాపైసలు కంటె తక్కువకు అమ్ముతామని చాలెంజి చేస్తే సమాధానం చెప్పలేకుండ పోయినాము. Food కమిటిలో మాట్లాడినప్పుడు చెప్పారు. ఆంధ్ర ప్రభుత్వం మిల్లర్సు దగ్గరనుంచి స్వాదీనం చేసుకునే ధాన్యాన్ని 75 నయాపైసలకు కాకపోయినా 77--78 నయాపైసలకు కిలో అమ్ముతామని చెప్పారు. అది మరి 75 లోపల 78 లోపల కిలో బియ్యం అమ్మించగలిగినప్పుడు మిల్లర్సు దగ్గర తీసుకునే Food Corporation ఎందుకు ఎక్కువ అమ్ముతున్నారో నాకు అర్ధం కావడం లేదు Food Corporation మీద కంట్రోలు ఉండి పండించే రైతుల దగ్గర కొనే రేటుకి అమ్మే రేటుకి వ్యత్యాసం 110 రూపాయలు ఉంది అంటున్నారు ఆ వ్యత్యాసాన్ని తగ్గించ డానికి ఏదైనా వీలుంటే ప్రయత్నం చేయవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. రెండవ విషయం ఆరకంగా తగ్గించలేనప్పుడు Food Corporation secure చేస్తున్న ధాన్యాన్ని ఆధాన్యం యితర రాష్ట్రాలకు ఎట్లాగూ ఎగుమతి చేయాలి కాబట్టి ఎగుమతి చేయడంకొరకు ఆ quota లో secure చేసి ధాన్యాన్ని పంపిస్తూ మన ప్రజలకు మనం distribute చేసే బాధ్యత తీసుకొని మిల్లర్సు నుంచి లెవీ పోయింది కాబట్టి మిల్లర్సు నుంచి స్వాధినం చేసుకున్న ధాన్యం Food Corporation రేటు కంటె తక్కువ రేటుకి అమ్మించడానికి వీలుందేమో ఆలోచించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. తరువాత వివిధరకాల items లో అగ్రికల్చరు అభివృద్ధికి amount చూపించారు. వాటిని ఖర్చుపెట్టేటప్పుడు ఎంతవరకు వినియోగపడు తున్నాయో సక్రమంగా వినియోగ పడుతున్నాయోలేదో ఆలోచించాలని కోరుతున్నాను. ఒకటి

మాత్రం చెప్పారు. 40 లక్షల రూపాయలకు ఈ మధ్య land reclamation బాపతు కొరకు Land Mortgage Banks ద్వారా యివ్వమని చెప్పారు. మార్చిలోపల distribute చేయాలని చెప్పారట. Enquire చేస్తే చాలా lapse అయిపోతుందని చెప్పారు. కారణం ఏమిటని ఆలోచిస్తే అప్లికేషన్సు సమితుల ద్వారా తీసుకోవాలి వారు process చేసి land mortgage banks, local banks కి పంపించడం వారు process చేసి యిక్కడికి పంపించడం వారు సరిచేసిన తరువాత యిచ్చేదీలేనిది క్రింద banks ద్వారా యివ్వవలసివ ఉంటుంది. అయితే ఈ process జరగడం కొరకు దీర్ఘమైన కాలం అవసరమవుతుంది. ఆ కాలంలోపల అనుకున్న ఉద్దేశ్యం ప్రకారం డబ్బు distribute చేయలేక పోతున్నాము. ప్రయోజనం పొందలేక పోతున్నాము. చురుకుగా వ్యవసాయం అభివృద్ధి జరగవలసిన ఈ కాలంలో departmental delays తగ్గించడానికి మార్గం ఏదయినా ఉందేమో ఆలోచించాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద అనేక ప్రాంతాలకు డబ్బుయివ్వడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. డబ్బు నిజంగా process చేసి ఎవరికైతే అవసరమో వారికి చేరుతుందా లేదా అంటే అట్లా చేరకుండా చేయడం కోసం లోకల్‌గా కొంతమంది అనేకరకాలైన fictitious పద్ధతులలో దగాకోరు పద్ధతులలో కాచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఆ రకంగా చేస్తున్నారని తెలుస్తోంది, అటువంటివి జరగకుండా ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఆంధ్ర వ్యవసాయ పద్ధతులలో కార్యక్రమం చేసినట్లయితే విపరీతమైన అభివృద్ధి జరుగుతుందనే అభిప్రాయం ప్రజలలో ఉంది. గవర్నమెంటు పెట్టిన పెట్టుబడితో వచ్చినఅభివృద్ధిని పోల్చిచూస్తే ఆశించినంత పెద్ద అభివృద్ధి కనిపించలేదని అనుమానించడానికి అవకాశం ఉంది. పెట్టుబడి దృష్ట్యా వచ్చినఫలితం దృష్ట్యా ప్రయోజనకరము కాదేమో ఆలోచించవలసి ఉంటుంది. లేక పెట్టిన పెట్టుబడి దేనికైతే ఉద్దేశించబడ్డదో దానికి పెట్టకుండా దలారులు కాజేస్తున్నారనే దానిని కూడా ఆలోచించు కోవలసివ ఉంటుంది. ఈ పద్ధతిలో వ్యవసాయాభివృద్ధి కోసం ప్రయత్నం చేయాలి. గత సంవత్సరం ట్రాక్టర్సు గురించి మనవి చేసుకున్నాము ట్రాక్టర్సు అగ్రికల్చరు అభివృద్ధికి ఉపయోగపడుతున్నాయి. కాని వీటిని జిల్లాలలో తిరగడం కొరకు వీలులేకుండా చేశారు. తాలూకాలో తిరగడానికి వీలులేకుండా చేశారు. లారీల మాదిరి పర్మిట్సు తీసుకోవలసి ఉంటుంది, బ్రేక్సుకి ఆ నెలలో సంవత్సరానికి ఒకసారి పోవలసి ఉంటుంది. ఈ కండిషన్సువల్ల అగ్రికల్చరల్ పర్పసెస్‌కి ట్రాక్టర్సు ఉపయోగ పడడంలేదు. అందుకని ట్రాక్టర్సు ఆక్టు మార్చి కనీసం జిల్లాలోనైనా అగ్రికల్చరల్ పర్పసెస్ కొరకు అగ్రికల్చరు సామాన్లు తీసుకొనడానికి వాటిని transport చేయడానికి వీలుండే పద్ధతులలో nominal fee తో agricultural purposes కి ఉపయోగ పడేటట్లు ట్రాక్టర్సు ఆక్టు సవరించాలని మనవి చేస్తూ, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ టి.వి. యస్. చలపతిరావు :—అధ్యక్షా, ఆహారశాఖామంత్రి సుబ్బారెడ్డిగారు ప్రవేశ పెట్టిన డిమాండును పూర్తిగా బలపరుస్తూ, చాల సమర్ధవంతముగా ఆహారశాఖను నిర్వహిస్తున్నందుకు మంత్రిగారిని హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. రెండవ ప్రపంచ యుద్ధమువాటినుంచి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వము—ఈనాటి జాతీయ ప్రభుత్వాలు వారి దృష్టిని అంతా కేంద్రీకరిస్తున్నది ఒకే ఒక విషయముమీద. అది వ్యవసాయరంగము. అట్టడుగున పడివున్న రైతుకు ఎన్నో రకాల సౌకర్యాలు, సహాయాలుచేసి, తన భూమిలో ఎక్కువ పండించేదానికి వారిదృష్టిని కేంద్రీకరిస్తున్నారు. మొదటి

ప్రణాళికలో మనరాష్ట్రములో 12 కోట్లపైన పెట్టుబడి జరిగింది. 2వ ప్రణాళికలో 19 కోట్లు పైన పెట్టుబడి జరిగింది. 3వ ప్రణాళికలో 25 కోట్లు జరిగింది. ఈఖర్చు సద్వినియోగమ్ము జరుగుతున్నదా లేదా, మిత్రులు చెప్పినట్లు ఎక్కడైన చిల్లులుపడి కొంత దుర్వినియోగము జరుగుతున్నదా అంటే కొంత దుర్వినియోగము జరుగుతోందని, ఇంత భారీ ఎత్తున జరిగే కార్యక్రమములో నూటికి నూరుపాళ్లు సక్రమముగా సద్వినియోగము జరగడానికి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వములోనే అవకాశమ్ము లేదు కనుక ఈనాడు కూడ లేదని ఒప్పుకోవాలి. సుబ్బారెడ్డిగారు ఆహారశాఖను నిర్వహణ ప్రారంభించిన తరువాత నా అభిప్రాయము చెప్పకోతగినంత అభివృద్ధి ఆహార రంగములో ఏర్పడినదని మనవిచేస్తున్నాను. ఎవరి అనుభవాన్నిబట్టి వారి అభిప్రాయాలుంటాయి. తమకు తెలుసు. విజయవాడ ఆహారానికి నడిబొడ్డు. బర్మాలో ప్రతి దొడ్లో మనము కూరగాయలు పండిస్తున్నట్లు వడ్లు పండిస్తారట. అలా విజయవాడ పట్టణము పరిసర ప్రాంతాలలోను అటువంటి పరిస్థితివుంది. దురదృష్ట వశాత్తు ప్రభుత్వము ఇచ్చిన ఉత్తర్వులను అక్కడున్న అధికారులు సరిగా అర్థము చేసుకోలేకనో, ఎందువల్లనో గత డిసెంబరు ఆఖరునుంచి చాల తీవ్రమైన ఆహార కొరతను ఏర్పాటు చేశారు. అక్కడనుంచి టెలిగ్రామ్సు రాగానే మంత్రిగారివద్దకు వెళ్లి విషయము మనవి చేయగానే వెంటనే అక్కడున్న అధికారులకు టెలిఫోను చేయడమే కాకుండా వారు స్వయముగావచ్చి, ఉద్యోగస్థులను పంపించి, అక్కడ ఏర్పడివున్న క్లిష్టపరిస్థితిని అతి త్వరగా నివారణ చేసినందుకు వారికి నా అభివందనలు, ధన్యవాదాలు చెబుతున్నాను. వారు డిసెంబరు 30 వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులు ఈనాటివరకు కాగితమ్ము ఉత్తర్వులుగానే వున్నది. చిల్లర వర్తకులందరికి ఒక్కసారి అక్కడున్న సబ్ కలెక్టరు కోటాలన్ను ఇవ్వడము మానివేశారు. 200 మంది చిల్లర వర్తకులు గగ్గోలు పెట్టారు. వారందరికి గత సంవత్సరములో ఎంతెంత బియ్యము అమ్మినట్లుగా పుస్తకాలు దాఖలా చూపిస్తాయో ఆదామాషాను బట్టి వారికి బియ్యము ఇవ్వవలసినదని మంత్రిగారు ఆనాడు ఆజ్ఞాపించారు. 2 మాసాలు జరిగిపోయింది. ఆ ఉత్తర్వును అకడున్న అధికారులు ఈరోజువరకు అమలు జరపడములేదు. 15 రోజులకు ఒక్కొక్కరికి 32 బస్తాలు ఇస్తున్నారు. ఇదివరకు నెలకు 100 బస్తాలు అమ్మే ఆయనకు బస్తా, 2 బస్తాలు అమ్మిన ఆయనకు అందరికికూడ 15 రోజులకు 32 బస్తాలు ఇస్తున్నారు. వారు staff ని ఎలా నిర్వహించాలి, ఈజాప్యము అక్కడున్న అధికారులు ఎందుకు చేస్తున్నారో మంత్రిగారు వెంటనే శద్ధపూని చూడాలి. Free గా బియ్యము దొరుకుతున్నవి. కరువులేదు అని చెబుతున్నారు. అలాంటప్పుడు వీరందరికి restricted supply ఎందుకు పెట్టాలో ఆలోచించవలసినదిగా మనవిచేస్తున్నాను. అలా చేయనందువల్ల, రాత్రి పట్టపగలు check posts ద్వారా రోజూ 1,000 బస్తాల బియ్యము విజయవాడ పట్టణానికి రవాణా అవుతోంది. ఆరవాణా అయిన బియ్యమ్ము ప్రభుత్వము నిర్ణయించిన కిలో 70 పైసలకు అమ్మితే వారికి ఎక్కడ గిట్టుబాటు అవుతుంది. మంత్రిగారు సకాలములో చేసిన మంచిపని ఫలితాన్ని consumer అనుభవించే స్థితిలో విజయవాడ పట్టణములేదు. ఈ దొంగ రవాణాను అరికట్టాలి. డిసెంబరు నెలలో ఉత్తర్వుచేసి నట్లుగా చిల్లర వర్తకుల వారి purchases పరిశీలించి ఆదామాషానుబట్టి ప్రభుత్వానికి వున్న stocks లో మంచి అమ్మడానికి అవకాశము కల్పిస్తే consumer పరిస్థితి కొంతవరకు మెరుగుఅవడానికి వీలువున్నదని మనవిచేస్తున్నాను. ఆహార సమస్య ఒక జటిల సమస్యగా పరిణమించినది. 1943 లో బెంగాలుతో పోల్చిచూస్తే విషమ పరిస్థితి ఆనాటి కానాటికి అదృష్టవశాత్తు మన ప్రభుత్వాల సత్వర చర్యలవల్ల, ప్లానింగువల్ల తగ్గినా సమస్య పూర్తిగా ఈనాటికీ ఇంకా జటిల సమస్యగానే వున్నదని వేరుగా మనవిచేయనక్కరలేదు.

3 క్రీణాళికల ఫలితంగా మనరాష్ట్రములో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగినదని ప్రభుత్వ అంకెలు చెబుతున్నవి. 1961–62 నాటికి ప్రభుత్వ మిచ్చిన లెక్కల ప్రకారం చూస్తే దాదాపు 6 లక్షల టన్నుల surplus వుంది. ఈ 4 సంవత్సరాలలో కరువు కాటకాలు వచ్చినప్పటికి అనావృష్టి ఏర్పడినప్పటికి ఈ 6 లక్షల టన్నులు తగ్గడానికి అవకాశములేదు కదా! అలాంటప్పుడు లెవీ పద్ధతి ఎందుకు? Procurement ఎందుకు? రేషనింగ్ ఎందుకు? ఎందుకు పెట్టారనే దానికి ఏమి చెబుతున్నారు అంటే ఆహార కొరత ఏర్పడినది వారితోపాట. మనముకూడ త్యాగం చేయాలి అని అంటున్నారు. సంతోషమే కొంతవరకు త్యాగము చేయవచ్చు. అవసరమువచ్చినపుడు త్యాగము చేయవలసినదే. చైనా మనదేశముపైన యుద్ధము ప్రకటించినపుడు, పాకిస్తానుకు, మనకు జరిగిన యుద్ధ సమయములో ప్రజలు ఎవరి witness లేకుండా వారంతట వారు దేశభక్తిని పూరించుకొని త్యాగాలు చేయలేదా. అలాంటి పరిస్థితులలో త్యాగాలు చేయరనే సందేహములేదు ఆహార విషయములో ఈనాడు ప్రభుత్వము అవలంబిస్తున్న విధానము ఎవరికైన తృప్తి కలుగుతున్నదా అనేది ఆలోచించాలి. మొదటివాడు రైతు రైతుకు గిట్టుబాటు ధర కావాలి అంటున్నారు రెండవ వారు మిల్లరు. మూడవవారు retail dealer. 4. consumer ఈరోజునవున్న విధానాన్నిబట్టి చూస్తే ఎవరూకూడ సంతోషిస్తున్నట్లు కన్పించడములేదు. 1962–63,1964 లో రైతుకు గిట్టుబాటుధర లేనందువల్ల రైతు తనదగ్గరవున్న ధాన్యాన్ని ఇవ్వడములేదని చెప్పారు. ప్రభుత్వము ఏధర అయితే నిర్ణయించారో ఆధరకు రైతునుంచి ఇప్పించండి. ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు బియ్యము ఇస్తాము అని మిల్లరు అంటాడు. ఆ పరిస్థితిపోయినది. 1964 లో దేశములో వచ్చిన విషమ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఫుడ్ కార్పొరేషను ఆఫ్ ఇండియాను స్థాపించారు. దాని ఆశయాలు నాదగ్గర లేకపోయి నప్పటికి short title లో "An Act to provide for the establishment of Food Corporation for purpose of trading in food grains" అని ఉంటే ఈరోజున ఫుడ్ కార్పొరేషన్‌యొక్క వ్యవస్థను పరిశీలిస్తే వారు వ్యాపారము చేస్తున్నారా? Are they trading in food grains or are they administrating the food grains అనే సందేహము వస్తున్నది. వారు trading చేస్తున్నట్లులేదు. కొండయ్యగారు చెప్పినట్లు వారు ప్రవేశించినందువల్ల, ఎక్కువ జీతాలు, ఇవన్నీ consumer నెత్తిన పడినందువల్ల కిలో 75 పైసలకు consumer కి అమ్మవలసిన బియ్యము నెల్లూరులో 80 పైసలకు అమ్ముతున్నారు అన్నిచోట్ల అట్లాగె అమ్ముతున్నారు. ఫుడ్ కార్పొరేషను ఏ purpose కోసం పెట్టారో దానిని నెరవేరుస్తున్నట్లు లేదు కనుక దానిని గురించి పరిశీలించవలసినదని మనవిచేస్తున్నాను. అలా లేకపోతే వెంటనే ఫుడ్ కార్పొరేషన్‌ను రద్దుచేయడం దేశానికి చాల క్షేమముచేసినవారు అవుతారు వారు ఏమిచేస్తారు. వారు ఆఫీసులో కూర్చుంటారు. రాష్ట్ర ప్రభుత్వాలు procure చేసి వారికి ఇస్తారు. వారు చేసేపని ఏమివుంది. అందువల్ల ఫుడ్ కార్పొరేషను ఏ trading purpose కోసమని 100 కోట్లు పెట్టుబడిపెట్టి కేంద్ర ప్రభుత్వము నిర్ణయము చేశారో ఆ 100 కోట్లు ఉపయోగించుకొని, harvest season లోనే ధాన్యాన్ని కొని మార్కెట్లను గ్రామాలలోకి పంపినట్లుగా ఏరకొడ ఏర్పాట్లను గ్రామాలలోకి పంపి

రైతుకు గిట్టుబాటుగా నిర్ణయించిన ధర 77 కిలోల బస్తా ధాన్యము రు. 29·25 పైసల రేటుకు వారి ఏజంట్లద్వారా కొనాలి. పంట కాలమువచ్చినప్పుడు రైతులు complaint చేస్తున్నారు. "మేము అమ్మడానికి సిద్ధముగా వున్నాము. మిల్లరువచ్చి కొనడములేదు" లని అంటున్నారు. 100 కోట్లు పెట్టుబడితో ఫుడ్ కార్పోరేషన్‌పెట్టిన తరువాత కూడ రైతు మిల్లరు mercy పైన ఆధారపడవలసిన అవసరము ఏమివుంది? మిల్లరుపైన ఆధారపడివుంటే తనకు అవసరమైనప్పుడు కొంటాడు. రైతు నిల్వ చేయవలసివస్తుంది. నిల్వచేసినపుడు ప్రతినెలకు ప్రతి బస్తాకు తరుగు వస్తుంది. Moisture తగ్గిపోతుంది. దాని ఖరీదుమీద వడ్డీ పడుతుంది. Godown rent ఇవ్వాలి. ఇవన్నీ చూస్తే ప్రభుత్వము harvest season లో నిర్ణయించిన రేటుకు రైతు అమ్మడానికి ఎక్కడా ఆస్కారము లేదు. నిరాకరిస్తారు. లప్పుడు procurement అని, procurement officers బయలుదేరుతారు. ఒక పార్టీవారు ఏమి అంటారు "వ్యాపారస్థుడే దీనికంతా కారణము అతను blackmarket చేస్తున్నాడు. మామీద D.I.R. పెడుతున్నారు. కాని వారిపైన పెట్టడములేదు" అని ఇంతకు ముందు మాట్లాడిన ఆది నారాయణ రెడ్డిగారు చెప్పారు. వర్తకులు ఏమి చెబుతారంటే మేమెంతవారం. రూపాయ అర్ధరూపాయ భాగస్థులమే. రైతు అసలు అమ్మడములేదు. రైతుకు అనేక రకాలైన అప్పులు ఇచ్చి ఎతువులు ఇచ్చి అన్నీ చేస్తున్నది అయినప్పటికి రైతు ప్రభుత్వము నిర్ణయించిన రేటుకు అమ్మడములేదు. మాకు ఆరేటుకు ఇస్తే కంట్రోలు రేటుకు ఇస్తామని వ్యాపారస్తులు అంటారు. అందువల్ల నేను ఇదాక మనవిచేసినట్లు ఫుడ్ కార్పోరేషన్ కేవలం ఒక పరిపాలనా సంస్థగా తయారైనందువల్ల ఈస్థితి వుందని చెబుతున్నాను. లేకపోతే ప్రొక్యూర్‌మెంట్ అనే పరిస్థితి ప్రభుత్వం నిర్ణయించినరేటు రైతుకు గిట్టుబాటు కానప్పుడు రావాలి. కేంద్ర ప్రభుత్వం ఝూ కమీషన్ వేసింది. వారు ఉత్పత్తిదారుకు ఎంత ఖర్చు అవుతున్నది, తగిన గిట్టుబాటు రేట్స్ ఎంత అనే విషయాలను కూలంకషంగా పరిశీలించి రు. 29.28 న. పై. అని ఇచ్చారు. ఇచ్చిన తర్వాత రైతు ఫ్రీగా అమ్ముకోవాలే. గ్రైయిన్ పర్చేజింగ్ ఆఫీసర్, కలెక్టరు సిబ్బందితో సహావెళ్ళి, రైతువద్దకు వెళ్ళి మీ వుర కోస్తాం, మీకు నోటీసు ఇస్తున్నాం అని ఆర్డరు ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? రైతు పండించిన ధాన్యం అంతా తానే తినడు. పాలేర్లకు, కూలివారికి ఖర్చు చేసిన తరువాత కూడా హెచ్చుగా వుంటుంది, అది అమ్ముకోవాలి. వచ్చే సీజన్‌లోగా అమ్ముకోకపోతే లాభం లేదు. అయినా ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు ఎందుకు అమ్మటం లేదో తెలుసుకోవాలి. సకాలంలో పార్టీకాని, ఏజెంట్స్‌కాని లేనందువల్ల నిల్వ చేయటంవల్ల తరుగు, గోడవున్స్ రెంట్స్, వడ్డీ పోతున్నవి. అంతేగాక రైతుకు కావలసిన కన్స్యూమర్ గూడ్స్ కూడా విపరీతమైన ధరలకు కాని దొరకటంలేదు. ఇదీ అక్కడవున్న కాంప్లికేటెడ్ ప్రాబ్లెమ్. రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చినప్పటికి ఎప్పుడు అతను అనుభవించటానికి అవకాశంవుంటుందంటే అతనికి కావలసిన కన్స్యూమర్ గుడ్స్ అందుబాటు ధరకు దొరికేట్లుగా ప్రభుత్వం కంట్రోలు చేయగలిగే స్థితిలోవుంటే రైతుకు తమ పండించిన పంటకు ఎక్కువ ధర వస్తుంది. తనకు కావలసింది తక్కువ ధరకు వస్తుంది కాబట్టి రైతు కొంత కాపిటల్ ఫార్మేషన్ చేసుకోటానికి అవకాశం వుంటుంది. కాని అలా కాకుండా హార్వెస్ట్‌లో కొనేవాడు లేడు. కొనేవాడు లేదని ఇప్పుడే ఆదినారాయణరెడ్డిగారు చెప్పారు. మా జిల్లా పరిస్థితి ఎలా వుంటంటే గవర్నమెంటు నిర్ణయించిన రేటు రు. 29·25 పైసలు. అది 34 రూపాయలకు రైతుల దగ్గర నుండి వెళ్ళింది. పాత అనుభవాలు బట్టి రెండు మూడు

మాసాలు అయ్యేటప్పటికీ మిల్లర్ దగ్గర ప్రొక్యూర్ చేయాలనుకొని వెళ్లినా మేము తాళం వేసుకోవైనా పోతాము కాని సప్లయి చేయలేము అని అంటాడు. ఇంతవరకు రైతుల పరిస్థితి చెప్పాను. మిల్లర్ పరిస్థితి చెబుతాను. గ్రామాలలో లెవి పద్ధతి తీసేసి మిల్లర్ నుండి లెవి పెట్టారు. మిల్లర్ మీరు నిర్ణయించిన ధరకు రైతుల నుండి మాకు ధాన్యం ఇప్పించండి. మీ ప్రొక్యూర్‌మెంట్ రేటును మేము ఇస్తాము. లేకపోతే నేను ఎక్కడనుంచి తెచ్చి ఇవ్వను అని అడుగుతాడు. లీన్ మాసాలు వచ్చేటప్పటికి ఇప్పుడు చేసిన ఏర్పాట్లు తలక్రిందులు అయ్యేసూచనలు కన్పిస్తున్నాయి. కనుక సమర్థులైన ఆహార శాఖామంత్రిగారు పరిస్థితులను చక్కగా అవగాహన చేసుకొని ప్రొక్యూర్‌మెంట్ అనే విధానానికే స్వస్తి చెప్పాలి. స్వస్తి చెపితే అరాచకం రాదాఅని అడగవచ్చు. అరాచకం రాదని నేను అభిప్రాయపడుతున్నాను. 1954వ సంవత్సరంలో నేను ఆహారశాఖామాత్యులను అడిగిన ఒక ప్రశ్నకు వారు సమాధానం ఇస్తూ మన రాష్ట్రంలో 20 జిల్లాలలోనూ 9 జిల్లాలు—ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా, నెల్లూరు, గుంటూరు, శ్రీకాకుళం, నిజామాబాద్, మెహబూబ్‌నగర్, నల్గొండ—ఇవి సర్‌ప్లస్ జిల్లాలని, 7 జిల్లాలు—విశాఖపట్టణం, అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, హైదరాబాదు, ఆదిలాబాదు—ఇవి డెఫిసిట్ జిల్లాలని, నాలుగు జిల్లాలు—కరీంనగర్, ఖమ్మం, వరంగలు, మెదక్—ఇవి సెల్ఫ్ సఫిషియంట్ జిల్లాలని చెప్పారు. సెల్ఫ్ సఫిషియంట్ జిల్లాల గురించి మనం బాధ పడవలసిన అవసరం లేదు. మనకున్న సమస్య 7 డెఫిసిట్ జిల్లాల గురించి. మనకున్న 9 సర్‌ప్లస్ జిల్లాల నుండి ఈ 7 జిల్లాలకు సప్లయి చేసిన తరువాత ఆనాటి పొజిషన్ 6 లక్షల 53 వేల టన్నులు నిల్వవుందని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. పోనీ ఈనాడు అనావృష్టివల్ల లక్షా, రెండు లక్షలు తగ్గిందని అనుకొన్నా రేషనింగ్ ఎందుకు? పోనీ సెల్ఫ్ సఫిషియంట్ అనుకొన్నా మరి కేరళకు ఎట్లా పంపుతున్నారు? కేంద్రంవారు ఆదేశిస్తే మహారాష్ట్రకు ఎలా పంపుతున్నారు? మైసూరు పంపుతామని ఎట్లాచెప్పగలుగుతున్నారు? కాబట్టి దేర్‌మస్ట్ బి సమ్ సీక్రెట్. దానికి మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. అనావృష్టి వచ్చిన తరువాత మన ఉత్పత్తి ఎంత? ఆ ఉత్పత్తిలో మనకు సర్‌ప్లస్ వున్నదా లేదా? ఒకవేళ సర్‌ప్లస్ వున్నట్లయితే గవర్నమెంటు క్రింద వున్న సిబ్బంది నంతా బోర్డర్స్‌ను ప్రొటెక్ట్ చేయమనండి. వేఘా బోర్డర్‌లో సిపాయిలను పెట్టి డిఫెన్స్ కాపాడారో అలాగే మన రాష్ట్ర బోర్డర్స్‌లో—అటు నెల్లూరు జిల్లానుండి, చిత్తూరు జిల్లా నుండి మద్రాసుకు పోకుండా, అనంతపురం నుండి బెంగుళూరుకు పోకుండా, మెదక్ ప్రాంతం నుండి మహారాష్ట్రకు పోకుండా ప్రభుత్వం వద్దవున్న సిబ్బంది చేత పదిలం చేయించి రాష్ట్రంలో ఫ్రీట్రేడ్ చేసినా, రాష్ట్రంలో వున్న జోన్స్ తీసేసినా రాష్ట్ర ప్రజలు కొంత వరకు సుఖపడటానికి అవకాశం వుంటుంది. అరాచక పరిస్థితులు లేకుండా వుండటానికి అవకాశం వుంటుంది. ఇప్పుడు రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చామని చెప్పాము. 64 డిసెంబర్‌లో వారికి ఇచ్చింది రు. 28.50 పైసలు. అక్టోబరులో 29.25 పైసలు. పైసల్లో తేడావుంటే మంత్రిగారు కరెక్ట్ చేయవచ్చు. రైతులకు 75 పైసల కంటె ఎక్కువ రావటంలేదు. మిల్లర్‌కు ఇదివరకు ఇచ్చిన ధర 63 రూపాయలు; ఇంక్లూడింగ్ సేల్స్‌టాక్స్, గన్నీబ్యాగ్ ఖరీదు. ఇప్పుడు ఇచ్చింది ఎక్స్‌క్లూడింగ్ సేల్స్‌టాక్స్, అండ్ గన్నీబ్యాగ్స్ ప్రైయిస్ రు. 63.45 పైసలు. ఇందువల్ల మిల్లరుకు ఎక్కువ అవకాశాలు వుంటాయని కన్పిస్తోంది. మొన్న విజయవాడలో మిల్లర్స్ ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి పెద్ద గోల చేశారు ఫుడ్ కార్పొరేషన్ మాకు అమ్మకం పన్ను ఇవ్వటంలేదు, ప్రభుత్వం మాకు ఎలా చేసింది ఇస్తాకు [illegible], రూపాయిన్నర సేల్స్‌టెక్స్ కడుతున్నాము. ఫుడ్ కార్పొరేషన్ వాళ్లు [illegible]

యువర్ పర్చేజర్. నేను నీ దగ్గర కొనలేదు, నాకు నీ దగ్గరినుండి గవర్నమెంటు కోటా ఎలాట్ చేసింది ప్రొక్యూర్ చేసి ఇస్తున్నారు, నాకు సేల్స్‌టాక్స్ ఇవ్వవలసిన అవసరం లేదని అతడు ఇవ్వటంలేదు డిపార్టుమెంటువారు మిల్లర్స్‌కు పెనాల్టీలు వేస్తామని, నోటీసులు ఇస్తామని అంటున్నారు. మిల్లర్ గోల ఇలావుంది. రైతుల గోల ముందే మనవి చేశాను. ఇక కన్స్యూమర్స్ గోల మనవి చేస్తాను 1961 జనవరిలో కిలో ఖరీదు 55 పైసలు. ఈ రోజు 69 కి వెళ్ళింది. ఇంకా రెండు మూడు రోజుల్లో 70 పైసలు అవుతుంది. వారి జిల్లాలో 80 వుందని కొండయ్యగారు చెబుతున్నారు. మా ప్రక్క గుంటూరులో బస్తా 120 రూపాయలువుంది. కన్స్యూమర్‌కు రిలీఫ్‌లేదు. ప్రభుత్వం రోజు రోజుకు విమర్శకు గురి అవుతున్నది. రేపు జూన్‌కు 5 లక్షల ఎకరాలలో అధికోత్పత్తి వస్తుంది, ఇంకా రిలీఫ్ వస్తుంది. రాష్ట్రం అంతా ఒకే జోన్ చేయండి. అవసరమైతే రిట్రెంచ్‌మెంట్ తీసేసి బోర్డర్స్‌లో లారీల ద్వారా పోకుండా కాపలా పెట్టండి. డెఫిసిట్ జిల్లాలను, సెల్ఫ్ సఫిషియంట్ జిల్లాలను అన్నిటిని కలిపి ఒక జోన్ చేస్తే ఈ పరిస్థితి బాగు పడుతుంది. ఫుడ్ కార్పొరేషన్ పెత్తందార్లకు మల్లే ఆఫీసులో కూర్చోకుండా వ్యాపార సంస్థలుగా గ్రామాలలోకి వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం, మార్కెటు రేటు ప్రకారం రైతుల వద్ద కొని, మిల్లింగ్ చేయించి రిటైలర్స్ ద్వారా కన్స్యూమర్‌కు అందేటట్లు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రాజగోపాల నాయుడు:—అధ్యక్షా, డాక్టర్ చలపతిరావుగారు చెప్పిన వాదాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. వారు మాతో ఒటు చేయాలని కూడా వారిని కోరుతున్నాను. వ్యవసాయ డిమాండును వ్యవసాయ, నీటి పారుదల శాఖా మంత్రిగారు సమర్పించారు. ఎ. సి. సుబ్బారెడ్డిగారు వ్యవసాయ మంత్రిగా వుండాలని నా అభిప్రాయం. ఆహార మంత్రిత్వశాఖ ఎవరిమీదనైనా పెడితే మంచిదని నా అభిప్రాయం ఆయన దృషి అంతా పంపకంతోనే సరిపోతున్నది. మనది సర్ప్లస్ స్టేటు. చలపతి రావుగారు చెప్పినట్లు మన రాష్ట్రంలో కంట్రోలు తీసేస్తె ఇతర రాష్ట్రాలకు ధాన్యం కావాలనుకొంటే ప్రభుత్వ ఏజన్సీ ద్వారా, లేదా ఫుడ్ కార్పొరేషన్ ద్వారా చేయిస్తే సరిపోతుంది; ఈ రేషనింగ్ తప్పిపోతుంది. అంతేగాకుండా ఈ మధ్య 10 పర్శంటు కట్ అని చెప్పారు. ఆ విధంగా మిగిలిన డబ్బు రేషనింగ్‌లో పెట్టిన ఉద్యోగులకే ఖర్చు అవుతుంది. అది తీసేస్తే ఆ డబ్బు కూడా మిగులు తుంది కనుక వెంటనే ఈ రాష్ట్రంలో కంట్రోలు తీసివేయాలని ఎ. సి. సుబ్బారెడ్డి గార్కి మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేస్తే రైతు కుటుంబంలో వారు పుట్టిన ప్రతిష్ఠ వారికి దక్కుతుంది, లేకపోతే మంత్రిగా వుండటానికి ఆ విధానం అనుసరించాల్సి వచ్చిందనే స్థితిలో వారు పడతారని చెబుతున్నాను. ఏనాడైతే వారు ఈ పంపకం విషయం వదిలేస్తారో అప్పుడే వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటం ఎలాగా అని ఆలోచించే పరిస్థితి వస్తుంది. పంపకం కంటె వ్యవసాయాభివృద్ధి చాలా అవసరం. వ్యవసాయాభివృద్ధి జరిగినప్పుడు మన రాష్ట్రానికే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా సప్లయి చేయటానికి వీలుంటుంది. కనుక మంత్రిగారు ఆ విషయంతో శ్రద్ధ తీసుకోవాలని కోరు తున్నాను. ఫుడ్ మినిస్ట్రీని, కంట్రోల్స్‌ను తీసివేయటానికి ఒప్పుకోకపోతే డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఫుడ్ అనే సెక్షన్ అయినా పోర్టుఫోలియో నుండి వదిలేసి వ్యవసాయాభివృద్ధికే ఆయన దృష్టి అంతా కేంద్రీకరించాలని నేను కోరుతున్నాను.

రైతులకు కనీస ధరలు తీసుకొని రావడానికి అగ్రికల్చరల్ మంత్రిగారు పూనుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అంటున్నారు. ఆలోచించడంకాదు, కేంద్ర ప్రభుత్వంతో fight

చేసి ఈ కనీస ధరలు తీసుకొని రావాలి. ఇది అంతా విఘ్నేశ్వరుని పెండ్లిలా ఉంది. ఇందులో ఎంత మాత్రం జాప్యం పనికిరాదు.

ఇక పంటల బీమా విషయం. ఇది బలరామిరెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పటినుంచి వస్తున్నది. ఈ విషయం గురించి A.C. సుబ్బారెడ్డిగారు చెబుతారని ఆశించాను. కాని ఏమీ చెప్పలేదు. అసలు ఇప్పుడు ఆ భీమా విషయం ఆలోచించడంలేదా? ఎందువల్ల ఆలోచించడంలేదు? రాయలసీమలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నిన్ననే మా అమ్మగారు ఉత్తరం వ్రాశారు. బావిలో నీళ్ళు ఎండి పోతున్నవి. పొలాలకు నీరులేదని, అందులో వ్రాశారు; పంటల భీమా ఉన్నట్లయితే సామాన్య రైతు నష్టపడకుండా ఉంటాడు అసలు ఈ ప్రభుత్వానికి సామాన్య రైతుల విషయంలో చీమకుట్టినట్లే లేదు. రైతులు ధైర్యంగా ముందుకు వస్తున్నప్పటికి, ప్రభుత్వం రావడంలేదు. It is a failure of the Government not on the part of peasants. ఒకే రకమైన soil. ఒకేరకమైన irrigation facilities ఉన్నప్పటికి కొన్ని జిల్లాలలో వచ్చిన పంట రాలుబడి, కొన్ని జిల్లాలలో రావడంలేదు. తెలంగాణా జిల్లాలలో చూడండి; ఆంధ్రప్రాంతంలో ఉన్నట్లే soil, ఇరిగేషన్ సౌకర్యాలు ఉన్నప్పటికి పంటలు ఆమేరకు పండడంలేదు. కండిషన్సులో తేడా లేకపోయినప్పటికి పంటలు సరిగా పండడంలేదు. బ్యూరో ఆఫ్ స్టేటస్‌టిక్సు వారి లెక్కల ప్రకారం తెలంగాణాలో, ఆంధ్రాకంటే మూడింట ఒకవంతు పంట తక్కువ పండుతోంది. తెలంగాణాలో కూడ ఎక్కువగా అభివృద్ధి చేయడానికి వీలుంది. డబ్బు ఖర్చు పెడుతున్నారు. కాని సద్వినియోగం కావడంలేదు. నదులులేనిచోట్ల బావుల వ్యవసాయం గిట్టుబాటుగానే ఉంటోంది. ఆంధ్రలో 3 లక్షల 70 వేల బావులు ఉంటే ఒక్క చిత్తూరు జిల్లాలోనే 90 వేలు ఉన్నాయి. రాయలసీమలో లక్ష బావులు ఉన్నాయి. బావులు ఎండిపోతే ఏమిచేయాలనే ప్రశ్న వస్తోంది. underground water ను మనం tap చేయాలి. ఈ వేదికనుంచే అనేకసార్లు ఈ మాటను మేము చెప్పాము. తెలంగాణాలో 800 అడుగుల త్రవ్వినా రాదు అన్నారు. నదులు ఉన్నాయి. నదులు ఉన్నచోట 70,80 అడుగులలో నీరు ఉండడం చూస్తున్నాము. చిత్తూరు జిల్లాలో 70,80 అడుగులలో నీరు వస్తున్నది. ఆవిధంగా underground water ను పైకి తీయకుండా రైతుకు ఏమిచేసినా లాభంలేదు. బోరింగు చేయడానికి ఫారిన్ ఎక్ఛేంజి లేదంటున్నారు. లగ్జరీ గూడ్సు దిగుమతి చేసుకోవడానికి ఫారిన్ ఎక్ఛేంజి ఎక్కడనుంచి వస్తున్నది? పదివేల రూపాయలతో ఒక బోరింగుపెట్టు వస్తుంది. అలాంటి పెట్లను ప్రభుత్వం ఎందుకు తెప్పించడంలేదు. రాయలసీమలోనే కాకుండ, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి బోరింగుపెట్లు పెడితే, ఐదు సంవత్సరాలలో కనీసం కొన్ని లక్షల ఎకరాల భూములలో వ్యవసాయాన్ని పెంచవచ్చు అని మంత్రిగారి దృష్టికితెస్తూ, అందుకు ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజక్టులను కడుతున్నారు. కాని soil experts ను మారు consult చేయడంలేదు. తెలంగాణాలో దిండి ప్రాజక్టు ఉంది. ఆ ప్రాజక్టు కట్టిన తరువాత అక్కడ ఉన్న wet cultivation failure. అయిపోయింది. అలాగే dry కూడ దెబ్బతినిపోయింది. నాగార్జునసాగర్‌క్రింద ఏ భూమికి నీరు యిస్తే పంట అభివృద్ధి అవుతుందో ఇంతవరకు soil survey చేయ లేదు. అలా చేయడం మంచిది. అల్కలైన్ సాయిల్సు, సెలైన్ సాయిల్సు ఉన్నవి. దీని గురించి తెల్సుకోవాలి.

ఇక రసాయనిక ఎరువులు ఇవి సరిగా, సకాలంలో ఇస్తే పంట లభివృద్ధి ఉంటుంది. "రైతులకు ఎరువులు ఇస్తున్నారు. మాకేమి ఇస్తున్నారు" అని మిల్లర్లు అడిగినట్లు చలపతిరావు గారు చెప్పారు. నేను వారిని విమర్శించడంలేదు. కాని మనకు ఇచ్చే ఎరువులు ఏపాటివో తెలుసుకోండి. అమెరికాలో 276 పౌనులు ఇస్తున్నారు. రష్యాలో 275 పౌనులు ఇస్తున్నారు. కాని మనదేశంలో ఎంత ఇస్తున్నారు? శ్రీ పండిత పంతుగారి కుమారుడు యం.పి. ఆయన విదేశాలకు వెళ్లి వ్యవసాయ పరిస్థితులు తెలుసుకొని ఒక పుస్తకం వ్రాశారు. మన దేశంలో ఒక ఎకరానికి ఒక పౌను ఇస్తున్నారు. దీనిని ఎంతో అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. మన ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఎరువులు ఆపాటిలో ఉన్నవని మనవి చేస్తున్నాను. దీని గురించి మంత్రిగారు శ్రద్ధ వహించి, కేంద్రంనుంచి ఎక్కువ మొత్తంలో ఎరువులు వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను. మనరాష్ట్రంనుంచి, ఇతర రాష్ట్రాలకు ధాన్యం పంపించాలి అనుకొన్నప్పుడు, కేంద్రంతో గట్టిగా, ఈవిషయంలో పట్టుబట్టాలి. తప్పని సరిగా కేంద్రప్రభుత్వం ఎక్కువగా ఎరువులు సప్లయి చేయడానికి పూనుకోవాలి: అలాగే ఎరువుల ఉత్పత్తికి కూడ ప్రాధాన్యం ఇవ్వాలి.

కృష్ణానదిమీద ఆనకట్ట కాటన్‌గారు కట్టారు. చాలా సంవత్సరాలు అయింది. కాల్వలలో మురుగు పేరుకు పోతోంది. ఆమురుగు కాలువలను సరిగా చేసినట్లయితే, ఇంకా ఎక్కువపంట పండుతుంది. ఈసంవత్సరం వర్షాలు లేకపోవడంవల్లనే కృష్ణా ఆనకట్టక్రింద ఎక్కువపంట పండింది. వర్షాలు ఉంటే మురుగుకాల్వలతో, పొలాలు నిండి పంటలు నాశనం అయిపోయి ఉండేది. ఈమాట ఆజిల్లాలో రైతాంగం అటున్నమాట. మిశ్రిత కమిటీవారు ఏదో చెప్పారు, చేస్తాం అంటున్నారు. ముందు మురుగు కాల్వలను బాగుచేయండి. రైతులకు సదుపాయాలు కల్పించి, పన్నులు వేయండి వ్యవసాయాన్ని ఒక బెనిఫిషరీ ఇండస్ట్రీగా తయారు చేయండి. ఈనాడు వ్యవసాయం రైతు బ్రతకడానికే అవకాశంగా ఉంది కాని, ఒక బెనిఫిషరీ ఇండస్ట్రీగాలేదు. ఇలాగే subsistance industry గావున్నదేగాని, beneficial industry గా ఇంతవరకు లేకుండా పోవడం చాలా విచారకరంగావుంది. subsistance industry గాకాకుండా దానిని profitable Industry గా తీసుకుంటే అభివృద్ధి అవుతుందని మనవి చేస్తున్నాను.

తెగుళ్ళ నివారణ గురించి చెబుతాను. దానికి 60 లక్షలు వుందని, దానిమీద పరిశోధనలు జరుగుతున్నాయని అంటున్నారు. మంత్రిగారిని ఒక straight question అడుగుతున్నాను. stem bore వుంది. దానివల్ల తెల్లవెన్ను పడుతున్నది. దానిని నివారణమందు ఎందుకు కనిపెట్టలేకపోయారు. ఇన్ని రూపాయలు ఖర్చు పెట్టినా మనకు మందు లేకపోయింది. అట్లాగే blaster వుంది. అది చిత్తూరు, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలోవుంది దీనివల్ల మడవిరువురోగం వస్తుంది. December నెలలో వచ్చిన పంటకు అది వస్తుంది. చిత్తూరు జిల్లాలో సుమారు వరాటికి 70 వంతుల పంట ఈరకంగా పాడై పోయింది. దీని గురించి 10 సంవత్సరాలనుంచి చెబుతున్నాను. ఈ బ్లాస్టురోగం నివారణకు ప్రభుత్వం చర్య తీసుకోకపోతే అసలు పంట ఉత్పత్తికి నష్టం వస్తుంది. ఈ తెగులువల్ల సుమారు నూటికి 50 వంతులుపంట పోతున్నప్పుడు దానిని protect చేస్తే ఎక్కువపంట వస్తుంది. దీని గురించి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. దానితోపాటు మెట్టప్రాంతాల్లో వ్యవసాయం చేయాలంటే చాలా ఇబ్బందిగావుంది. మైసూరు నుంచి వత్తేతుగాయ (చెట్లు) తుంగభద్రాలకు

వచ్చింది. పుంగనూరునుంచి చిత్తూరుకు వచ్చింది చిత్తూరు నుంచి నెల్లూరుకు పోతున్నది. పేట దానిని Bapatla వ్యవసాయ కళాశాలకు పంపినాము. అక్కడ పరిశోధనలు జరుపుతున్నారు. చివరకు దానిని పెరికివేస్తే నే తప్ప లాభంలేదని సమాధానం చెబుతున్నారు. దీనిని తీసివేస్తే, సరిపోతుందని సలహా ఇచ్చే వ్యవసాయ department ఎందుకో నాకు అర్థం కాదు. ఒకపూట వస్తువుంటే ఆహార సమస్య పరిష్కారం అవుతుందని మనకేంద్ర ప్రభుత్వం చెప్పినట్లుగా వుంది ఇది ఈపల్లెరుగాయను తీసివేస్తే solve అవుతుందని చెప్పడం.

అధ్యక్షా! రైతులకు వ్యవసాయ పనిముట్లు ఈపేరుతో corporation పెట్ట మంటు న్నారు చిన్న చిన్న కమటాలు వున్నాయి. వాటికి కావలసిన పనిముట్లు కావాలి. Japan అ ప్రదర్శనలో పెడుతున్నాము అంటున్నారు. లాంటి వాటిని దిగుమతి చేసి, తమరువెంటనే supply చేయాలని కోరుతున్నాను. ఒకటి మాత్రం clarify చెయాలని కోరుతున్నాను. Levy తీసిన తరువాత requisition order వున్నదా? ఎందువల్ల వున్నది? ఆ విధంగా వుండడం, మీర చెప్పిన విధానానికి వ్యతిరేకం అవునాకాదా? వ్యక్తుల నుంచి procure చేయమని చెప్పారా లేదా? ఆ విధంగా Assembly లో statement చేసారు. ఈ requisition order వున్నంత వరకు వ్యక్తులనుంచి procure చేయడం అవునాకాదా తెల్పి చెప్పాలని నేను అడుగు తున్నాను.

అధ్యక్షా, బెల్లం ధరలు పడిపోయినాయి. ఆనాడు మేము అడిగితే బెల్లం ధరలు తగ్గితే తప్పని సరిగా దాన్ని protect చేస్తామని చెప్పారు కాని ఈనాడు ఏమీ చేయడం లేదు. ఒకటిచేసి వుండ వలసింది. Commodities Export Committee ని Central Government పెట్టింది దానిలో include చేసిన వస్తువుల్లో బెల్లం లేదు. ఎందువల్ల అట్లాచేసారు. ఈ రాష్ట్రంలో 3,4 జిల్లాల్లో బెల్లం మీద బ్రతుకుతున్నటువంటి రైతులు చాలామంది వున్నారు. ముఖ్యంగా అనంతపురం, మెదక్ జిల్లాల్లో factories లేవు. అనకాపల్లి ప్రాంతంలో factories వున్నాయి. కాని చెరుకు విస్తారంగా వుండడంవల్ల మొత్తం తీసుకోవడానికి వీలులేకుండా వుంది. రైతులు బెల్లం మీద ఆధార పడవలసి వస్తున్నది. కనుక ఈ బెల్లం ధరలు హెచ్చు చేస్తారా లేదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ వి. రామారావు (చేవెళ్ల):—అధ్యక్షా! పూజ్యులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును బలపరుస్తున్నాను. ఇప్పుడు దేశంలో, మన రాష్ట్రంలో ఆహార సమస్య ఒక గొప్ప సమస్యగా తయారైంది. మన రాష్ట్రానికి అన్నపూర్ణ అనే పేరువున్న సంగతి మాకు తెలుసు. ఆ అన్న పూర్ణ, సున్నపూర్ణగా మారిందని బ్రహ్మానందరెడ్డిగారు రెండునెలల క్రిందట అనంతపురం జిల్లాలో ఒక function లో అన్నారు. నిజంగా మన రాష్ట్రంలో agriculture development కొరకు మన ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోటాన కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నది. నిజంగా ప్రభుత్వం ఒక విశాల భావంతో, విశాల దృష్టితో గొప్పగొప్ప ప్రాజెక్టులు, నాగార్జునసాగర్, పోచంపాడు, తుంగభద్ర లాంటి ప్రాజెక్టుల కొరకు వందల కోట్లు రూపాయలు ఖర్చు పెట్టుతున్నది. ఇంత డబ్బు ఖర్చు పెట్టి లక్షల ఎకరాల భూమిని మంచిపొలంగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నది కాని results మాత్రం వెంటనే రావడంలేదు. కారణం మనకు తెలుసు. కొన్ని సంవత్సరాల తరవాతగాని రావు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయి, ప్రాజెక్టుల క్రిందవుండే భూమి పొలంగా మారడానికి

15–20 సంవత్సరాలు పడుతుంది ఈ ప్రాజెక్టుల క్రింద వున్న భూమిలో 3 వంతులు బీద ప్రజానీకం వున్న గ్రామాలలోవుంది. ఈ భూములకు ప్రభుత్వం neglect చేస్తున్నదని భావిస్తున్నాను ఎందుకంటే ఈ నాడు ప్రభుత్వం యిచ్చినటువంటి లక్షల ఎకరాలు ప్రజల చేతులలో వున్నాయి. అయితే వారు ఆ భూములను అధమాధమస్థితిలో పెట్టారు వారికి ఆర్థిక సహాయం లేక పోవడం వల్ల ప్రభుత్వంలో ఒకలోపం జరుగుతున్నది. కొటాన కోట్లు ఖర్చు పెట్టినా ఈ ధనం అంతా కూడా బీద ప్రజానీకానికి చెందుతున్నదా అని ఆలోచిస్తే కలిగినయ్యా కలిగినయ్యకే పెట్టెను. లేనయ్యా కలిగినయ్యకే పెట్టెను అన్నవిధంగా కనపడుతున్నది. ఈ సందర్భంలో Government of India best brains లో ఒక కమిటీని వేస్తే ఈ విషయం తేటగా తేలిపోయింది. మన ముఖ్యమంత్రిగారు, బ్రహ్మానందరెడ్డిగారు కూడా అనేక సార్లు చెప్పారు—proper distribution of budget లేదని శలవిచ్చారు. మనం అంతా సగర్వంగా ఏదో రామరాజ్యం అని, గాంధి రాజ్యం అని, పంచాయితీ రాజ్యం గ్రామ రాజ్యంగా మారిందని అంటున్నాము. రామరాజ్యం మనదేగాని ఫలితం మనకేది—గాంధిరాజ్యం మనదేగాని ఫలితం మనకేది—గ్రామరాజ్యం మనదేగాని, ఫలితం మనకేది అన్నట్లుగావుంది. ఫలితం మనకు కనిపించడంలేదు. మీరు వ్యవసాయ అభివృద్ధికి యిచ్చేటటువంటి కోట్ల రూపాయల ఎవరికి పోతున్నాయి? బీదవారికి పోతున్నయా? లక్షల ఎకరాల భూములు బీదవారి చేతులలో వున్నాయి. ప్రభుత్వం యిచ్చే loans సక్రమంగా వీరికి పోతే ఈ భూములు మంచి పొలాలుగా మారడానికి మార్గం వుంటుంది.

[*Srimathi Kumudini Devi in the Chair.*]

కాబట్టి నేను ప్రభుత్వానికి మనవి చేసేది ఏమిటంటే బడ్జెటులో వ్యవసాయానికి కేటాయించిన మొత్తాలను సరైన మార్గంలో ఖర్చు పెట్టాలి. ఇప్పుడు కరువు రాగానే fair price shops అన్నారు. ధాన్యం అంతా కంట్రోలు క్రిందకు తెచ్చినారు. ఈ fair price shops అన్నీ Businessmen కు యిచ్చినారు. ధనవంతులకు యిచ్చినారు. కాని దుకాణాలు చక్కగా నడిపేవారికి యిచ్చినారా అంటే యివ్వలేదు. దాంట్లో కరప్షన్ (corruption) నడిచింది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియక పోలేదు. ఇదంతా ప్రజలకు నష్టకరం అని ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను. ఆ షాపులు అన్నీకూడా co-operative societiesకు యివ్వాలి. అలా చేస్తె పదిమంది బాగుపడే దానికి అవకాశం వుంటుంది. కనుక ఈ విషయమై ప్రభుత్వంలో ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

పాలస్కీము వుంది. ఆ పాలస్కీముల ద్వారా జంటనగరాలలో వుండే 16,18 లక్షల ప్రజలకు పాలు బెజవాడనుండి రావడం ఏమిటి? ఈ హైద్రాబాదు జిల్లాలో వేల కిలోల పాలు వున్నప్పటికీ, ఆ పాలు తీసుకోకుండా ఎక్కడో 200 మైళ్ల దూరంలో వుండే బెజవాడనుండి రావాలి, యిక్కడి ప్రజలు త్రాగాలి. ఇక్కడ షాబాదు రోడ్డు, చేవెళ్లరోడ్డు, శంకరపల్లి రోడ్డు—ఈ మూడు రోడ్ల నుండి మాత్రమే పాలు సప్లయి నడుస్తున్నది. తక్కిన రోడ్లనుండి—కుకట్‌పల్లి రోడ్డునుండిగాని, మేడ్చెర్ల రోడ్డునుండిగాని, సోమర్‌పేట్ రోడ్డునుండిగాని, ఇబ్రాహిం పట్నం రోడ్డునుండిగాని—ఇంకా అనేకమైన రోడ్లు వున్నాయి— ఆ రోడ్లనుండి కూడా గవర్నమెంటు, అక్కడ సొసైటీలు నెలకొల్పి పాలు తీసుకు వచ్చినట్లయితే బెజవాడనుండి పాలు రావలసిన అవసరంలేదు. తెలంగాణా ప్రాంతవు

పొలంలో వచ్చేటంత మాగాడ అక్కడనుంచి వచ్చే పొలంలో రాదు. Dry land లో వుండే పశువులు యిచ్చేటంతటి చిక్కటిపాలు, wet land లో వుండే పశువులు యివ్వవు. ఈ పాల సొసైటీలు కొన్ని అక్కడక్కడ సేరం అవుతున్నాయి. అయితే ఈ సొసైటీలలో సభ్యులుగా పేద ప్రజలను తీసుకోవడంలేదు. హైదరాబాదు జిల్లాలో ఎన్నో పాలసొసైటీలు వున్నాయి. అందులో హరిజన సభ్యులు ఎంతమంది వున్నారని చూస్తే నూటికి ఒకరిద్దరు కంటే ఎక్కువలేరు. గవర్నమెంటు యొక్క declared policy ప్రకారం ఏ plan వచ్చినా, ఏ project వచ్చినా బీదవాళ్ళు ఎంతవరకూ బాగుపడుతున్నారు అన్నిచూడవలసిన సిద్ధాంతం వున్నప్పటికి ప్రభుత్వోద్యోగులు మొదలైన వారు ఈ నడిపోయిన జాతిని neglect చేయడం చాలా విచారకరం. ఈ సొసైటీలలో సభ్యులు కావాలంటే వారికి ఆస్తి పాస్తులు వుండాలి, దానిపైన వారికి అప్పుదొరకాలి అనే చట్టమో, రూలో వుండివుండవచ్చు. కాని హరిజనులకు అలాంటి system పెట్టకూడదు. అలాంటి రూల్సువుంటే వాటిని relax చేసి share amount పెట్టాలి. ఒక బర్రెను కొనాలంటే అయిదువందల రూపాయలైనా కావాలి. 500 రూపాయలు కావాలంటే 60,70 రూపాయలైనా share amount వుండాలి. అందుచేత ఆ పాల డిపార్టుమెంటువారు share amount అనేది పెట్టి వారికి loan దొరికినప్పుడు ఆ loan నుంచి share amount తీసుకోవాలి. హైదరాబాదు జిల్లా general body meeting లో డక్టర్ చెన్నారెడ్డిగారు నా సవాలుకు జవాబుగా, హరిజన మెంబర్లతో నువ్వు ఒక సొసైటీ form చెయ్యి, నీకు డబ్బు యిప్పిస్తాను, దానికి హరిజన మిల్కు సప్లయిస్కీము అని పేరు పెట్టి, కొన్ని గ్రామాలలో form చెయ్యి, నేను డైరెక్టరుగారితో చెబుతాను అన్నారు—ఆ ప్రకారంగానే వారు interest తీసుకొని చేసినందువల్ల వెంటనే society form అయింది; ఆ సొసైటీకి డబ్బు మంజూరు అయినది. మన Agricultural Minister గారి ద్వారా వాళ్లకు డబ్బు పంపకం కూడా జరిగింది. వారికొక మంచి మార్గం చూపించబడింది. కాబట్టి ఈ హరిజనుల సమస్యలు, బీదవారి సమస్యలూ వచ్చినప్పుడు రూల్సు ఎట్లా వున్నా వాటిని relax చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా! వ్యవసాయ, ఆహారానికి సంబంధించినవిషయం చర్చనీయాంశంగావుంది. పంటలను ఏవిధంగా అభివృద్ధిచేయాలి, ఎక్కువ దిగుబడి ఏవిధంగా అవుతోంది, ఆ వచ్చిన పంటలకు మార్కెటింగు సౌకర్యాలు ఎటువంటివిగా వుండాలి, అనే విషయాలన్నీకూడా కూలంకషంగా చర్చకు వస్తున్నాయి. వీటితోపాటు పండిన పంటకు ఇవ్వాల్సిన రక్షణ ఎటువంటిది, ఇంతవరకూ ఇస్తున్న రక్షణ ఎలావుంది, ఉత్తరోత్తరా తీసుకోవలసిన చర్యలు ఏవి అనే విషయాలు కూడా ప్రధానంగా రావడానికి అవకాశంవున్నది. ముఖ్యంగా ఈ పంటల వ్యవహారం దృష్టిలో పెట్టుకున్నప్పుడు పంటలకు నష్టాలు ఎక్కువగా వరదలవల్ల, వాగులవల్ల వస్తున్నవనే విషయం స్పష్టం పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించినంతవరకు పంటలు బాగా పండుతున్నవి అని, దానితోపాటు అక్కడ అన్ని హంగులు వుండడంచేత పేకేజీ స్కీముకూడా పెట్టమని దానికి ఒకకోటి రూపాయలు ఖర్చు పెడుతున్నామనే రిపోర్టులన్నీ చెబుతున్నాయి. ఇది ఖర్చుపెట్టిన తరువాత, అన్నిచర్యలూ తీసుకున్న తరువాత, పంటలు బాగా పండుతున్నవని అంగీకరించిన తరువాత, ఆపంటలకు ఇవ్వవలసిన రక్షణ ఎటువంటిది అన్న విషయం ప్రభుత్వం గుర్తించిందా లేదా అనే ప్రశ్న ఎదురవుతున్నది. గుర్తించడం మాత్రం దాదాపు 5 సంవత్సరాల క్రిందటనే గుర్తించింది. అక్కడ పంటలన్నీ మన రాష్ట్రానికే కాకుండా ఇతర ప్రాంతాలకు

కూడా పండించడానికి అవకాశంగా వున్న స్థితిలో వరదలు రావడంవల్ల అక్కడ పంటలన్నీ దెబ్బతిన్నవి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అయిదు సంవత్సరాల క్రితం తమ్మిలేరుపైన, ఎర్రకాలువపైన రిజర్వాయరు కట్టాలనే దీక్ష ఎన్నికల ముందు తలవని తలంపుగా బుర్రల్లోకి రావడంవల్ల, ఆ పనులు ప్రారంభించి ఒక్కొక్కదానిమీద అయిదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి తరువాత దాన్ని ఆపివేశారు. కాని plan లో స్పష్టంగా చెప్పారు—ఈ మూడవ ప్రణాళికలో ఈ పనులన్నీ తప్పకుండా అయిపోతాయి, అవి చాలా తక్కువ ఖర్చుతోనే తయారవుతాయని చెప్పి, అక్కడ పంటలకు నష్టాలను అరికట్టడం చాలా అవసరమని గుర్తించి, పని ప్రారంభించి, మధ్యలో వదలి పెట్టడంవల్లనే ఈ నష్టం వస్తున్నది. ఆమధ్యకాలంలో వచ్చిన నష్టాన్ని గురించి మీకు చెబుతాను.

1964 వ సంవత్సరంలో వరదలు వచ్చాయి. ఈవరదలవల్ల ప్రభుత్వ అంచనాల ప్రకారం నష్టపడినపంటవిలువ 20 కోట్ల రూపాయలు. ప్రభుత్వ అంచనాలు సాధారణంగా వాస్తవానికి దూరంగానే వుంటాయి. సరైన లెక్కలువేస్తే నష్టం ఇంకా ఎక్కువగానే వుంటుంది. ఈ నష్టం రావడానికి మూలకారణం ఆ ప్రారంభించిన స్కీములు ఆలోచనలేకుండా, అర్థంలేకుండా మధ్యలో ఆపివేయడం వల్లనే తప్ప మరేమికాదు. దీనివల్ల దాదాపు మూడు లక్షల ఎకరాలకు నష్టం వచ్చింది. దీనితోపాటు అక్కడవున్న గ్రామీణుల జీవితం, ముఖ్యంగా వ్యవసాయ కూలీల జీవితం తలక్రిందులయ్యే పరిస్థితి ఏర్పడింది. అందుకోసం ఈస్కీములు రెండూకూడా ఇప్పుడైనా చేపడితే ఉత్తరోత్తరా పంటలకు నష్టం లేకుండా పోతుంది. అంతే కాకుండా ఇది వర్షాలకు సంబంధించినది గనుక పంటలకే కాకుండా ప్రాణాలకుకూడా ఎక్కువ నష్టం రావడం సంభవిస్తుంది. అందుకోసం ఈరెండు స్కీములు వెంటనే ప్రారంభించినట్లయితే మనకు ఇంతకంటే ఎక్కువ పంట రావడానికి అవకాశం వుంది. కొత్తకొత్త ప్రాంతాలను సాగులోకి తీసుకు రావడంతో పాటు వున్నవాటిని రక్షించడంవల్లకూడా ఎంతో ఎక్కువగా ఆహార ధాన్యాలను పండించడానికి అవకాశం ఏర్పడుతుంది. మరో విషయంకూడా వుంది. ఈమధ్య కాలంలో వరుసగా వరదలు రావడంవల్ల, పంటలు నష్టపడడంవల్ల అక్కడ గ్రామీణ జనం అంతా నానాబాధలూపడి ఆఖరుకు ఎట్లాఅయితే రెండవ పంటకు అవకాశం వుంటుందనే తహతహలాడుతున్న రోజులలో రెండవ పంటకు కృష్ణ కాలువక్రింద నీరు లేకుండా చేశారు. ఒక ప్రక్క ఆహారం కావాలి, పంటలు ఎక్కువ పండించాలి, ఇతర జిల్లాలకూ, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలి అని ధర్మోపన్యాసాలు ఒక ప్రక్క సాగుతున్నాయి. ఆ ప్రాంతాలలో దాదాపు 30 వేల ఎకరాలలో పంట పండించడానికి అవకాశంవుంది. చక్కగా ధాన్యం పండించే వీలున్నచోట నీరు లేకుండా చేయడంలో వున్న కారణం మాత్రం అతి స్వల్పం. check up, supervision లేకపోవడం తప్ప మరొకటికాదు. వారు ఈప్రాంతాలకువచ్చి తమ ఇబ్బందులను చెప్పిన తరువాత ఈ విషయమును చీఫ్ ఇంజనీరుకు refer చేస్తే వారు S.E. కి refer చేస్తే, S.E. కూర్చుని ఒక్కకాల్వ కారణమని చెప్పారు. కాల్వ మెరక అయినమాట నిజమే. అందువల్ల నీరు ఇవ్వడం కష్టమన్నారు. ఇది అతి ముఖ్యమైన కారణం. దానికి కారణం ఎవరు? ఎన్ని సంవత్సరములనుంచి పూడిక తీస్తున్నారు? మీరు ఏమిచేస్తున్నారు? దీనివల్ల 35 వేల ఎకరాలలోని పంటను మనం రాబట్టుకొనలేక పోతున్నాం. పంటలు పండించడం, అభివృద్ధి చూడడంతోపాటు అవి వరదలపాలు కాకుండా వుండాలనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. తక్కువ ఖర్చుతో పూర్తికాగల projects ను వెంటనే చేపట్టాలి. Agro-Industrial Corporation పెడతామని క్రిందటి ఆర్థిక

మంత్రిగారు చెప్పిన పదాలనే ఈ Budget ఉపన్యాసంలో కూడా చాలా సందిగ్ధంగా చెప్పడం జరిగింది. ఒక దానిలో shortly అన్నారు. మరొకచోట due course అన్నారు. ఈ corporation వ్యవసాయదారులకు ఉపయోగపడుతుంది. దానికి కావలసిన పథకాలను తయారు చేస్తామని ఉపన్యాసంలో చెప్పడం జరిగింది. ఎన్నికల తదనంతరం పెట్టి ఓడిపోయిన శ్రీ తెంగాగారినో దానికి chairman గా చేసే ఆలోచన వారికి వుందో, లేదో వారికే తెలియాలి. పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించినంతవరకు అక్కడ సంక్షోభానికి దారితీసే పరిస్థితులు నేడు వస్తున్నాయి. అక్కుళ్ళను boil rice గా చేసి పంపించడానికి permits ఇస్తారని చెబుతున్నారు. ఈ కోర్సు రైస్ తినుటకు అలవాటుపడినవారు అక్కడ చాలామంది వున్నారు. కనుక అక్కుళ్ళను boil rice గా చేయడానికి అవకాశం ఇవ్వకుండా చేయాలి. ఇతర చోట్లకు తీసుకుపోవుటకు ఇంకా ఉత్తమజాతి బియ్యం వున్నవి వాటిని తీసుకొని పోవచ్చును. కనుక అక్కుళ్ళను ఇతరచోట్లకు తీసుకొని పోయేందుకు ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేయాలి. ధరలు పెరగకుండా చేయడానికి కనీస చర్యలు తీసుకుంటే, ఈనాడు పండినపంటకంటె అధికంగా పండించడానికి, ఇతరచోట్లకు పంపించడానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎ. వాసుదేవరావు :—అధ్యక్షా, ఆహార సమస్యను గురించిన ఆందోళనకరమైన ఉపన్యాసాలు వినవస్తున్నాయి. ఈ విషయంలో అందరూ కలిసి కృషిచేయవలసిన అవుసరంవుంది. Confusion కేవలం ఎక్కడనుండి వస్తున్నదంటే 50% అధికారులనుండి వస్తున్నది. పరిష్కారమార్గాన్ని ప్రభుత్వం పరిశీలించవలసిన అవుసరముంది. మొనాపొలి ప్రొక్యూర్‌మెంటు, స్టాట్యూటరీ రేషనింగ్ దేశమంతటా పెడితే బాగుంటుంది. ఇది మంచి సూత్రమే. కానీ ఈరోజు దీనిని సమర్థవంతంగా నడుపుటకు సిబ్బంది వున్నదా? ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక జోన్‌గా వున్నప్పుడు ఈ entire district movements వల్ల చాలా confusion వస్తున్నవి. బయటి రాష్ట్రాలకు పోకుండా చేసుకోవాలి. కాని యీ interedistrict movements సందర్భంలో విధించిన నిబంధనలను సడలించ వలసిన అవుసరంవుంది. మిల్లర్సు దగ్గరనుండి ప్రొక్యూర్‌మెంట్ చేసుకోవాలనేది మంచిదే. కాని వారి దగ్గరకు ధాన్యం రావడంలేదు. హల్లరు దగ్గర రైతులకు కావలసిన ధాన్యాన్ని పట్టించు కోవాలనేది ఏర్పాటుచేసి, మిల్లర్సు 75% ఇవ్వా లన్నారు. హల్లర్సులో 10% తక్కువ దిగుబడి వస్తుంది. వ్యవసాయదారుల్ని వారి స్వంతమునకు కావలసిన వాటిని పట్టించుకొనే అవకాశాన్ని permits ద్వారా కల్పించాలి. వ్యవసాయమునకు కావలసిన పెట్టుబడి గురించి బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి గారు చెప్పారు. పరపతి లభించకపోవడం చాలా ప్రతిబంధకంగా వుంటున్నది. Public, Private రంగాలలోని ఆర్థిక సంస్థలు పరపతి సౌకర్యాలు కలుగ చేయుటకు పూనుకోవాలి. బ్యాంకులను జాతీయంచేసి, ఆడబ్బును వ్యవసాయాభివృద్ధికి ఉపయోగించ నంతవరకు రైతు పరిస్థితులు బాగుపడవు. వ్యవసాయశాఖలో సహకారశాఖను విలీనం చేసినచో కొంత బాగుంటుంది. ఎందుకంటే వ్యవసాయశాఖా మాత్యులు ముఖ్యంగా వ్యవసాయానికి కావలసిన అభివృద్ధి సమకూర్చే కో ఆపరేటివ్ బ్యాంక్సును అది వేరే శాఖగా పెట్టి కేవలం వ్యవసాయపరపతి సహకార సంఘాలుతప్ప అంతకంటే చెప్పుకోదగిన కో ఆపరేటివ్ సెక్టార్ ఇంకా డెవలప్ కాలేదు. కాబట్టి వ్యవసాయశాఖ క్రింద ఉండే ఆనిధులు సక్రమంగా ప్రజలకు అందించే అవకాశం ఉంటుంది.

ఫెర్టిలైజర్సు ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందిస్తూండేది. తరువాత సహకార సంఘాలకు ఇచ్చారు. మా అనుభవంలో చూస్తే వ్యవసాయశాఖ ద్వారా ఫెర్టిలైజర్సు పంపిణీ సక్రమంగా జరిగింది. ఇప్పుడు సక్రమంగా జరగడంలేదు. రైతుకు ప్రొసీజరు పెంచకుండ సులువుగా అతనికి కావలసిన అవసరాలు నెరవేరేందుకు సదుపాయాలు చూడాలి. కొండపీటి చేంతాడులా ప్రొసీజరు పెరుగుతోంది. జిల్లా స్థాయిలో కొంతమంది ఆలోచించాలి, సమితి స్థాయిలో కొంతమంది ఆలోచించాలి, గ్రామ స్థాయిలో కొంతమంది ఆలోచించాలి. ఇది అయేటప్పటికి వ్యవసాయతరుణం దాటిపోతుంది. వ్యవసాయదారుడు ఎట్లాగూ వేసుకొనడంలేదు కాబట్టి ఆ ఉన్నది బ్లాక్‌మార్కెటులోఅమ్మి easy money చేసుకొందామనే elements develop అవుతున్నాయి. అది సమగ్రంగా పరిశీలించాలి.

వ్యవసాయరంగంలో అభివృద్ధిని సాధించడానికి కావలసిన మైనర్ ఇర్రిగేషన్ పథకాల్ని ఎక్కువ తీసుకోవాలి. పెద్ద పెద్ద ప్రాజెక్టు ఉపయోగించు కొనుటకు అవకాశంలేనిచోట్ల మెట్ట ప్రాంతాల్లో సమగ్రమైన మైనర్ ఇర్రిగేషన్ పథకాలు ఆలోచించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. మొత్తంగా ఉన్న మెట్ట భూమిని సర్వే చేయించి ఎక్కడైతే assured water sources లేవో అక్కడ నాలుగయిదు ఎకరాలకు ఒక బావి త్రవ్వించి ఆ నీటిని పైకితీసి అందించే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. ఇప్పుడు బావులకు ఇచ్చే సబ్సిడీలు రద్దు చేసినా ఇబ్బంది లేదు. అది టేక్స్ పేయర్‌కే బర్డెన్. ప్రతి నాలుగుయిదు ఎకరాల మెరక భూమికి తప్పక ఒకబావి ఉండాలనే పథకం ఆలోచించి రైతు పెటుబడిపెట్టి 25 సంవత్సరాలలో ఇవ్వమనేట్లు అవకాశం కల్పిస్తే బాగుంటుంది. అంతేగాని కేవలం పెట్టుబడి వెనక్కు రాకుండ ఉండి వృధాగా దుబారా అయ్యే పద్ధతి సరైనది కాదని గవర్నమెంటు సవరించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

పంటల భీమా పథకం చాల ముఖ్యమైనది. రైతుల క్షేమం దృష్ట్యా త్వరగా దానిని ప్రవేశ పెట్టడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.

ఇప్పుడు ఏ గందరగోళమైనా, అసంతృప్తి అయినా పెరుగుతోంది అంటే ప్రభుత్వం ఎంత మంచి నిర్ణయాలు చేసినా, ఎన్ని మంచి శాసనాలు చేసినా అవి అమలు పరచవలసి యున్నప్పుడు ప్రభుత్వ యంత్రాంగంలో అవి carry out చేసి ఇంప్లిమెంట్ చేసే స్పిరిట్ లేక పోతోంది. అది లోపించినందువల్ల ప్రజలలో నిరుత్సాహం ఏర్పడుతోంది. అది లేకుండ ప్రభుత్వం మొత్తంగా తమ విధానాలు పునరాలోచించుకొనవలసిన అవసరం ఉన్నది. ప్రజలు తమ నిత్య జీవితావసరాలకు ప్రభుత్వ యంత్రాంగం మీద ప్రతినిమిషం ఆధారపడే పద్ధతులు క్రమేపీ తగ్గించుకోవలసిన అవసరం ఉంది.

ఆహార విధానానికి సంబంధించి ప్రతి జిల్లాకు ప్రతి తాలూకాకు, విల్లేజికి ఉండే restrictions తీసేసి ఆహార ధాన్యాలకు సంబంధించి రాష్ట్రముల free movement కల్పించవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, ఇవాళ 8 కోట్ల రూపాయలపైన ఖర్చు పెట్టే ఈవ్యవసాయ పద్దు చర్చిస్తున్నాము. ఇవ్వాళ ఉన్న ఆహారసమస్యను పరిష్కరించడానికి మంత్రిగారి ఉపన్యాసంలో మొదటి పేజిలో నాలుగయిదు సూచనలు ఇచ్చారు. Scientific techniques అప్పుడు ఖర్చాలని,

concentrated application of package practices ద్వారా చెప్పారు. అయితే అన్నింటి కన్న ప్రధానమైనది మనదేశంలో ఆహార విధానం పెంచడానికి ఏది అవసరమైనదో అది మన ప్రభుత్వం క్రమక్రమంగా వదిలి పెడుతోందేమోననే అనుమానం కలుగుతోంది. గ్రామాలలో పేద రైతాంగం, వ్యవసాయ కూలీలను ఉత్సాహపరచి వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టడంద్వారా ఆహార విధానం పెంచాలని మన planners నిర్ణయించినప్పుడు ఆచరణలో అది వదిలిపెట్టి ఈనాడు ఒక ఎకరములో పండే పంటను ఎక్కువచేస్తే ఆహారోత్పత్తి సాధ్యం అవుతుందనే పద్ధతిలోకి ప్రభుత్వం వస్తుందనేది కనిపిస్తోంది. ఒక సమస్య వచ్చింది. విత్తనాల క్షేత్రం ఒకవెయ్యి ఎకరాలది తీసుకువెళ్లి బిర్లాకు వప్ప జెప్పారు. ఈవిధంగా క్రమంగా వ్యవసాయంలో జాయింట్ స్టాక్ కంపెనీస్‌తెచ్చి పెద్దపెద్ద land holders ను creat చేసి ఒక రకమైన capitalism in agriculture తీసుకు రావాలనే దృష్టితో మన ప్రభుత్వం వెళ్లుతోంది. ఇప్పుడు మన మంత్రిగారు చెప్పారు— "Everything is going on according to plan" అన్నారు. మంచిదే. If everything is going according to plan, everybcdy will be happy కాని అది జరగడంలేదు. మనరాష్ట్రం—ఏదైతే "అన్నదాత" అంటున్నామో అటువంటి మన రాష్ట్రంలో ఈనాడు కరువు ప్రాంతాలలో కావలసిన సరుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామా అని అడిగితే మంత్రిగారు చెప్పారు—ఇప్పటికి 1 లక్ష 50 వేల టన్నులు ఉన్నవి. కావలసినది 8 లక్షల టన్నులు అని చెబుతున్నారు. మిగతాది procure చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారా అనేది స్పష్టంగా చెప్పాలి. కరువు ప్రాంతాలకు అవసరమైన స్టాకు అందిస్తున్నారా? ఉదాహరణకు విశాఖజిల్లా తీసుకుంటే మాకు 3 లక్షల టన్నులు కావాలి. అక్కడ పండితే $1\frac{1}{2}$ టన్నులు పండుతుంది. $1\frac{1}{2}$ టన్నులు డెఫిసిట్ ఈసంవత్సరం ఆపంటకూడ పోవడంవల్ల—రేషనింగ్ ఏరియా వైజాగ్‌ను వదిలిపెట్టితే—మిగతా ఏరియాకు కావలసినది 1 లక్ష 80 వేల టన్నులు నవంబరువరకు అవసరమైన పరిస్థితి ఉన్నది. దాని ప్రకారం నెల 1కి 18 వేల టన్నులు కావాలి అది అందజేయగలరా? మా అనుభవంలో గత నవంబరు వరకు పరిస్థితి చూస్తే 5 వేల టన్నులు వైజాగ్ జిల్లాకు తూర్పు గోదావరినుంచి, శ్రీకాకుళంనుంచి ఇచ్చేవారు, ఆ 5 వేల టన్నులుకూడ సక్రమమైన పద్ధతిలో రాలేదు. కాని ప్రజలు ఎలా బ్రతుకు తున్నారని అంటే smuggle చేసి తెచ్చుకొని తింటున్నారు; లేకపోతే ఈపాటికి starvation deaths వచ్చి యుండేవి. ఇవాళ అలా తెచ్చుకునేందుకు ఆటుకపెట్టి ప్రభుత్వంకూడ ఇవ్వలేక పోతున్నారు. తునివద్ద చెక్‌పోస్టువద్ద Special Branch Police పెట్టి రాత్రిళ్లు ఇతర ప్రాంతాలకు పోయేది ఆపలేదుగాని, ఒక జిల్లా నుంచి ఇంకొక జిల్లాకు పోయేది. ఒకమైలుదూరంకూడ తెచ్చుకొనుటకు అవకాశం లేకుండ, విశాఖ పట్టణం జిల్లాలో ఆరుమైళ్ల లోపల ఎక్కడ బియ్యం మూటకనబడితే అక్కడ తీసుకుపోయి తీవ్రమైన బాధలకు గురిచేస్తున్నారు—అరెస్టులు చేస్తున్నారు—ఇది సవ్యమైన పద్ధతా అని అడుగుతున్నాను.

మాకు కావలసిన స్టాకు ఇస్తే ఎటువంటి సమస్యరాదు. కుంచం బియ్యం పదిరోజుల్లో ఐదు రు. అయినది. ఈ స్కీమును సరైన పద్ధతులలో ఆలోచించి, సక్రమంగా అమలు జరపాలి. ప్రజలకు ఆహార ధాన్యాలు సప్లయిచేసే బాధ్యత ప్రభుత్వమే వహించాలి. సాంద్ర వ్యవసాయ పద్ధతులు పెడు తున్నామని చెప్పారు. నేను కొన్ని స్వయంగా చూసే అవకాశం కలిగింది. హెయిల్ సెట్టింగ్ ఉన్నది. ఎగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను చాలా ఎక్కువగా వేశారు. వారంతా చాలా పంపాలు తిన్నున్నారు.

ఏ ఎరువులు వేయాలో చెబుతున్నారు. అన్నీ ఉన్నాయిగాని అల్లని నోట్లో శని అన్నట్లుగా—అక్కడ కావలసిన ఎరువులు మాత్రం సప్లయి కావటంలేదు. ఎకరానికి ఒక కె.జి. ఎరువులు మాత్రమే సప్లయి అయినవని అక్కడి రైతులు ఆందోళన వెలిబుచ్చారు. ఈ ఎరువులయొక్క కొరత ఎప్పటికైనా తీరుతుందా లని అడుగుతున్నాను. పబ్లిక్ సెక్టార్‌లో, విశాఖపట్నం, కొత్తగూడెంలో రెండు ఎరువుల ఫ్యాక్టరీలు పెట్టు కొందామనుకొంటే—ఆ పాలసీ ఇప్పుడు మారిపోయింది. అవి పబ్లిక్ సెక్టార్‌కు పోయినవి. ఇవాళ్ళ అవమానకరమైన షరతులకు లోబడి, అమెరికావారు చిత్తంవచ్చినట్లు విధించిన కండిషన్స్‌ను మనం అంగీకరించి, ఈనాడు వాటిని పెట్టుకొంటున్నాము. విశాఖపట్నంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ సంగతి చెబుతున్నాను. అక్కడ జనరల్ మేనేజర్‌గా ఒక అమెరికన్ చేవేన్ లనే ఆయన ఉన్నారు. ఆయన భారతదేశానికి, ఇక్కడి ప్రజలకు తిండి పెట్టటానికి వచ్చినట్లుగా మాటాడటం ప్రారంభించారు. అది అక్కడి ప్రజలకు చాలా బాధ కలిగింది. అక్కడ ఒక టేబిల్‌వేన్ ఉంది. అందులో అమెరికన్ ఆఫీసర్స్‌తప్ప, ఇండియన్ ఆఫీసర్స్ ఎక్కటానికి వీలులేదని ఒక డెసిషన్ తీసుకొన్నాడు. అందువల్ల అక్కడి ఇండియన్ ఆఫీసర్స్‌కు చాలా ఆందోళన కలిగింది. చాలా తీవ్రమైన ఆవేదనతో అక్కడ ఉన్న ఇండియన్ ఇంజనీర్స్ రాజీనామా ఇచ్చి, ఆ కంపెనీ విడిచిపెట్టి పోయారు. ఆ జనరల్ మేనేజరు ఏ టెక్సాస్‌నుండి వచ్చారోగాని—ఆయన అమెరికన్, ఇండియన్ ఆఫీసర్స్ మధ్య జాతి తత్వం తీసుకువచ్చి, ఇలాంటి పద్ధతులు లవలంబిస్తుంటే, అది అక్కడి వారికి ఉత్సాహం కలిగించి, ఎక్కువ సరుకు ఉత్పత్తి చేయటానికి ఎట్లా తోడ్పడుతుందో ఆలోచించమని కోరుతున్నాను.

సుగర్‌కేన్ విషయంలో కొంత రిసర్చి చేశారు. కొత్త రకమైన వెరైటీస్ తీసుకువచ్చారు. సంతోషము. కాని కొన్ని అనవసరమైన స్కీములు తీసుకువచ్చి మన డబ్బు వృధా చేయటం జరుగుతున్నది. సుగర్‌కేన్ డెవలప్‌మెంట్ కో ఆర్డినేషన్ స్కీము అని పెట్టి, దానికి ఆఫీసర్స్‌ను కొంత మందిని వేశారు. ఒక సుగరుకేన్ రిసర్చి స్టేషన్ మా ఊళ్లో అనకాపల్లిలో ఉన్నది. అది బాగా పని చేస్తున్నది. అక్కడే మళ్లి ఇటువంటి స్కీము పెట్టారు. దానికి పని ఏమీ లేకుండా ఊరికే పోషించే పద్ధతిలో ఉంది. దానివల్ల ఏదైనా ప్రయోజనం ఉంటే పెట్టవచ్చునుగాని, లేకపోతే అది మంచిదికాదు. ఇప్పుడు అక్కడ ఉన్న సుగర్‌కేన్ రిసర్చి స్టేషన్‌లో ఉన్న కార్మికులకు రోజు కూలి-ఆడకూలికి 14 అణాలు మాత్రమే ఇస్తున్నారంటే—అది చాలా సిగ్గుచేటైన విషయం. వారికి ఇవ్వవలసిన దిన భత్యములు ఇవ్వలేకుండా ఉన్నాము. కాబట్టి ఇప్పుడు ఈ స్కీము పెట్టి అనవసరంగా ఆఫీసర్స్‌నుపెట్టి పోషించటం సవ్యమైనది కాదు.

మైనర్ వెటర్‌నరీ డిస్పెన్సరీస్, రూరల్ వెటర్‌నరీ డిస్పెన్సరీస్ సుమారు ఆరేడు వందలు మన స్టేటులో ఉన్నవి. అవి ఏవో ఉన్నంతవరకు పనిచేస్తున్నవిగాని, ముఖ్యంగా అక్కడ మందులులేవు. వాటికొరకు ఖర్చుపెట్టే డబ్బులో ఎక్కువ భాగము ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్‌కు ఖర్చవుతున్నది. 7 వేల రు. ఒక దానికి ఖర్చుపెడుతుంటే, అందులో 5 వేల రు. ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్‌కుపోయి, 2 వేల రు. మాత్రమే మెడిసిన్స్‌కు ఇస్తే—అది ఏమాత్రం సరిపోవటంలేదు. అవి సక్రమంగా పని చేయాలంటే, మెడిసిన్స్‌కు ఇచ్చే ఎలాట్‌మెంట్ పెంచాలి. బెజవాడలో మిల్క్ స్కీము పెట్టారు. సంతోషము. అక్కడి ప్రజలకు బాగా ఉత్సాహంగా ఉంది. ప్రజలు ఎక్కువ పాలు ఇస్తున్నారు. వాన్ ఇండస్ట్రియల్ బెల్ట్‌గా డెవలప్ అవుతున్న విశాఖపట్నంలో గూడ ఈ మిల్క్‌స్కీము ఎందుకు

పెట్టకూడదు? అది ఎక్కువ ఖర్చయ్యేదికాదు. దీనివల్ల రిటరన్ వస్తుంది. అక్కడి ప్రజలు ఉత్సాహంగా ఉన్నారు కాబట్టి, ఈ మిల్క్ స్కీము విశాఖపట్నంలోకూడ పెట్టాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ జి.సి. వెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నేను పూర్తిగా సమర్ధిస్తున్నాను. అన్ని డిమాండ్స్ చూచినప్పుడు—అన్ని విషయాలలో కూడా అనంతపురం జిల్లాకు చాలా తక్కువ కేటాయింపులు చేసినారని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఏ పథకాలు ప్రారంభించినా, ఏ సౌకర్యాలు కలుగజేసినా, అవి పట్టణ ప్రజలకు మాత్రమే ప్రయోజనకరంగా లాభకరంగా ఉన్నవి తప్ప, గ్రామీణ ప్రజలకు వాటివల్ల బొత్తిగా సహాయంలేకుండా పోతున్నవి. అనంతపురం జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి హెచ్చు కృషి చేయాలి. ఇవాళ అక్కడి గ్రామాలలోని రైతులకు ఒక్కొక్కరికి ఎంతెంత బాకీలు ఉన్నవో సర్వే చేయిస్తే, ఒక్కరికి కూడ భూమి మిగలదు. అక్కడి రైతులంతా పూర్తిగా అప్పులపాలు అయినారు. అప్పులపాలైన రైతులు ఏమి పొంటు సక్కగా ఏవిధంగా సేద్యం చేసుకోగలరు? వారికి పశువులు కొనటం కష్టం, ఎరువులు కొనటం కష్టము, విత్తనాలు కొనటం కష్టం. ఆరేడు ఏండ్లకు ఒకసారి ఆ జిల్లాలో పంట పండుతుంది. కాబట్టి అక్కడ తగవా బ్యాంకులద్వారా ఆరైతుల అప్పులు తీర్చి, ఏ 20,30 సంవత్సరాల వాయిదాలహాదనో వారిని రుణ విముక్తులనుచేస్తే, వారు సేద్యం అభివృద్ధి చేయటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి తనఖా బ్యాంకుల ద్వారా అక్కడి రైతులయొక్క రుణములు పరిష్కారం చేయటానికి ప్రయత్నం చేయాలని కోర్చు తున్నాను. అక్కడ అండర్‌గ్రౌండ్ వాటర్ సర్వే చేయించి బావుల త్రవ్వకం చేయిస్తే తప్ప, రైతులు సేద్యం చేయటం సాధ్యంకాదు. తుంగభద్ర ఎగువకాల్వక్రింద, రాయలమర్గ తాలూకాలో ఒక చిన్న ప్రాజెక్టుక్రింద తప్ప, మిగిలిన ప్రాంతమంతా డ్రయికల్టివేషనే ఉంది. అండర్‌గ్రౌండ్ వాటర్‌సర్వే ఎప్పుడో బ్రిటీష్ గవర్నమెంట్ కాలంలో చేసినారు, ఇప్పుడు ఎవరు చేస్తారు, అని కాకుండా ఎర్రనేల భూమిలో (ఎర్రనేల నూటికి 80 వంతులు మాజిల్లాలో ఉంది) ఇంటెన్సివ్ అండర్‌గ్రౌండ్ వాటర్ సర్వే చేయించి దానికి ఒక బ్లూ ప్రింట్ తయారుచేయించి ఇక్కడ నీరు పడుతుందని రైతులకు చెప్పి, బావులు త్రవ్వకోటానికి అవకాశం కలుగజేయాలి. అక్కడి రైతులు బావులు త్రవ్వకోవాలంటే కష్టంగా ఉంది. సబ్సిడివెల్స్‌వల్ల లాభంలేదు. వెల్‌సింకింగ్ స్కీమ్సు, డ్రిల్లింగ్ మిషిన్స్, బ్లాస్టింగ్ మెషిన్స్‌తో రిమూవల్ ఆఫ్ గ్రెవెల్ అండ్ స్టోన్స్ ఫ్రమ్ ది వెల్—ప్రభుత్వమే టేకప్ చేస్తే, చాలా చౌకగా త్వరితంగా ఈ బావుల త్రవ్వకం జరిగి అక్కడ పంటలు అభివృద్ధి కావటానికి ఉంది. ఒక ఊరినుండి ఒక ఊరికి ఎలక్ట్రిసిటీ ఇవ్వాలంటే అన్ ఎకనమికల్, ఒక బావినుండి ఒక బావికి ఎలక్ట్రిసిటీ ఇవ్వాలంటే అన్ ఎకనమిల్ అంటున్నారు. అన్ ఎకానమిల్ అని, ఇరిగేషన్‌కు, బావులకు ఎలక్ట్రిసిటీ ఇవ్వకుండా ఉన్నారు. మినిమమ్ అన్నది ఎత్తివేసి ఈ క్షామప్రాంతాలలో ఉన్న వారికి ఒక ఎకరా, రెండు ఎకరాలు ఉన్నవారికి ఇరిగేషన్‌కు ఎలక్ట్రిసిటీ ఇవ్వాలని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో మంచి పంట పండినా, అది లోటు జిల్లా. అది ప్రభుత్వ రికార్డులవల్లనే రుజువు అవుతుంది. అక్కడ మూడు సంవత్సరాలనుండి పంట పోయింది. రూరల్ ఏరియాలో బొత్తిగా ధాన్యంలేదు. అక్కడి ప్రజలు గౌరవంతో బాధ్యతకలిగి, ప్రభుత్వాన్ని నమ్ముకొని ఉన్నారు. అందువల్ల అక్కడ కేరళ పరిస్థితి రాకుండా ఉంది. ప్రభుత్వం అక్కడ రూరల్ ఏరియాలో ప్రతి విలేజ్ పంచాయితీలో చౌక దుకాణాలు పెట్టి అక్కడి ప్రజలకు రైస్, వీట్, చోళ్ళు సప్లయి చేయాలని కోరుతున్నాను. చాలామంది ఈ

కంట్రోళ్లు ఎత్తివేయమంటున్నారు. కంట్రోళ్లు ఎత్తివేస్తే లాభంలేదు. కంట్రోళ్లు సక్రమంగా అమలు జరపమని ప్రభుత్వాన్ని వత్తిడి చేయాలిగాని, ఎత్తవేయమని అంటే ప్రయోజనంలేదు. ఈ వ్యాపారస్తుల మనస్తత్వం ఎట్లాంటిదంటే—కేంద్ర బడ్జెట్‌లో వేటిపైన పన్నులు వేస్తారోనని అన్ని వస్తువులను మాయం చేస్తారు. కాబట్టి కంట్రోళ్లు తీసివేస్తే ప్రజలు చచ్చే పరిస్థితి వస్తుంది. కాబట్టి కంట్రోళ్లు ప్రభుత్వం సక్రమంగా అమలు జరపాలని కోరుతున్నాను. ఇవాళ కంట్రోళ్లు అమలు జరపటంలో ప్రభుత్వం విఫలమైనదని చెబుతున్నాను. ప్రభుత్వం జాగ్రత్తగా కంట్రోళ్ళు అమలు జరపవలసిందిగా కోరుతున్నాను. అవసరమైతే వ్యాపారస్థులను శిక్షించి అయినాసరే కంట్రోళ్లు అమలు జరపాలి. ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో— కలెక్టర్ వ్రాసినదంతా మేము ఇస్తామని మంత్రిగారు చెబుతారు. గవర్నమెంట్ ఏమి ఇస్తే, అది పంచుతామని కలెక్టర్ అంటారు. వీరిద్దరిమధ్య, మేము ఎవరిని అడగాలో అర్ధంకాకుండా ఉంది. కాబట్టి ప్రభుత్వం కలెక్టర్ మీాద ఆధారపడకుండ్యా శాసన సభ్యులుకూడ కొంతవరకు వాస్తవము చెబుతారని గుర్తెరిగి, ఉన్న పరిస్థితి అర్ధం చేసుకొని, ఆ గ్రామాలలో ఆహారధాన్యాలు తప్పకుండా సప్లయిచేయాలి. వెంటనే జిల్లా ఫుడ్ కమిటీ ఏర్పాటుచేసి, ఈ ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేయించటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఎట్టి పరిస్థితులలోను వ్యాపారస్థులకు ఈ distribution యివ్వకుండా గ్రామాలలో ఉండే societies కు stores కు distribution యిచ్చే దానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు ఉండే పరిస్థితులలో ప్రభుత్వం కలెక్టరుగారి రిపోర్టు పైన ఆధార పడకూడదని నేను కోరుతున్నాను. కలెక్టరుగారి రిపోర్టుపైన ఆధారపడి ఉంటే మాకు యిప్పుడు గుంతకల్లు channel ఈ కరువు పరిస్థితులలో excavation తీసుకొనే దానికి లేకుండా పోయేది. అదృష్ట వశాత్తు సంజీవరెడ్డిగారు, ఎ.సి. సుబ్బారెడ్డి గారు మిగతా మంత్రులంతా వచ్చారు. పరిస్థితులు అర్ధం చేసుకున్నారు. తుంగభద్ర ఎగువ కాలవ ప్రారంభిస్తే తప్ప కూలీలకు కరువు పనులు ఏర్పరచడానికి వీలులేదని పరిస్థితులు అర్ధం చేసుకొని వెంటనే దానిని ప్రారంభించినందుకు కూలీలకు పని కల్పించినందుకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. వ్యవసాయ demand లో అభివృద్ధి కార్యక్రమాల క్రింద తోటల పెంపకం అన్నారు. తోటలు ఎక్కడ పెంచుతున్నారు ? వికారాబాద్‌లో 12 ఎకరాలు కడప జిల్లాలో 24 ఎకరాలు మొక్క తోటలు పెంచబడ్డాయి. అనంతపురం జిల్లాకు ఏమి ఉన్నదని మనవి చేస్తున్నాను. హైదరాబాద్, మెదక్, చిత్తూరు జిల్లాలలో బంగాళాదుంపలు పెంచుతున్నారు. విశాఖపట్టణం, తిరుపతి, కర్నూలు, హైదరాబాద్, నిజామాబాద్‌లో కూరగాయలు పండిస్తున్నారు. కడప, కర్నూలు చిత్తూరులలో పండ్ల అభివృద్ధి పథకం ఏర్పాటు చేశారు. state కు state కు మధ్య ఉండే imbalance పోవాలని మన ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండంగా మాట్లాడినార అందుకునేను సంతోషిస్తున్నాను. అదేవిధంగా district to district imbalance పోగొట్టడానికి అన్ని demands లో అన్ని విధాల ప్రయత్నం చేయవలెనని నేను కోరుతున్నాను. ఈ వ్యవసాయ demandలో కూడ మాకు కావలసిన పండ్లు పెంచుకొనే దానికిగాని, కోళ్లు పెంచుకొనే దానికి గాని పాలు త్రాగడానికి, గుడ్లు తినడానికి కూడ అవకాశాలు లేవు. ఒక తట్టూ ఎప్పుడూ కరువుతో ఉంటున్నాము. ఇవైనా తిని బ్రతుకుదాము అంటే—యివికూడ ప్రభుత్వం ప్రారంభం చేయదు. కాబట్టి అనంతపురం జిల్లా అన్నివిధాల—దేవుని దృష్టితో చూసినా ఎప్పుడూ వర్షాలు లేక కరువు. మంత్రుల దృష్టితో చూసినా ఏ కేటాయింపులు, ఏమి ప్రయత్నాలు చేసినా, ఏమి ప్రారం

భించాలి అనుకున్నా, industries లో గాని పశువుల అభివృద్ధి చేసే దానిలోగాని ఎక్కడైనా చేస్తారుగాని అనంతపురం జిల్లాను వదలి వేస్తున్నారు. Anantapur district is poor in the eyes of God as well as in the eyes of the Government. So, I want to see at least from now onwards, that this district should not lose anything in any aspect of administration, and distribution should be made to each district so as to give equal financial status to all districts.

అందుకు ఒప్పుకుంటున్నారు. శాసన సభ్యులందరు ఒప్పుకుంటున్నారు. అనంతపురం జిల్లాలో బహ్మాండంగా కరువు వచ్చినది. మంత్రులు పర్యటనలో చూశారు. చాలా బాధపడినారు. అనంతపురం జిల్లాలో కరువు వచ్చినది అంటున్నారు. అయితే మా అనంతపురం జిల్లా కలెక్టరు మాత్రం కరువు లేదు అంటారు. అనంతపురం జిల్లాకు కలెక్టరులంతా ప్రత్యేకంగా ఆకాశంలో నుంచి వచ్చి పడుతున్నారు. ముందు ఒక ఆయన పోయినాడు. ఈయన వచ్చాడు. వర్షాలు వచ్చాయి. కాబటి తెల్ల జొన్నలు వేసుకున్నారు. పచ్చగా ఉన్నది. పంట పండు తుందేమో అంటున్నాడు. ఇంక 4,5 నెలలకు అది పంట పండేది. నాలుగు నెలలకు అది పంట పండుతుందో, ఎండుకు పోతుందో ! డిశంబరులో వర్షాలు వచ్చాయి. ఆశతో రైతులు ఒక ఇంచ్ చెడిపోకుండా మడి వేసుకున్నారు. తెల్లజొన్న కొంచెం పైరు అయింది. కొంతమట్టుకు మేతకు పనికి వచ్చే అవకాశం ఉన్నది. అయితే మేము వేసిన విత్తనమునకు బ్రహ్మాండమైన ఖర్చు అయింది. ఆ ఖర్చు కూడ ఏమిరాదని నేను మనవి చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో కొన్ని తాలూకాలలో పంటలు పండినాయని చెపుతున్నారు. ఆ తాలూకాలు ప్రత్యక్షంగా చూడాలి. ఉరవకొండ సబ్ తాలూకా యింతవరకు drought condition అని అందరు ఒప్పుకుంటున్నారు. Finance Commission ఒప్పుకుంటున్నది. Financial Deputation Committee ఒప్పుకున్నది. గాని యింతవరకు అది declare కాలేదు. డిప్యూటి తాసిల్దారుకు ఏమి ఉత్తరువులు యిస్తున్నారు అంటే—మీరు low return వ్రాసినట్లు ఉన్నది. మీరు జాగ్రత్త, హుషారు. మీరు ఏమి గతి పడతారు. మీరు వెంటవే గ్రామం గ్రామం చూసి ప్రతి పొలంచూసి raise చేయాలి లేకపోతే వీలులేదు. ఆ out turn raise చేయమని ఉత్తరువులు యివ్వడం జరుగుతోంది. ఆ ఉత్తరువు యిచ్చిన పత్రం కూడ నాదగ్గర ఉన్నది. మంత్రిగారికి అర్పిస్తున్నాను. కాబట్టి అనంతపురం జిల్లాలో యిప్పటి ప్రస్తుత పరిస్థితులలో గ్రామ గ్రామంలో ఉన్న పంచాయితీలలో పెట్టి ధాన్యం supply చేయకపోతే మాత్రం చాల తీవ్రమైన పరిస్థితి ఏర్పడి, కావలసినంత ఆందోళన వస్తుందని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :—అధ్యక్షా, దేశంలో ఆహారం ఉత్పత్తి చేయవలసింది రైతులో రైతుల పరిస్థితి బాగు పడనిది ఆహార పరిస్థితి బాగుపడదు అని ఈ ప్రభుత్వం గుర్తించాలి. డాక్టర్ స్వయంగా రోగంతో బాధ పడుతూ ఉంటే యితరరోగులకు ఆయన వయం చేయలేడు. ఒకసైనికుని మనం యుద్ధ భూమిలోకి తోలినప్పుడు అతనికి కావలసిన పరం జామా యిస్తేనే యుద్ధంలో నెగ్గ గలుగుతాడు. అదే విధంగా డాక్టరును ఆపరేషన్ థియేటర్‌లోకి తోలి, ఆయనకు ఏవస్తువులు యివ్వక operation గోళ్లతోగికి చేయమంటే సాధ్యం కాదు. అదేవిధంగా రైతులను పొలాలలోకి తోలి ఎటువంటి సహకారం వారికి యివ్వక మీరు పంటలు పండించండి అంటే అది సాధ్యమయ్యే పనికాదు. రైతుకు కావలసిన ఏ వస్తువు కూడ సకాలానికి దొరకదు. ఒకటే

ప్రభుత్వం మీద complaint. 18 సంవత్సరాల క్రితం రైతు ఏ పరిస్థితిలో ఉండెనో ఈ రోజు అదే పరిస్థితులో ఉన్నాడు. 18 సంవత్సరముల క్రింద ఆహారోత్పత్తి విషయమై తిండిగింజల విషయమై, ఏ పరిస్థితిలో ఉంటిమో యివ్వాళ కూడ అదే పరిస్థితిలో ఉన్నాము, 18 సంవత్సరాల నుంచి ప్రభుత్వం చేసినపని ఏమిటి అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. 18 సంవత్సరాల నుంచి చేసిన పని ఒకటే. ఎక్కువ పంట పండాలి అంటే ఎక్కువ భూమిని సేద్యంలోకి తేవాలి. ఎక్కువ భూమికి నీరు యివ్వాలి. కాని ఉన్న భూమిలోనే అదనంగా పంట పండించాలనేది ఎక్కడైనా ఏర్పాటు చేసినారా అని నేను అడుగుతున్నాను. competitions పెట్టినారు. కొన్ని prizes యిస్తున్నారు. ఏదైతే అత్యధిక రాలుబడి ఉన్నదో దానికి సగటు రాబడికి ఎంత బేధం ఉన్నదని నేను అడుగుతున్నాను. ఇంత వ్యత్యాసం ఉండడానికి కారణం ఏమిటి ? మనం గ్రామాలలో చూస్తున్నాము. ఒక ఆయిన భూమిలో టన్ను టన్నున్నర ధాన్యం పండుతున్నది. అదే ప్రక్కపొలంలో ton ధాన్యంకూడ పండడంలేదు. ఇది ప్రతినిత్యం మనం చూసేది. అతనికి వనరులు తక్కువ ఉన్నాయి. పెట్టుబడి తక్కువ ఉన్నది. ఎరువులు తక్కువ ఉన్నాయి. ఈ విషయం ప్రభుత్వం గమనించిందా ? ఇది national waste. భూమిలో అధికపంట పండించే capacity ఉన్నది. రైతుకు కష్టపడే capacity ఉన్నది గాని వాళ్లకు కావలసిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయలేకుండా పోతున్నది. మొట్ట మొదట రైతుకు గిట్టుబాటు ధర యివ్వరు. ఇవ్వాళ మనం సిమెంటు ధర చూసినాము. 3,4 సార్లు Tariff Commissions వచ్చినాయి. చక్కెర ధర చూసినాము. దానికి 3,4 సార్లు Tariff Commission వచ్చినది. ఎన్నడైనా వ్యవసాయ ధరలకు Tariff Commission ఏర్పాటు చేసినారా ? దాని economics మీరు ఎన్నడైనా చూచినారా అంటున్నాను. వ్యవసాయానికి ఖర్చు ఎంత అవుతున్నది. దాని ఆదాయం ఎంత వస్తున్నది. అతనికి గిట్టుబాటు ధర ఏమి యివ్వాలనే యోచన ప్రభుత్వానికి లేదు. దానికి ఒక Tariff Commission కావాలి. మొట్ట మొదలు దేశంలో Agricultur income, National income లో ఉండె. అది 48 % కె తగ్గింది. National income లో agricultural income దినదినము తగ్గుకుంటూ పోతున్నది. ఇలా ఎంతతగ్గుకుంటూ పోతున్నదో అంత దేశంలో రైతులకు కూడ దరిద్రం కొడుతున్నది. దేశంలో ఎంత కరువు పరిస్థితులు ఏర్పడితే అంత దరిద్రం ఏర్పడ్డట్లు. అందుచేత ప్రభుత్వం మొట్టమొదట పంటల విషయం మంచిగా చూడాలి. ప్రభుత్వం ధర నిర్ణయం చేస్తుంది. ఇక్కడే మన మార్కెటింగ్ విషయమై వ్రాసినారు. అందులో కొన్ని చోట్ల గ్రేడింగ్ చేసి దానిని అమ్మించినట్లు ఉంటే వాళ్లకు ఎక్కువ లాభాలు వచ్చినాయి అని వ్రాసినారు. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఎందుకు ఆ విధంగా ఏర్పాటు చేయలేదు అని నేను అడుగుతున్నాను. దానికి 15 లక్షలు ఏర్పాటు చేసినారు. ఇంక 15 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయట. ఆ 15 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టక కోట్ల రూపాయలు నష్టం రైతులకు తెచ్చి పెడుతున్నారు. ఇది ఏమి సబబు, ఏమి న్యాయం అని నేను అడుగుతున్నాను. ఇప్పటికి మనం తినే వస్తువులు ఎంత అంటే—5 ఔన్సులు sugar తింటాము. 5 ఔన్సుల పాలు, సంవత్సరానికి మొత్తం భారతదేశం 5 కోడిగ్రుడ్లు తింటే మనిషి ఒకటికి మనం 6 గ్రుడ్లు తింటున్నాము. కూరగాయలు ప్రతిమనిషికి 25 తులాలు కావాలంటే $1\frac{1}{2}$ ఔన్సులు మాత్రమే దొరుకుతున్నాయి. మన దేశంలో సమీకృత ఆహారం, బలవర్థక ఆహారం అని ఎన్నో స్కీములు ఎన్నో మాటలు వ్రాస్తున్నారు. అవన్నీ స్కీములు. ఆ ఆదర్శాలు చూస్తే మహా సంతోషం అని పిస్తుంది. చాల హర్షించ దగ్గ విషయం

అనిపిస్తుంది. కానీ ఈ ఆదర్శాలు అన్నీ అమలులోకి వచ్చేవరకు చాల వికృత రూపంగా మనముందట సదృశ్యం అవుతున్నాయి. అందుచేత ప్రభుత్వం ఏ ఆదర్శాలు అయితే వల్లిస్తున్నదో ఆ ఆదర్శాలను అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రెండవది ఎరువుల విషయం. అదేమి దురదృష్టమోగాని ప్రభుత్వము శాసన సభ కూడ విశాఖపట్టణం steel plant ఏమైనదని అంటారు. ఈ steel plant తో ఒరిగేది ఏమిటి? కొంత మందికి ఉద్యోగం దొరికితే దొరకవచ్చు. గాని ఎరువుల ఫ్యాక్టరీ సంగతి ఏమిటి? ఎక్కడా budget commitments లో రావు. ఉపన్యాసాలలోరావు. ఎరువుల ఫ్యాక్టరీలు మన ఆంధ్ర ప్రదేశ్‌కు ఏవి యివ్వబడ్డాయో వాటి అతిగతి ఏమైందని నేను అడుగుతున్నాను.

## *Mr. Deputy Speaker in the Chair*

అవి ఎన్నడు వస్తున్నవి? ఆ ఎరువులు రైతులకు ఎప్పుడు వస్తున్నవి? నిన్న ఆర్థిక మంత్రిగారు చెబుతూ—3.4 కె.జి. ఎకరానికి సప్లయి చేస్తున్నా మన్నారు. ఇది సిగ్గుచేటుకాదా? స్టీల్‌ప్లాంట్ రావడం ఆలస్యం అయితే తర్వాత కూర్చుని ఏడుద్దాం. ముందు, ఎరువుల ఫ్యాక్టరీ విషయం ఏమైనది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—గౌరవ సభ్యుల అభిప్రాయం స్టీల్‌ప్లాంట్ ఎలాగు రాదుకాబట్టి దీనికొరకు ఏడుద్దామనా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ప్రిఫరెన్సు ప్రయారిటీ గూర్చి వారు అంటున్నారు—

*Sri. K. Govind Rao*: On a point of information Sir. ఎరువుల ఫ్యాక్టరీ తయారవుతున్నది. స్టీల్‌ప్లాంటుకీ, దీనికీ ముడిపెట్టడం దేనికి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—వారి అభిప్రాయాలను చెప్ప నివ్వండి.

శ్రీ ఎం. రాఘుగోపాలరెడ్డి :—మన సీనియర్ మెంబర్ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పింది నిజమే. అది వద్దు, అనడంలేదు, ప్రతివారు దానినిగురించే మాట్లాడుతున్నారు. అసెంబ్లీ సీనియర్ మెంబర్లై, వావిలాల గోపాలకృష్ణయ్యగారివంటి వారుకూడా దాని గూర్చి అనకపోవడం నాకు బాధ కలిగిస్తున్నది. ఇంత [illegible] మనకి ముఖ్యమైన అడ్డలో—మొత్తం 1964 లో 1864 కోట్ల 76 లక్షలు ఇండస్ట్రీస్‌కు ఇస్తే, ఇందులోనుండి 8 కోట్ల 69 లక్షలు మాత్రమే వ్యవసాయానికి వచ్చాయి. వర్కింగ్ చేసే [illegible] 40% ఋణాలు మాత్రమే వ్యవసాయానికి అందుతున్నాయి. అంటే దేశంలోని [illegible] 60% కొరకు 4% మాత్రమే ఋణాలు అందజేస్తున్నారు. [illegible] ఇప్పుడే వాసుదేవరావుగారు చెప్పారు. నేనుకూడా [illegible] చెప్తున్నాను [illegible] 60% [illegible] ఇందులోనుండి వ్యవసాయానికి రావాలి.

ఇంకొక విషయం—పంటల, పశువుల భీమా. [illegible] దానికి భీమా సౌకర్యంవుంది. కాని, పంటలు నాశనం అయిపోతున్నవి అంటే మేము 5 కోట్ల రూపాయల

రెమిషన్ఇచ్చాము. అంటారు మీరు అయిదుకోట్ల రూపాయిలు రెమిషన్ ఇవ్వవచ్చు, కాని, రైతులకు నూరుకోట్ల రూపాయలు నష్టం కావచ్చు. ఈరకంగా మొత్తం పెట్టుబడి పోయి, ఎంతో లాస్ వస్తున్న పరిస్థితి వుంది. అసెంబ్లీ సమావేశాల్లో పంటల భీమా, పశువుల భీమా అని చెప్పి—రేపు ఎలక్షన్సు వస్తున్నవి; ఆ ప్రచారానికి వుపయోగించుకొనడానికి మాత్రం కూకుండా, ఏది చెప్పినా అది కార్యరూపంలోకి వచ్చేట్లుగా వుండాలి. అధ్యక్షా, ఈ సమయంలో ఇంకొక విషయంకూడా చెప్పాలి. కర్ణుడి మరణానికి ఆరుగురు కారణం అయినారట. అలాగే వ్యవసాయం విషయానికికూడా ఆరుగురో, ఏడుగురో కారణమవుతున్నారు. ఒకాయన రెవిన్యూ మినిస్టర్ గారికి దీనితో సంబంధం వుంటుంది; వ్యవసాయమంత్రిగారికి సంబంధం వుంటుంది; సహకారమంత్రిగారికి దానితో సంబంధం వుంటుంది; ఇర్రిగేషన్ మంత్రిగారికి దీనితో సంబంధం వుంటుంది. ఈవిధంగా ఇంతమంది వుండడంతో వీరంతా కలిసి నడవడం కష్టం కాబట్టి దీనికొరకు ఏదైనా ఒక procedure evolve చేయడం అవసరం. లేకపోతే ఏడుగురు ఏడుదిక్కులు గుంజితే ఇంక వ్యవసాయం ఎక్కడ వుంటుందో తెలియదు. ఆవిధంగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

*Sri R. Dasaratharami Reddy (Kovur)*.—Sir, I heartily support the Demands for Grants moved by the hon. Minister. I am very happy to learn that the Minister is very optimistic and has great faith in his ministry, in his department and the very useful work that he contemplated to do in the interests of the augmentation of food production in the State. And I wish him all success.

In regard to procuring of paddy by the Corporation, several members have brought to the notice of the Government the great disparity that is existing in the prices. I do not wish to repeat the same. There was an occasion for the Food Corporaion to release some of its foodgrains that have been secured when there was scarcity in the town of Nellore. The rice was not only sold at a high price, but the rice that was supplied was so bad that even the poorer classes won't agree to purchase it at that price. At the same time, in the black market better quality of rice at competitive prices was available. And this was brought to the notice of the District Collector, and no doubt the matter has been rectified, a few days later. It is absolutely necessary to see that the grain that is procured should be preserved properly. It is common experience in our parts that when paddy is converted into rice, it cannot be stored for more than a month or month and a half or two. And when it is stored for a longer time, it gets spoiled by insects. But I do not know how the Government has been able to preserve these stocks for longer periods. No doubt, the Government would say that they have got improvements made in scientific methods and therefore they

are able to preserve it. But it is common experience that these methods are not very effective. And particularly this year when there is great scarcity for these food grains, it is absolutely necessary that these things should be stored properly and what is stored should be maintained in good condition till the time for release arises, and also to see that the prices do not shoot up by storing them at convenient places. There was a scheme of the Government to have these godowns constructed in every district. It was expected that they would be completed in a short period of four months and for that only tenders had been invited and disposed of. But I am sure that so far in this State at least not even a single godown has been completed and used this year. When that is the position in regard to storage facilities, we find this year that the rice that is procured from the district is moved to distant places like Avadi in Madras State and in scarcity days sent back by wagons to Nellore and there it is disposed of at a very high price. This is so when there is price control and when the Government has issued orders that the maximum price of rice should be so much; still it is selling at high price in disregard of their own instructions and in disregard of the Government Orders. What the department would say is that it has to send stocks to distant places, store them at particular places first and then subsequently re-transport it to the places of scarcity and all this adds to the cost, and the total cost has gone up. Whatever the Government or the department may say, it is absolutely necessary to see that the price at which they release these stocks should not be more than the maximum price that has been fixed by Government for sale in any particular area.

In regard to food grains in page 2 of the statement given to the Members, it is said: "In 1963-64 and 1964-65 the production was below the potential chiefly due to non-availability of adequate fertilizers and adverse seasonal conditions. During 1965-66 additional production has been planned to be achieved through various programmes." But the result of the plan has not been mentioned. It might be due to ineffectiveness of the steps taken or otherwise, or due to adverse seasonal conditions. So, the result is that even in 1965-66 the additional production that had been planned has not been achieved. The statement further reads: "During 1966-67, it is targetted to attain additional production through the various intensive and extensive developmental programmes." Therefore, my submission at this stage would be

that you cannot achieve additional production by merely intensive and extensive developmental programmes, while at the same time you are able to say that for that fertilizers have not been supplied to us.

In regard to the question of fertilisers, on page 12 of the statement it is said that we expected about 4 lakhs tonnes of nitrogenous fertilizers in terms of ammonium sulphate and of that what was received by us was only 2,47,147 tonnes. Therefore, the total quantity of fertilisers that was received is stated to be 3,29,271 tonnes, and I am not sure whether the entirity has been received in the proper season and whether the entirity has been utilised for agricultural production. Similarly, it is further stated, 'During 1966-67, it is programmed to distribute 8.50 lakh metric tonnes of nitrogenous fertilizers in terms of ammonium sulphate.' There is no use of going on probabilities. Are we sure that we will be able to receive things in proper time much less in adequate quantities? The result of it would be that plan programmes will suffer. Therefore, it is absolutely necessary to consider alternative programmes without relying much upon these estimates and expectations 'that this quantity would be received by the State in proper time.' I have recently seen an article written by an I.C.S. or I.A.S. officer who is now working in Madras State saying that it is not necessary for us to rely very much upon nitrogenous fertilizer and that it should be proper for us to think of raising green manure adequate quantities, and that green manure if properly raised would be within the reach of our cultivators in the proper agricultural season. But this would be possible provided the cultivators are educated properly in this and that would help us to improve the production of foodgrains. I, therefore, request the hon. Minister to have this statement examined and to see how far next year if we are unable to get these fertilizers in the required quantities whether this can be filled up by examining that question and giving importance to that than on relying on quantities of manure which is not likely to be received by us. No doubt, this year we are not only going to import large quantities of foodgrains but also large quantities of fertilizers. How far we are going to realise the statements made is a matter which we have to examine later.

In regard to the distribution of manures also, it is common experience that when manures are in short supply, the distribution is very difficult. I would not entirely blame the department

or the agencies which have been entrusted with distribution. There are a large number of people who are also equally guilty in regard to distribution, but any way, it is a matter for consideration by the Government to see how effectively the manure that is allotted to a particular district reaches the agriculturists in proper time. As far as I am aware, some improvements were made in the distribution system last year and the District Collectors were authorized to distribute it effectively and also to divert stocks whict are intneded for a particuar area to another area when there is greater need. I do believe that there has been some improvement in that direction last year, but still it requires further improvement and I request that this matter may be completely examined so that the little manure that is available is easily made available at the prices fixed by the Government to the agriculturists who are in need of the same. In this direction, one suggestion which is being made by ryots is that if certain ryots are willing to deliver to the Government the entire quantity of paddy which is at their disposal for sale, then such people may be remunerated by giving them certain quantities of ammonia as an incentive for the deliveries that they may make. This is one thing that is being suggested. In regard to seeds, of course, the department has stated that 95 per cent of the seeds that is required would be supplied by this agency, but what I find from an examination of this matter is that most of the seeds that is sold by this agency are not being utilised for seed purposes. Most of the seeds are also being sold out of the season and I belive that sales are made in that season because the best price of ordinary paddy in the black market is much higher than the seed. Therefore, the seeds are sold out of season and this matter also requires investigation so as to see that the seeds made available are sold in proper season so that there is greater production.

In regard to tractors and bulldozers, we find that some of the tractors that are being supplied to the agriculturists are being purchased by them at a very prohibitive cost. We find that even in progressive countries agriculturists are supplied these tractors at subsidized rates. On the other hand, we find here that at rates cheaper than the rates at which they purchased them they are available in the market elsewhere. So, the imported cost is becoming very prohibitive. And even after it is purchased, the workshop facilities are wanting. Therefore, the Government should examine this problem carefully to see that workshop facilities are properly provided everywhere.

In regard to bulldozers, the report in page 9 says that the department has 127 bulldozers and the work that was turned out by them was only a few thousand acres. This is a costly machine and has to be properly utilised. This only goes to show that there are a large number of bulldozers most of which are not in use or if in use are not being properly used either by the department or by the public. It is absoultely necessary that in this direction also steps should be taken to see that these very costly machines are utilised effectively.

The next matter for consideraiton is regarding agricultural production. It is not enough to have intensified cultivation. Of course, intensive programme is there—there are different opinions about this—which has been started in Eluru district and subsequently extended to several other districts on a phased programme. The results are not very encouraging and it is also stated that hereafter we may not be able to get much more by way of higher production in this area and therefore this aspect also requires re-examination. And in regard to certain areas in my district particularly in the Kaveli area, there are a large number of villages which have got adequate storage facilities but the only difficulty is they don't get water; much water is being used in Tenali when it is not in a position to be conserved or reserved in the reservoir. Therefore, I would submit that it is necessary that this water should also be utilised and the Kaveli scheme which has been in existence should be taken up and implemented this year. The scheme should have been commenced in the Third Plan itself and I expect that at least it would be completed in the first one or two years of the Fourth Plan period.

Thank you, Sir.

శ్రీ పి. నారాయణరెడ్డి (వడమల్‌పేట) :—అధ్యక్షా, వ్యవసాయశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను. ఎందుచేతనంటే ఆయన ఉపన్యాసంలో చెప్పిన అభివృద్ధి వ్యవసాయరంగంలో, చూపలేక పోతున్నారు. రైతులకు తగిన సమయంలో అప్పులుగాని, ఎరువులుగాని అందడంలేదు. సబ్సిడీ బావులను పేద రైతులకు ఇస్తామంటున్నారు. కాని ఇచ్చేది రెండువేలు మాత్రమే. దానితో వారు బావి త్రవ్వించుకోలేక పోతున్నారు. కొంతవరకు త్రవ్విన తరువాత అప్పు దొరకక నిలుపుతున్నారు. రికవరీ, వచ్చేసరికి మిగతా వున్న భూములు అమ్ముకొని వున్న సొమ్మంతా తెచ్చి ప్రభుత్వానికి చెల్లించవలసి వస్తోంది కాబట్టి దివాళా తీస్తున్నారు. కాని ఈ సబ్సిడీ బావులవల్ల రైతులు ఏమాత్రమూ బాగుపడటంలేదని చెప్పడంలో ఏమీ సందేహంలేదు. అందువల్ల, ప్రభుత్వం వారు బావులు త్రవ్వించి ఇవ్వాలి. లేకపోతే మూడువేల రూపాయలవరకు నిర్ణయించి అందులో

1500 రు.లు సబ్సిడీగా అనౌన్స్ చేయాలని కోరుతున్నాను. రెండవది, మా జిల్లాలో మేలు రకం విత్తనాల కేంద్రాలు రెండుచోట్ల పెట్టారు. అక్కడ గడ్డి తప్ప ఏమీలేదు. వాటివల్ల ప్రభుత్వానికి నష్టం. దీనివల్ల కొన్ని లక్షల రూపాయల నష్టం రాష్ట్రానికి వస్తున్నట్లు ప్రశ్నోత్తరాల సందర్భంలో చెప్పారు. కాబట్టి, రైతుకు ఆ భూమిని ఇచ్చి, కొంత డబ్బు ఇచ్చి, సబ్సిడీగా ఇచ్చి మేలురకం విత్తనాలు తయారు చేయిస్తే మంచి విత్తనాలు వస్తాయి, ప్రభుత్వానికి లాభం వస్తుంది కాబట్టి ఇది గుర్తించాలని మనవిచేస్తున్నాను. ట్రాక్టరులు–మరనాగళ్లు రైతులకు ఇస్తామంటున్నారు. మా జిల్లాలోనే 8 ట్రాక్టరులు, బుల్‌డోజర్లు వున్నాయి. కాని ఒక్కటికూడ సరిగా పనిచేయడంలేదు. అన్ని సిక్‌లో వున్నాయి అంటారు. మా తాలూకాలో ట్రాక్టరు, బుల్‌డోజరు ఎవరూకూడ చూడలేదు. సిక్‌లో వున్నాయని, వాటి పార్ట్స్ ఫారిన్‌నుంచి తెప్పించుకోవాలని చెబుతారు. వాటిని రిప్లేస్ చేసి కొత్తవి అయినా పెట్టించాలి. లేకపోతే వాటిని త్వరలో రిపేర్ చేయించడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. చిన్నతరహా నీటి వనరులు జిల్లా పరిషత్తుల ద్వారా, పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటుద్వారా రెవిన్యూబోర్డుద్వారా జరిపిస్తున్నాము అంటున్నారు. జిల్లా పరిషత్తులద్వారా జరిపించే పనులు నామమాత్రమే. 25 ఎకరాల ఆయకట్టులోపు మాత్రం జిల్లా పరిషత్తు చేయాలంటారు. అది సాధ్యపడడంలేదు. దానిని వంద ఎకరాలవరకు పెంచితేగాని పని జరగదు. పి.డబ్ల్యు. డిపార్టుమెంట చేయాలంటే జాప్యం అవుతోంది. జిల్లా పరిషత్తుకు వంద ఎకరాల అయకట్టువరకు పెంచుతూ ఉత్తరువులు, ఇప్పించాలని కోరుతున్నాను. ద్రాక్షతోటల అభివృద్ధికి పదివేల రూపాయలు ఇస్తామంటున్నారు ఎప్పుడు ఎక్కడా ఇచ్చినట్లులేదు. ద్రాక్ష అభివృద్ధికి దోహదం చేసేటప్పుడు దానికి తగిన మార్కెట్టు, కూడ ముందుగానే చూడాలి. నిన్న దానిని గురించి ప్రశ్నవస్తే మార్కెటు గురించి ఆలోచిస్తున్నాము. ఇంకా ప్రపోజలు ఏమీలేదు, ఏమి చేయాలో తెలియదు అన్నారు. ఏపంట అయినా రైతులకు ప్రోత్సాహం ఇస్తే దానికి తగిన మార్కెటుకూడ ఆటోమాటిక్‌గా, సైమల్టేనియస్‌గా చూడాలి గాని పండించే వరకూ నిద్రపోతూవుండి మార్కెటు తెలియదు అని రైతులను కష్టంలో పెట్టడం బాగాలేదు. పండించిన వస్తువుకు మార్కెటు వసతులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రైస్‌మిల్స్ వున్నాయి. మన ప్రభుత్వంవారు అప్పుడప్పుడు తలతోకలేని ఉత్తరువులు చేస్తుంటారు. ఇటీవల ఒక తీర్మానం చేశారు. 24–10–64 తరువాత కట్టిన రైస్ మిల్లులకు లైసెన్సు ఇవ్వకూడదు అని, ఇది చాల విరుద్ధంగా వుంది.

Under section 5 of the Rice Milling Industries Regulation Act, 1958 and Rule 3 of the Rice Milling Regulation and Licensing Rules 1959 a person has to obtain a permit before establishing new rice mill within the time allowed in the permit.

ఆ తేదీకి ముందుగా కట్టిన వాటికి లైసెన్సు ఇవ్వండి, మిగతా దాటికి వద్దు అన్నారు. దానివల్ల 400 రైస్ మిల్లుల అప్లికేషనులు లైసెన్సు కోసం సివిల్ సప్లయిస్ ఆఫీసులో పెండింగుగా వున్నాయి. 4–5 మంది హైకోర్టుకుపోయి రిట్‌వేసి తెచ్చుకున్నారు. అందరూ అట్లా వెళ్లడానికి శక్తిలేదు. ప్రభుత్వానికి ప్రజలడబ్బువుంది కాబట్టి రిట్ వేసుకోండి అంటారు కాని దీనివల్ల ప్రభుత్వానికి ప్రజలకు కూడ తీరని నష్టం. కాబట్టి ప్రభుత్వం దీనిని పునః పరిశీలించి తిరిగి లైసెన్సులు ఇవ్వాలని ఆశిస్తున్నాను.

ఆహార ధాన్యాలు మన రాష్ట్రంలో సరిపోయేవి ఉండి కూడా సరిపోవడంలేదు అంటున్నారు. ప్రభుత్వంవారు కల్పించిన కరువుతప్ప మరొకటి కాదు, inter-district free trade ఇస్తే మీరు నిర్ణయించిన కంట్రోలు ధరకంటే తక్కువ ధరకు సప్లయి చేస్తాంఅని వ్యాపారస్థులు అంటున్నారు. కె. జి. కి ఒకటి రెండు నయాపైసలు తగ్గుతుందని కూడా నేను challenge చేస్తున్నాను. ప్రాక్టికల్‌గా నెల్లూరు జిల్లానుంచి తెప్పించిచూచాము, మంత్రిగారికి కూడా తెలుసు, చెరుకు, పసుపు కడప జిల్లాలో ఎక్కువగా పండిస్తారు. వాటికి తగిన ధర నిర్ణయించక పోవడంవల్ల రైతులు చాలా దెబ్బతింటున్నారు. రైతులకు నిర్ణీతమైన ధర ఉంటేనేకాని మంచి స్థితికి రాలేరు ఈ సంవత్సరం పసుపు ధర తగ్గిపోయింది. ఎరువులకు మిగతా ఖర్చులకు సరిపోయే ధర కూడా పసుపులో వచ్చేట్లులేదు, ఇన్ని సంవత్సరాలుగా నిద్రపోయారు. ఇప్పుడైనా ఈ సమస్యను తీసుకుని commercial crops కు నిర్ణీతమైన ధర నిర్ణయించాలని మనవి చేస్తున్నాను. పట్టాలు సరిగా ఇవ్వడంలేదు. భూములకు పట్టాలు ఇస్తేనేకాని అధికాహారోత్పత్తికి తోడ్పడదు, conditional pattas ఇవ్వడంవల్ల ఆయకం పెట్టుకుని reclamationచేయడానికి బావులు త్రవ్వడానికి కాని అప్పులు పుట్టించు కోడం కష్టంగా ఉంది. Conditional pattas ను తీసివేసి పూర్తి హక్కులు ఇస్తే ఎక్కడైనా డబ్బు పుడుతుంది. దాని వల్ల అభివృద్ధి చేసుకోగలరు. Conditional pattas తొలగించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి లేనిది వ్యవసాయాభివృద్ధికాదు. మా తాలూకాలో బద్వేలు గ్రామానికి తప్ప ఎక్కడా విద్యుచ్ఛక్తిలేదు. చాలా సిగ్గు చేటుగా ఉంది. సంజీవరెడ్డిగారు బ్రహ్మానందరెడ్డిగారు చూచినపుడు కూడా చెప్పారు. మా వెనుకబడిన ప్రాంతాలలోని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసి ఆహారోత్పత్తికి తోడ్పడుతారని కోరుతున్నాను. కడప జిల్లాలో చెరుకు ఎక్కువగా పండిస్తున్నారు. మైదుకూరులో చెరుకు ఫ్యాక్టరీ ఇస్తామని చెబుతున్నారు. చిన్న ఖండసారి ఫ్యాక్టరీ ఎవరైనా పెట్టుకుంటామని వస్తే గవర్నమెంటు ప్రపోజలు ఉన్నది, అందువల్ల ఇవ్వడానికి లేదు అంటున్నారు. గవర్నమెంటు ప్రపోజలు ఉండవచ్చును, కాని అది చావదు, బ్రతుకదు, తొందరలో ఒక నిర్ణయం తీసుకొని చక్కెర ఫ్యాక్టరీ స్థాపిస్తారని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సీతయ్య గుప్త (బేగంబజారు) :—అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. కొంతమంది గౌరవ సభ్యులు rationing తీసి వేయాలని కొన్నిసలహాలు ఇచ్చారు. Food Corporation అవసరంలేదనే అభిప్రాయంఇచ్చారు. కానీ ప్రజాహిత రాజ్యంలో ఒకస్థిరమైన నిర్ణయం ప్రభుత్వానికి ఉండాలి. ఇప్పుడే ఒక నిర్ణయం పొరపాటు ప్రభుత్వం చేసినదేమో అనుకుంటున్నాను. అది levy ఎప్పుడు impose చేసామో తక్షణమే రెండుమూడు నెలలకు, మరల levy తీసివేసే ప్రయత్నం జరిగింది. ఈ క్లిష్ట పరిస్థితులలో levy తీసివేస్తే farmers దగ్గర rice mill owner control rate కు purchase చేయాలి. Rice mill owners కు farmers నుంచి control rate కు ఇప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందా ? తీసుకున్నపుడే ప్రభుత్వానికి సరిపోయేటంత వడ్లు చేతికి చిక్కుతుంది. మనకు harvest season పోయి రెండు మూడు మాసాలైనది. ఇప్పుడే క్లిష్ట పరిస్థితి ఉన్నది, ఇంకా lean months వచ్చినప్పుడు ప్రభుత్వం ఏ ప్రకారం చేయగలుగుతుందో ఇప్పటికు బాగా ఆలోచన చేసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ కొన్ని లక్షల టన్నులను ప్రతి సంవత్సరం export చేస్తోంది. ఇక్కడే బియ్యానికి ఇంత కష్టంగా ఉంటే ఏ ప్రకారం

ప్రజలకు నచ్చచెప్పగలమో బాగా ఆలోచన చేసుకోవాలి, Food Corporation తీసి వేయాలని నేను చెప్పను. దానికి ఎంత మోనాపలి ఇచ్చారో అదిలేకుండా Food Corporation జరుగదనే thinking ఉన్నది. అయినప్పటికి దానికి ఒక limit ఉంటుంది. రెండు ఏళ్ల క్రితం రేషనింగ్ రాక పూర్వం రు. 76 లు 25 పైసలు wholesale వారు అమ్మితే 79–90 city లో retailarsకు consumers ఇచ్చేవారు. ఈనాడు Food Coporationకు రానే 84–74 పైసలకు consumers కు అమ్ముతున్నారు. తొమ్మిది రూపాయిలు ధర ఎక్కువ చేసి consumersకు అమ్ముతున్నారు. అసలు Food Corporation ను ఏర్పాటు చేసినది ఎందుకు ? వ్యవసాయ దారుల వద్ద తక్కువ ధరలకు కొని వ్యాపారస్థులు అధిక లాభాలు సంపాదిస్తున్నారు కాబట్టి ఈ middlemen ను ఎంతవరకు దూరం చేయమో అంతవరకు consumers కు కాని farmers కు కాని ఏ మాత్రం లాభకరంగా ఉండదు అనేఉద్దేశంతో Food Corporation ను ఏర్పాటు చేసామని మరచి పోవద్దు, దీనికి unlimited powers ఉన్నాయి. రేషనింగ్ దుకాణాలలో ఈ మధ్య ధర పెంచిన తరువాత గెజెటు నోటిఫికేషన్ కూడా లేదు. రాష్ట్రంలోని ధరలు నిర్ణయించే అధికారం కూడా Food Corporation కు ఉందా అనేది ప్రభుత్వం ఆలోచించాలి. All India level లోను పార్లమెంటులోను ఎన్నో చర్చలు జరుగుతున్నాయి,—Zonal system ను వుంచాలా, అక్కర లేదా అనే విషయమై, మనం ఎప్పుడయితే రేషనింగ్ పెట్టామో zonal system ను ఎందుకు తీసివేయకూడదు? ప్రజాహిత రాజ్యం కదామనది. పంజాబులోబస్తా రు. 50 లు సెనగపప్పు అమ్మితే హయిదరాబాదులో రు. 140 లు అమ్ముతున్నారు. ప్రభుత్వం అనవచ్చు—అక్కడకు వెళ్లి కొన్ని టన్నులు సెనగ పప్పు తెచ్చి ఇక్కడ రిటేలు షాపు ద్వారా అమ్మిస్తున్నామని, ఎవరికి చేస్తున్నారు—పెద్ద పట్టణాలలో కొన్ని లక్షల మందికి చేస్తున్నారు. తదితర గ్రామాలలో pulses ధర ఎట్లా ఉంది. ఒకే దేశంలో ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి క్వింటాల్ కు 80,90 రూపాయలు వ్యత్యాసం ఉంది. అప్పుడప్పుడు ప్రభుత్వం కొన్ని టన్నులు తెచ్చి రిటేలు షాపుల ద్వారా ఇస్తున్నాము అంటారు. city లో సక్రమంగా పప్పులు దొరకడం లేదు, Food Corporation ఏర్పాటుచేసాము కాబట్టి అంతా స్వర్గం చేస్తుంది, న్యాయం చేస్తుంది, మంచిగా నడుస్తుంది అనే సిద్ధాంతం మీద ఉంటే సరిపోదు. ఎట్లా పని చేస్తున్నదో జాగ్రత్తతో చూడాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను, వేరే ప్రదేశాలనుండి ఇక్కడకు సరుకులు దిగుమతి చేస్తున్నపుడు Food Corporation కో ఆపరేటివ్ సొసైటీలకు ఇస్తే administration charges రు 8 లు అందులో వేస్తున్నారు. consumer పై చాలా భారంగా ఉంది. దానిని తక్షణమే తీసివేయాలని మనవిచేస్తున్నాను. Food Corporation rice millowners వద్ద సరుకు delivery తీసుకున్నప్పుడు నాణ్యంగా లేదని చెడ్డ సరుకు అని మూడు నాలుగు రూపాయలు కోసుకుంటున్నారు. తప్పకుండా చేయవలసిందే. సరుకు నాణ్యత లేనపుడు మంచి rice కానపుడు తగ్గించి ఇవ్వవలసిందే. చెడ్డ సరుకు కాబట్టి మూడు నాలుగు రూపాయలు తక్కువ ధరకు కొంటున్నపుడు ఆ rice ను consumers కు ఇచ్చేటప్పుడు అదే ధరకు కాకుండా ఎక్కువధరకు ఎందుకు ఇస్తున్నారు ?

Food Corporation కు ప్రభుత్వం ఒక instruction ఇవ్వాలి. Food Corporation "no loss no profit" అని చూడాలని లాభం సంపాదించడానికి

గాని ఇంత గొప్ప స్టాకుపెట్టి నడిపించడానికి ఉద్దేశ్యములేదని కూడా గ్రహించుకోవాలి. ఇంకొక విషయం. మినిష్టరుగారు లేరు. ఇక్కడ ఉంటే చాలా బాగుంటుంది. Cold storage విషయం మొన్నకూడా చెప్పాను జనరల్ డిస్కషన్‌లో. అగ్రికల్చరు మార్కెట్సు సికిందరాబాదు హైదరాబాదులో ఉన్నవని అందరికి తెలిసిన విషయమే. ఇప్పుడు రెండు మూడు నాలుగు మాసాల క్రితం వెజిటబుల్ ఇక్కడ రెగ్యులేటు చేశారు. చేసినప్పుడు concerned Minister అక్కడ ఉన్నారు. Wholesalers అందరూ నల్ల జండా తీసుకు వచ్చారు ఇది మేము కానీయము అని. ఎంతో కష్టపడి ఎటువంటిని వెజిటబుల్ వారికి fruit వారికి promise చేసినాము cold storage కట్టిస్తామని. ఇక్కడ వెజి టెబుల్ మార్కెట్సు సెకెందరాబాదులో ఒకటి జాంబాగ్‌లో ఒకటి సబ్జిమండిలో ఒకటి మిరియాలమండిలో ఒకటి ఉన్నది. దానిలో ఆరు లక్షల రూపాయిల సరుకు ప్రతి దినం వస్తుంది. ఉల్లిగడ్డ వస్తుంది. పండ్లు వస్తాయి కూరగాయలు వస్తాయి. వ్యవసాయదార్లకు లాభకరంగా ఉండేటట్లు చేస్తామని అగ్రికల్చరు మార్కెటు కమిటీ దానికోసం ఉంచి పెట్టున్నాము. మార్కెట్సు కమిటీ తన డబ్బుతో cold storage 250 టన్నులు capacity ఉన్నది కట్టిస్తామని తీర్మానం చేసినది. మోజంజాహి మార్కెట్సు దగ్గర కొంత land gift గా ఇచ్చారు ఒక సొసైటీవారు. ఆ land తీసుకుని టెండర్లు కాల్ ఫర్ చేసి మంజూరికై concerned Minister గారికి పంపించినాము. వారు అన్నది ఏమిటంటే అప్పుడు బలరామిరెడ్డిగారు ఉన్నప్పుడు సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఒక ఉదేశము వచ్చింది. మేము ఒకే జాగాలో 600 టన్నులు 800 టన్నులు పట్టేది కడుతున్నామని చెబుతున్నారు. 60 టన్నులు పట్టేదిగాని 800 టన్నులు పట్టేదిగాని ఏదో ఒక స్థలంలో కడితే సిటిలో సబ్జీమండి నుంచి ఉస్మాన్‌గంజికి 4 మైళ్ళు అవుతుంది మిరియాలంమండినుంచి హిమాత్ నగర్ కు పోతే 5 మైళ్ళు అవుతుంది. పదిమైళ్ల సిటి ఉంటే ఏదో ఒక జాగాలో cold storage పెట్టి farmers కి లాభం చెందజేస్తామంటే ఎంత వరకు వాస్తవంగా ఉందో ఆలోచించాలి. ప్రతిదినం cold storage కి నాలుగుమైళ్లు తీసుకువెళ్లి నాలుగుమైళ్లు తీసుకురావాలంటే ఎన్నో కష్టాలను గురికావలసివస్తుంది. transport ఖర్చవుతుందని concerned Minister గారిని అయితే ఆయన తన అసమర్థతను తెలియజేసు చేయజాలము సెంట్రల్ గవర్నమెంటు ఆర్డర్సు అన్నారు. నాకు అర్థం కావడంలేదు సెంట్రల్ గవర్నమెంటు ఆర్డరు ఏమిటి? మార్కెట్సు కమిటి కట్టడానికి ఇష్టంలేనట్లయితే గవర్నమెంటు ఒకే స్థలం లో 800 టన్నులు పట్టేది కట్టేబదులు నాలుగు స్థలాలలో గవర్నమెంటుడబ్బుతో ఎందుకు కట్టకూడదు. ఆవిధంగా కడితే ఫార్మర్సుకి లాభకరంగా ఉంటుంది అని జనరల్ డిస్కషనులో మనవి చేశాను. అపుడు concerned Minister గారు లేకుండి ఆర్థికమంత్రిగారు ఆఫీసునుంచి రిపోర్టు తెప్పించుకుని 600 టన్నుల capacity ఉండాలన్నారు. ఈమధ్య కోఆపరేటివు సొసైటీకి వేరే ఇస్తున్నారు. individuals కి ఇస్తున్నారని తెలుస్తోంది. ఇవన్నీ ఇట్లా ఉంటే statutory body, corporate body, అయిన అగ్రికల్చరు మార్కెటు కమిటీ తనడబ్బుతో నాలుగు జాగాలలో cold storage కడతామంటే ఈ సంవత్సరం ఒక cold storage కి పర్మిషను ఇవ్వమంటే ఎందుకు ఇవ్వడంలేదు, ఇది కూడా ఆలోచించాలి. లేదా కేంద్ర ప్రభుత్వం వారిచేతనైనా కట్టించాలి. మార్కెటింగుబిల్లు నాలుగైదు సంవత్సరాలనుంచి పోయిన అసెంబ్లీనుంచి కూడా అప్పుడు concerned Minister బిల్లు

తెచ్చారు. సెలెక్టు కమిటీకి పోయింది రామచంద్రారెడ్డి ప్రైవేటు బిల్లు సుబ్బారెడ్డి గారు తెచ్చారు. cold storage లో ఉంచుకుంటారు. ఎప్పుడు produce వేస్తారు. మార్చి జూలైలలో వస్తుందన్నారు. ఇంకా ముందుకి పోతుందేమో జూను జూలై లలో వస్తుందో లేక ఇంకొక సంవత్సరం ఇట్లా చేస్తే మరల అయిదు సంవత్సరములు పడుతుంది. ఇది వ్యవసాయ దారులకు చాల క్షేమకరమైన బిల్లు. వ్యవసాయదారులకు మేలుచేసే బిల్లు. ఆంధ్రప్రదేశ్ లో రెగ్యులేటు అయితే వ్యవసాయదారులకు ఎంతో లాభకరంగా వుంటుంది. బాగా ఆలోచించి స్పీకరుగారు Business Advisory committee మీటింగులో నిర్ణయం తీసుకొని ఈ సెషనులోనే వచ్చేటట్లు చేయాలి. మార్కెటింగ్ స్కీమ్ ఉంది. కొన్ని వేలమంది ఉంటారు. వారికి మాత్రం సేల్సు మిగతా ప్రభుత్వోద్యోగులకు ఇచ్చినట్లు ఎందుకు ఇవ్వకూడదని అడుగుతున్నాను. concerned Minister గారు దానిపైన ఆలోచించాలి. స్కేలు వారికి ఇస్తే బాగా పనిచేస్తారు. స్కేలు లేదు కాబట్టి ఏమాత్రం efficiency లేదు. మెట్రిక్యులేషన్ చదువుకున్న ఉద్యోగి ప్రయివేటుగా బి.ఏ. చదివి ఎక్కడనో ఎక్కువ జీతం ఇస్తే పోతాడు, స్కేలు బాగా ఉంటే మార్కెటింగు కమిటీ పని చక్కగా నడుస్తుంది. మన దగ్గర "A" class market, "B" class market, "C" class market ఈ ప్రకారంగా మార్కెట్లున్నాయి. ఒక్కరూ గెజిటెడ్ ఆఫీసరులేరు. ఇన్ని లక్షల రూపాయలు మార్కెటింగు కమిటీ వ్యవహారం చేసుకుంటే దానిలో ఒక గెజిటెడ్ ఆఫీసరైనా లేరు. 200 రూపాయలు 150 రూపాయలు ఇస్తే ఆఫీసరుపని ఏమిచేయగలుగుతాడు. సమయములేదు కాబట్టి ఇంకొకసారి చెబుతున్నాను. మార్కెటింగు బిల్లు రావాలి. cold storage వ్యవసాయదారులకు ఎక్కడ లాభకరంగా మార్కెట్లు ఉంటే అక్కడ పెట్టాలి. సెంట్రలు గవర్నమెంటువారు వేరే కడితే capacity లేదనుకుంటే ఇక్కడ వెజిటబుల్ మార్కెట్టువారు కోరినట్లుగా ఒక cold storage కిఅయినా పర్మిషను ఇవ్వాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, ప్రభుత్వంవారు ఎప్పుడు చూసినా మాది రైతులప్రభుత్వం రైతులకు సహాయం చేయడానికి ఉద్దేశించి ఉన్నాము ఏది చేసినా రైతుల కొరకని కబుర్లు చెబుతూంటారు. అధ్యక్షా, ఆహారసమస్యపైన మంత్రిగారు ప్రకటన చేస్తారేమో ధరల విషయమై మాట్లాడతారేమోనని ఆశించాను. కాని ఏమీ చెప్పలేదు. ధరలు నిర్ణయించడంలోకూడా రైతులనోరు కొట్టాలని వ్యాపారస్థులకు ఇచ్చారు. consumer ల నోరుకొట్టి వ్యాపారస్థుల ధరలు పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేశారు ఇది అన్యాయమని అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తెచ్చామని చెబుతున్నాను. ఒక ప్రక్కన మేమంతా రైతుల హితులం. నేను రైతుని నాకు తెలుసు అని సుబ్బారెడ్డిగారు చెబుతూంటారు. ధాన్యం బస్తా క్వింటలు ధర 39 రూపాయలు. దానికి pur-chase tax 17 పైసలు turnover tax 10 పైసలు handling 1.25 పైసలు handling charges ఒక రూపాయి వేసుకొంటే 42.52 ప్రభుత్వ లెక్క ప్రకారం వారికి ధర నిర్ణయించారు. అదే పరిస్థితులలో రు. 42.52 ల క్వింటలు ధాన్యానికి ఎన్ని బియ్యం వస్తాయో ఇంతవరకు ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోతున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారం అదనపు దిగుబడి వస్తుందన్నారు. కో ఆపరేటివు ఫ్యాక్టరీలు పెడుతున్నాము ఎక్కువ దిగుబడి వస్తుంది జపానునుంచి పరికరాలు దించుతున్నామని చెబుతున్నారు,

ఆంధ్రలో సుమారు 68 నుంచి 75% దిగుబడి అవుతుందని నిర్ణయించారు. దానిని 69 అన్నారు. ఇప్పుడు 68 అంటున్నారు. ఎందుకు దిగుబడి తగ్గించారు. ధాన్యం ధర తక్కువ నిర్ణయించి బియ్యంధర ఎక్కువ నిర్ణయించవలసిన అవసరం ప్రభుత్వానికి ఏమి వచ్చింది. ఒక ప్రక్కన రైతులను ప్రోత్సహించాలి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి అవసరంవస్తే సబ్సిడి అయినా ఇచ్చి అమెరికానుంచి ఇతర దేశాలనుంచి ఎక్కువ ఖరీదుకి కొని నష్టం భరించడానికి సిద్ధపడు తున్నారు. దేశంలో పంటలు పండించాలి రైతాంగానికి కావలసిన సబ్సిడి అయినా ఇచ్చి ఎక్కువ పండించేటట్లుచేసి కిట్టుబాటు ధర ఇచ్చి తక్కువధరకు అమ్మవలసిన అవసరముంది. అది పోయి రైతులకు తక్కువ ఇస్తున్నారు. వ్యాపారస్తుల మీద ప్రేమో అభిమానమోగాని బియ్యం ధర పెంచుతున్నారు. 42.52 యజమానికి అవుతుంది 44.52 బియ్యానికి వస్తుంది. అదే విధముగా నూకలు 2% దానిమీద 90 పైసలు. తవుడు 3% దాని ఖరీదు 90 పైసలు చిట్టు 32 పైసలు వేసుకుంటే రు. 47.3 లు చిట్టి రావడానికి అవకాశంఉంది. ధాన్యం ధర రు. 42.52 లు అయితే దానిలో వచ్చింది ఒక క్వింటాల్వ ధాన్యం వ్యాపారస్థుడు మిల్లు యజమాని ఆడి అమ్మితే లాభం రు. 4.51 లు వస్తుంది ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇంతలాభము మధ్య దళారీలకు ఎందుకు ఇవ్వవలసిన అవసరము ఏర్పడినది వ్యాపారస్తుల పైన ప్రభుత్వానికి అభిమానమో ప్రేమో లేకపోతే ఎందుకు ఇవ్వాలని అడుగుతున్నాను. లతని పెట్టు బడికి వడ్డీకి కావలసినంత తగ్గించినప్పటికి ప్రతి క్వింటలుకు రు. 4.51 పై మార్జిన్ ఇవ్వవలసిన అవసరంలేదు. దాన్ని తగ్గించి ఆధర రైతుకు ఇవ్వవలసిన అవసరమువుంది. అది చేసినప్పుడే రైతులలో ఈ ప్రభుత్వము అంటే కొంత ఉత్సాహము అభిమానము కలుగడానికి అవకాశము వుంటుంది. అది రానంతకాలము వ్యాపారస్తుల ప్రభుత్వముగానే వుండిపోతుంది. రు. 63.45 పైసలకు ఈనాడు అమ్మాలని నిర్ణయించారు రు. 63.45 పైసలతోపాటు 64 పైసలు sales tax, turn over tax 16 పైసలు. ఇక్కడకు తీసుకొని వచ్చేటప్పటికి సంచి రు. 1–90 పైసలు అని చెబుతున్నారు.

The House then adjourned till Half-past Eight of the clock on Monday,.the 7th March 1966.

[Appendix

అనుబంధము

1966–67 బడ్జెటు

డిమాండు నెం. XX వ్యవసాయం

మార్కెటింగు, గిడ్డంగులను గురించిన వివరణ

| | 1964–65 వాస్తవ లెక్కలు | 1965–66 సవరించిన అంచనాలు | 1966–67 బడ్జెటు అంచనాలు |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| మార్కెటింగు : | | | |
| " 31–వ్యవసాయం–కె. భారతదేశంలో మార్కెటింగు" | | | |
| ప్రణాళికేతర పథకాలు | 4,87,230 | 5,68,500 | 12,16,7000 |
| ప్రణాళికా పథకాలు | 3,74,775 | 6,00,000 | 3,00,000 |
| మొత్తం | 8,62,005 | 11,68,500 | 15,16,700 |
| గిడ్డంగులు : | | | |
| "96. పారిశ్రామికాభివృద్ధిపై పెట్టుబడి వినియోగం–ఆంధ్రప్రదేశ రాష్ట్ర గిడ్డంగి సంస్థకు వాటా మూలధన విరాళం | | 2.25,000 | 2,00,000 |

ఎ. మార్కెటింగు శాఖ

(మార్కెటింగు, గిడ్డంగులు)

బడ్జెటు వివరణ

ఎ. మార్కెటింగు :

1. వినియోగదారు చెల్లించిన ధరలో తనకు సక్రమంగా రావలసిన వాటాను ఉత్పత్తిదారు పొంది, వివిధ మధ్యవర్తుల బారి నుండి తనను తాను రక్షించుకొనే విధంగా వ్యవసాయోత్పత్తి, అమ్మకం, కొనుగోలు పద్ధతులను పునర్వ్యవస్థీకరించి, సంస్కరించడమే వ్యవసాయ మార్కెటింగు ఆశయం.

2. వ్యవసాయ పరిశ్రమకు తగిన ప్రతిఫలం ముట్టినప్పుడే ఉత్పత్తుల స్థాయీ ప్రమాణాలను బాగా కాపాడటం సాధ్యపడుతుంది. వ్యవసాయోత్పత్తికి తగిన సాధన సంపత్తి సమకూరడానికి దోహదం చేసే ఆర్థికపరమైన ప్రోత్సాహపు చర్యలకు ఇతర విషయాలతోపాటు సమర్థవంతమైన మార్కెటింగు వ్యవస్థకూడా అవసరం. మార్కెటింగును, ఉత్పత్తిని సమన్వయ పరచాలని గుర్తించడంవల్ల మన దేశమందలి ఇతర ప్రాంతాలలోను, విదేశాలలోను మాదిరే ఆంధ్ర ప్రదేశ్‌లోని ఇటీవలి ఆర్థిక విధానాలు ప్రభావితమై, మార్కెటింగు పద్ధతిలో వివిధ అభివృద్ధులను సాధించడానికి దోహదంచేకూరింది. మార్కెటింగు వ్యవస్థ అసమర్థంగా ఉన్నట్లయితే అది వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధించడం కోసం మనం చేస్తున్న కృషికి పెద్ద ఆటంకంగా పరిణమించగలదు. కనుక మార్కెటింగు రంగానికి తగిన ప్రాధాన్యత నివ్వాలి.

3. మార్కెటింగు అన్నది విస్తృతమైనదేకాక క్లిష్టమైనదికూడా. అందులో నిల్వ, క్రమబద్ధం చేయడం, ధరలు, ఆర్థిక విషయాలు, గ్రేడింగు మొదలైన కార్యకలాపాలు ఎన్నో ఉంటాయి.

4. మన రాష్ట్రంలో అధికంగా ఈ క్రింది విషయాలపై శ్రద్ధ వహించ బడుతున్నది:—

1. మార్కెట్లను క్రమబద్ధం చేయటం
2. గ్రేడింగు, ప్రమాణీకరణ
3. పరిపాలనా వ్యవస్థ
4. మార్కెటు సమాచారం
5. మార్కెటింగు విస్తరణ, ప్రచారం
6. ఎగుమతి విభాగం
7. గిడ్డంగులు

5. మార్కెట్లను క్రమబద్ధం చేయటం :

5.1 దేశ వాణిజ్య వ్యవస్థలో వ్యవసాయ మార్కెట్లు కీలక కేంద్రాలుగా ఉన్నాయి. వ్యవసాయోత్పత్తిని బహిరంగ పోటీలో సబబైన మార్కెటింగ్ చార్జీలకు లభ్యమవడానికి, తూకం సరిగా జరిగేట్లు చూడడానికి వీలు కల్పించడమే మార్కెట్ల శాసనం నిబంధనల క్రింద ఈ కేంద్రాలను క్రమబద్ధం చేయడంలో గల ఉద్దేశం. ఆంధ్ర ప్రదేశ్ 247 వ్యాపార కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 67 తెలంగాణా ప్రాంతంలోను మిగతా 180 ఆంధ్ర ప్రాంతంలోను ఉన్నాయి. 1930, హైదరాబాదు వ్యవసాయ మార్కెట్ల చట్టం తెలంగాణా ప్రాంతంలోని 61 వ్యాపార కేంద్రాలలో అమలులో ఉండగా, 1933, మద్రాసు వాణిజ్య పంటల మార్కెట్ల చట్టం ఆంధ్ర ప్రాంతంలోని 55 వ్యాపార కేంద్రాలలో అమలులో ఉన్నది.

5.2 హైదరాబాదు, సికిందరాబాదు, జంట నగరాల్లో పళ్ళ, కూరగాయల క్రయ విక్రయాలను కూడా 1965 జూన్‌లో, 1930, ఆంధ్ర ప్రదేశ్ హైదరాబాదు వ్యవసాయ మార్కెట్ల చట్టం క్రింద క్రమబద్ధం చేయడం జరిగింది. ఈ శాఖ సాధించిన విజయాలలో ఇది ప్రముఖమైనది. దీని ద్వారా మన రాష్ట్రం భారత దేశంలో పళ్ళ వ్యాపారాన్ని క్రమబద్ధం చేయడంలో ప్రథమ స్థానాన్ని, కూరగాయల వ్యాపారాన్ని క్రమబద్ధం చేయడంలో గుజరాతు తర్వాత అంటే ద్వితీయ స్థానాన్ని ఆక్రమించింది.

5.3 అన్ని వ్యవసాయ పంటలను, పశుగణాన్ని, పశుగణ ఉత్పత్తులను, మత్స్య పరిశ్రమను, అటవీ ఉత్పత్తులను ప్రకటించడానికి, ఆంధ్ర ప్రాంతంలో ఇంకా ఎక్కువ వ్యాపార కేంద్రాలను ఒకే విధంగా క్రమబద్ధం చేయడానికి గాను ప్రభుత్వానికి వీలు కల్పించే ఉద్దేశంతో "ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయోత్పత్తి, పశుగణ మార్కెట్ల చట్టం" అనే పేరుతో ఒక బిల్లు జాయింటు సెలెక్టు కమిటీ, ప్రాంతీయ సంఘం ఇటీవల చేసిన సిఫార్సులతోపాటు శాసన మండలి పరిశీలనలో ఉంది. ఈ యేడు ఈ బిల్లును చట్టంగా రూపొందించడంతో ఆయా పెంపకం దార్లకు, ఉత్పత్తిదార్లకు ప్రయోజనం చేకూర్చేందుకుగాను పశుగణం, తోట పంటల వ్యాపార కేంద్రాలతోపాటు ఆహార మార్కెట్లు ధాన్యంమార్కెట్లు అన్నీ ఈ చట్టం క్రిందికి రాగలవని ఆశించ బడుతున్నది.

6. గ్రేడింగు, ప్రమాణీకరణ :

6.1 సరుకు యొక్క నాణ్యత, పరిమాణం, శుభ్రతలను వీటికితోడు నాణ్యతకు సంబంధించిన ఇతర ముఖ్య లక్షణాలకు సంబంధించిన కొన్ని ప్రమాణాలనుబట్టి ఆయా సరుకులను ఎంపికచేయడానికి, వర్గీకరించడానికి అనుసరించే పద్ధతినే గ్రేడింగు అంటారు. ఈ పద్ధతివల్ల పంటదారుని ఉత్పత్తికి ఎక్కువ మార్కెటు అవకాశాలుండడమేకాక మంచి ధరకూడ లభిస్తుంది. కాగా కొనుగోలుదారుకు తాను చెల్లించే ధరకు నాణ్యమైన వస్తువులు లభిస్తాయి.

6.2 చట్టబద్ధమూ, వాణిజ్యపరమూ అయిన గ్రేడుల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సువ్యవస్థితమైన మార్కెటింగును పెంపొందించే నిమిత్తం వరంగల్లు, బాదేపల్లి, భువనగిరి, బైర్లావంటి ప్రధానమైన క్రమబద్ధ మార్కెటు కేంద్రాలలో వాణిజ్య గ్రేడింగును ప్రవేశపెట్టడంలో ఈ శాఖ గణనీయమైన అభివృద్ధిని సాధించింది. ఇంతవరకు ఈ కేంద్రాలలో సుమారు 4.60 లక్షల క్వింటాళ్ళ

ఆముదాలు, వేరుశనగ తదితరమైన వాటిని గ్రేడు చేయడం జరిగింది. ఈ గ్రేడింగువల్ల ఉత్పత్తిదారులకు రూ. 4.60 లక్షల అదనపు లాభం చేకూరింది.

6.3 మన రాష్ట్రంలో ఇంకా ఎన్నో సరుకులకు తోడు మార్కెటు చేయదగిన మిగులు నెయ్యి అధిక పరిమాణంలో వుండడం సంతోషకరమైన విషయం. ఈ నేతిలో ఎక్కువభాగం కలకత్తా, బొంబాయి, మద్రాసు, నాగపూరు నగరాలకు ఉత్తర హిందూస్థానంలోని అనేక ఇతర నగరాలకు ఎగుమతి చేయబడుతున్నది. ఎగుమతి చేసే నేతికి మంచి ధర లభించేటట్లు చూడడంకోసం కడపజిల్లా ముద్దనూరులోను, కృష్ణా జిల్లా విజయవాడలోను, తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటలోను రాష్ట్ర ప్రయోగశాలలు నెలకొల్పబడ్డాయి. సరసమైన చార్జీలను చెల్లించి ఆగ్‌మార్కు నిర్దేశాలక్రింద నేతిని గ్రేడు చేయించుకొని, ఆ నేతిని మంచిధరకు విక్రయించడంలో చిన్నతరహా ప్యాకర్లకు, ఉత్పత్తిదారులకు ఈ ప్రభుత్వ ప్రయోగశాలలు తోడ్పడుతున్నాయి.

6.4 ఇంతేకాకుండా పంటదార్లలో గ్రేడింగు దృష్టిని పెంపొందించడానికిగాను, రైతుల స్థాయిలో గ్రేడింగు పథకం ప్రతిజిల్లాలోనూ అమలు పరచడంకూడా జరిగింది. రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో బెల్లం, మిర్చి, జనపనార, పసుపు, వేరుశనగ, ఆముదాలు, పొగాకు, జనుము మొదలైన అనేక వస్తువులు గ్రేడింగు చేయబడుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంతవరకు గ్రేడు చేసిన 15 లక్షల క్వింటాళ్ల సరుకును అమ్మడం వల్ల అమ్మకం దార్లకు రూ. 18 లక్షలనుండి రూ. 20 లక్షల వరకు లాభం చేకూరినట్లు అంచనా వేయబడింది.

7. పరిపాలనవ్యవస్థ :

7.1 మార్కెటింగుశాఖ విస్తరణకు 1962 లో ఒక పథకం మంజూరు చేయబడింది. 1962 కు పూర్వం రాష్ట్రంలో మొత్తం 7 ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టర్ల కార్యాలయాల్ను మాత్రమే ఉండేవి. క్రమబద్ధ మార్కెట్ల సంఖ్య పెరగడం వల్లను, గ్రేడింగు, ప్రచారాలకు సంబంధించిన వివిధ రంగాలలో మార్కెటింగుశాఖ కార్యకలాపాలు అధికం కావడంవల్లను శాఖ కార్యకలాపాలపై నియంత్రణ వహించి వాటిని సమన్వయపరచే నిమిత్తం మరో మూడు ప్రాంతీయ కార్యాలయాలుకూడ ఏర్పాటు చేయబడ్డాయి.

ఉత్పత్తిదారు—అమ్మకందారుకు అత్యంత ప్రయోజనకరంగా ఉండేటట్లు గ్రేడింగు కార్యకలాపాలను రాష్ట్రవ్యాప్తంగా పెంపొందించడమేకాకుండా పెక్కువ్యాపార కేంద్రాలను మార్కెట్ల శాసనం క్రిందకు తీసుకురావడానికి ఈ మూడు అదనపు ప్రాంతీయ కార్యాలయ యూనిట్లు ఎంతగానో తోడ్పడ్డాయి.

8. మార్కెటు సమాచారం :

8.1 ధరలు ధరల తీరు తెన్నులు, సరుకులరాక మున్నగువాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడమే ఈ పథకం ఉద్దేశం. మార్కెటింగుశాఖ విడుదలచేసే దిన, వార, నెలసరి బులిటన్లలో ఈ సమాచారం పొందుపరచబడుతుంది. రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు ఆయా కాలవ్యవధులలో ఆహార విధానాలను రూపొందించడానికి అవసరమయ్యే వివరాలు వీటిద్వారా లభిస్తాయి. ఇంతేకాకుండా, ఉత్పత్తిదారు—అమ్మకందారు తన ఫలసాయాన్ని లాభసాటి ధరలకు విక్రయించడంలో తోడ్పడే నిమిత్తం ఆకాశవాణి

విజయవాడ, హైదరాబాదు కేంద్రాలనుంచి ప్రతిరోజూ గ్రామస్తుల కార్యక్రమంలో జరిగే ప్రసారాలకు కూడా ఈ సమాచారం ఉపకరిస్తుంది.

8.2 ఈపథకంక్రింద 41 రకాల వ్యవసాయ సరుకులకు సంబంధించిన ఈ వివరాల సేకరణ 120 వ్యాపార కేంద్రాలలో జరుగుతున్నది. ఇప్పటివరకు 50 మంది పూర్తికాలం పనిచేసే ధరల రిపోర్టర్లను నియమించడం జరిగింది.

9. మార్కెటింగు విస్తరణ—ప్రచారం :

9.1 ప్రచుర, ప్రచారాలద్వారా ఈశాఖ కార్యకలాపాలను అభివృద్ధిపరచే నిమిత్తం మార్కెటింగు విస్తరణ పథకం 1964–65 లో ప్రారంభించబడింది. వ్యవసాయ ఫలసాయాన్ని క్రమబద్ధమైన మార్కెట్లలో విక్రయించటంవల్ల చేకూరే ప్రయోజనాలను గురించి, ఉత్తమమైన మార్కెటింగు పద్ధతులను గురించి ఉత్పత్తిదార్లకు తెలియజేయడం ఈ పథకంయొక్క ఉద్దేశం. స్వయంగా కలుసు కోవడంద్వారాను, బహిరంగ సభలు, కరపత్రాలు, ఫిలిం ప్రదర్శనలు, బుర్రకథలు మున్నగునవి ఏర్పాటు చేయడంద్వారాను అన్ని జిల్లాలలోను అవసరమైన ప్రచుర, ప్రచార కార్యక్రమం తీవ్రతరంగా కొనసాగింపబడుతున్నది. ఈపథకం 1966–67 లో కూడ కొనసాగుతుంది.

10. ఎగుమతి విభాగం :

10.1 మన రాష్ట్రంలో ఎగుమతి చేయదగ్గ మిగులు వ్యవసాయ ఫలసాయం, తోటల ఫలసాయం విస్తారంగా లభ్యమవుతున్నది. మన రాష్ట్రంనుండి ఏటా 16 నుండి 18 కోట్ల రూపాయల విలువగల సాగాకు ఎగుమతి అవుతున్నది. అది మనదేశానికి ఎంతో విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జించి పెడుతున్నది. ఉత్పత్తిదార్ల, వర్తకుల మిగులు వస్తువులకు సరసమైన మంచి ధర లభింపచేయడం కోసం దిగుమతి చేసుకునే దేశాలతో మన రాష్ట్రంలోని వర్తకులు, ఉత్పత్తిదార్లు ప్రత్యక్ష వ్యాపార సంబంధాలు నెలకొల్పుకునేటట్లు చేయడానికి ఈశాఖ అవిరళంగా కృషిచేస్తున్నది. మన రాష్ట్రంలో లభ్యమవుతున్న మిగులు పండ్లను ఎగుమతి చేయడంకోసం ఈశాఖ తీసుకొన్న చర్యల ఫలితంగా మచ్చుకు పంపిన మామిడి, ద్రాక్ష, నిమ్మపండ్ల నాణ్యతను విదేశాలు ఎంతో మెచ్చుకొన్నాయి. వీటి విషయంలో బ్రిటన్ చూపిన ఆసక్తి ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నది.

10.2 ఇంతేకాకుండా మనరాష్ట్రంలో విస్తారంగా లభ్యమవుతున్న మిగులు అరటిపండ్ల, ఇతర పండ్ల ఎగుమతులను ప్రోత్సహించే నిమిత్తం మద్రాసులో స్థాపించబడిన అరటి, తదితర పండ్ల అభివృద్ధి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు పెట్టుబడిపెట్టింది. మన రాష్ట్రంనుండి, ఇతర దక్షిణ రాష్ట్రాలనుండి పండ్ల ఎగుమతి చేయడానికి ఈ సంస్థ విదేశీ మార్కెట్లను అన్వేషిస్తున్నది.

బి. గిడ్డంగులు

మన దేశ ఆర్థిక వ్యవస్థకు రెండు ముఖ్యావసరాలు కావలసి వున్నాయి. అవి—(1) నిల్వచేయడంలో నష్టం వాటిల్లకుండా సరకులను శాస్త్రీయపద్ధతుల్లో నిల్వచేయవలసిన అవసరం ప్రస్తుతం, ఆ నష్టం, ఉత్పత్తిలో 5%కు తగ్గవట్లు అంచనా వేయబడింది. (2) ఉత్పత్తిదార్లకు మంచిధర

వచ్చేటంతవరకు వేచి వుండగలిగే స్తోమతను చేకూర్చే నిమిత్తం సులభ పద్ధతిలోను, తక్కువ రేటుపైన పరపతి సౌకర్యాలు కల్పించవలసిన అవసరం. ఈ అవసరాలను తీర్చడమే గిడ్డంగి పథకం ఉద్దేశం. ఈ ఉద్దేశాన్ని దృష్టిలో వుంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, 1956 వ్యవసాయోత్పత్తి (అభివృద్ధి, గిడ్డంగులు) సంస్థల చట్టంలోని 28 వ విభాగం క్రింద కేంద్ర గిడ్డంగిసంస్థ, రాష్ట్ర గిడ్డంగి సంస్థలను ఏర్పాటు చేశాయి. పై చట్టాన్ని 1662, గిడ్డంగి సంస్థల చట్టంగా సవరించడంజరిగింది)

ఆంధ్రప్రదేశ రాష్ట్ర గిడ్డంగి సంస్థ అధికృత వాటా మూలధనం రెండుకోట్ల రూపాయలు. 1965 మార్చి ఆఖరుకు కేంద్ర గిడ్డంగి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం సమాన దామాషాలో మొత్తం రూ. 29.7 లక్షల వాటా మూలధనాన్ని జారీచేశాయి ఆ ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆ గడువు వరకు రూ. 14.85 లక్షలు మూలధనం క్రింద ఇచ్చింది. 1965-66 లో జారీ చేయబడిన మరికొంత వాటా మూలధనానికి గాను 1966 మార్చికి ముందే రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.25 లక్షలను కేంద్ర ప్రభుత్వం రూ. 2.25 లక్షలను ఇవ్వగలవని ఆశించబడుతున్నది.

1966-67 లో నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపర్చే నిమిత్తం కేంద్ర గిడ్డంగి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 4.00 లక్షల (ఒక్కొక్క దానికి రు. 2.00 లక్షల చొప్పున) లదనపు వాటా మూలధనం జారీ చేయబడుతుంది.

1966 మార్చి నెలాఖరుకు ఈ సంస్థక్రింద 37 గిడ్డంగులు. 100 ఉప గిడ్డంగులు పని చేస్తూ వుంటాయి ఇవి కాక మన రాష్ట్రంలో కేంద్ర గిడ్డంగి సంస్థ స్థాపించిన గిడ్డంగులు 14 ఉన్నాయి. ఇదివరకే స్థాపించిన వాటిని పటిష్టం చేయటానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్న విధానాన్ని పురస్కరించుకొని క్రొత్త గిడ్డంగులను ప్రారంభించడంలేదు. ఈ సంస్థ 1964-65 లో మొత్తం 96.572 మెట్రికు టన్నుల ఆహార ధాన్యాలు మొదలైన వాటిని గిడ్డంగులో నిల్వచేసుకోడాన్ని ఆమోదించింది. క్రొత్తగా ఏర్పాటు చేసిన భారత ఆహార సంస్థ తన నిల్వలను మన రాష్ట్ర గిడ్డంగి సంస్థకు చెందిన గిడ్డంగులలో నిల్వచేస్తూ వున్నందున ఈ ఏడు వచ్చే ఏడు లక్ష టన్నులకు పైగా నిల్వ చేసుకోడం జరగ గలదని ఆశించబడుతున్నది. మొత్తం 8,170 మెట్రిక్ టన్నుల నిల్వశక్తితో 1965 డిసంబరు మాసాంతానికి గిడ్డంగి సంస్థ 8 కేంద్రాలలో గోదాముల నిర్మాణం పూర్తిగావించింది. 1966 మార్చి మాసానికి మూడు కేంద్రాలలో మొత్తం 3,900 మెట్రిక్ టన్నుల నిల్వశక్తి కలిగివుండే నిర్మాణాలు పూర్తి అవుతాయి. ఇంకా 11,700 మెట్రిక్ టన్నుల నిల్వ శక్తిని సమకూర్చుకోవడం కోసం 9 క్రొత్త కేంద్రాలలో నిర్మాణపు పనులు త్వరలో ప్రారంభమవుతాయి. ఈ కేంద్రాలలో సంస్థ ఇదివరకే స్థలాలను సేకరించింది. 1966-67 లో గోదాముల నిర్మాణంపై రూ. 10,82,000 లు ఖర్చు పెట్టడానికి సంస్థ నిర్ణయించింది.

మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి కొనుగోలుచేసిన గోదాములతో సహా సంస్థకు స్వయంగా ఉండే నిల్వశక్తి 14,570 మెట్రిక్ టన్నులు. ఇదికాక ఇంకా 11,700 మెట్రిక్ టన్నుల నిల్వశక్తిని చేకూర్చుకోడానికి పనులు చురుకుగా జరగగలవు.

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో మొత్తం 40,000 మెట్రిక్ టన్నుల నిల్వ శక్తిగల గోదాములను నిర్మించడంద్వారా నిల్వశక్తిని పెంపొందించడం కోసం సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గోదాముల నిర్మాణాన్ని చేపట్టడానికి ఉద్దేశిస్తున్నది.

1962, గిడ్డంగి సంస్థల చట్టం (1962లో 58వ కేంద్ర చట్టం) లోని 2 వ విభాగం క్రింద కేంద్ర, రాష్ట్ర గిడ్డంగి సంస్థలలో నిల్వ ఉంచడానికి వీలుగా పొగాకును ప్రకటిత వస్తువుగా ప్రకటించే నిమిత్తం ఒక శాసనం చేయవలసిందని భారత ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ 27–3–64 వ, శాసన పరిషత్తు 28–3–64 వ తీర్మానాలు చేసిన విషయం గౌరవ సభ్యులకు విదితమే. పార్లమెంటు 1965 గిడ్డంగి సంస్థల (అనుబంధ) చట్టాన్ని (1965 లో 12వ చట్టం) చేసి గిడ్డంగులలో నిల్వలకుగాను పొగాకు, లక్క, ఉన్నిని ప్రకటిత వస్తువులుగా ప్రకటించింది.

1965 మార్చి మాసాంతానికి వచ్చిన రూ. 75,304 ల మొత్తం నష్టం 1965–66లో భర్తీ చేయబడుతుంది. రానున్న సంవత్సరాలలో సంస్థ లాభంతో నడుస్తుందని ఆశించబడుతున్నది.

అనుబంధము

1966–67 సంవత్సరానికి పశు సంవర్ధనశాఖ

డిమాండును గురించి వివరణ

1966–67 బడ్జెటు అంచనాలలో "33–పశు సంవర్ధన" డిమాండు క్రింద ఖర్చు నిమిత్తం (ఓటుచేసిన) రు. 3,35,57,000 ల పైకం కేటాయించబడింది.

పశు సంపద విషయంలో దేశమందలి వివిధ రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ నాలుగవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. కోళ్ళు గొర్రెల సంఖ్య విషయంలో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రతాంబూలం. మన రాష్ట్రం గేదెల విషయంలో రెండవదిగాను, పశువుల విషయంలో ఆరవదిగాను వున్నది. పశు సంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకొక పెన్నిధి. వ్యవసాయానికి వెన్నెముక అది.

పశు సంవర్ధనశాఖ ప్రధాన ఆశయాలు అయిదు. అవి :

1. వ్యాధి నివారణ.
2. శాస్త్రీయ పద్ధతుల్లో పెంపకం.
3. సమతుల్యమైన ఆహారం.
4. సక్రమ నిర్వహణ.
5. పశుగణ ఉత్పత్తుల విక్రయావకాశాలను అధికం చేయడం.

వ్యాధి నివారణ :

అంటువ్యాధులు తదితరమైన వ్యాధులు సోకిన పశువులకు సత్వర చికిత్సా సహాయం అందజేయడమన్నది ఈ శాఖ ప్రధాన బాధ్యత. పశువుల ఆరోగ్యాన్ని అత్యున్నత స్థాయికితెచ్చి వాటి ఆయుర్దాయాన్ని అధికం చేయకుండా కేవలం వాటి సంఖ్యాబలాన్నిగాని సాణ్యతనుగాని పెంచినంత మాత్రాన మనం అభివృద్ధి సాధించలేము. ఈ లక్ష్య సాధనకోసం మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈశాఖ కొత్తగా 209 పశువైద్య సంస్థలను నెలకొల్పింది. 112 పశు ప్రథమ చికిత్సా కేంద్రాలను గ్రామీణ పశువైద్యాలయ స్థాయికి, 39 సంచార విభాగాలను, 21 సంచార వైద్యాల

యాలను చిన్న తరహా పశువైద్యాలయ స్థాయికి పెంచింది. గెజిటెడు డాక్టరును నియమించడం ద్వారా రెండు జిల్లా ఆసుపత్రుల స్థాయినికూడా పెంచడం జరిగింది. ఈ విధంగా పశు చికిత్సచేసే సంస్థల సంఖ్య 733 కు పెరిగింది. అందులో 33 సమగ్రమైన పశువుల ఆసుపత్రులు, 119 స్టేషనరీ పశువైద్యాలయాలు, 353 చిన్న తరహా వైద్యాలయాలు, 326 గ్రామీణ వైద్యాలయాలు ఈ సంస్థల మూలంగా శాఖ, వ్యాధి ప్రబలిన వ్యాధి ప్రాంతాలకు తక్షణమే వైద్యులను, మందులను పంపగలుగుతున్నవి, వ్యాధి నివారణకు సాధ్యమైన సమగ్ర చర్యలను తీసుకొంటున్నది.

పశువులకు తగిన సత్వర వైద్య సహాయం అందేట్లు చూడడం కోసం నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో మరో నాలుగు క్లినికల్ లేబరేటరీలు ప్రారంభించ బడతాయి. ప్రస్తుతమున్న పశువైద్య సంస్థలను పటిష్టంచేసి పునర్వ్యవస్థీకరించడం జరుగుతుంది.

పరిశోధనారంగంలో, పశువులకు కోళ్ళకువచ్చే వివిధ వ్యాధులకుగల కారణాలను గురించి హైదరాబాదులోగల వెటరినరీ బయోలాజికల్ పరిశోధనా సంస్థలోను, జిల్లా కేంద్రాలలోగల 13 క్లినికల్ లేబరేటరీలలోను పరిశోధనలు జరుగుతున్నాయి. చికిత్సకు, వ్యాధుల నిరోధానికి అవసరమైన చర్యలను తక్షణమే అమలు జరపడం కోసం క్షేత్ర సిబ్బందికి సూచించడం జరుగుతున్నది. నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో వ్యాధి పరిశోధనా విభాగాన్ని, రాణిఖేట్ వ్యాధి నివారణ విభాగాన్ని పటిష్టం చేయాలని, యాంటి లివర్ ఫ్లూక్ పథకాన్ని ఇపుడున్న నీటి పారుదల ప్రాజెక్టు ప్రాంతాలకు, క్రొత్తగా ఏర్పడనున్న ప్రాంతాలకు విస్తరింప జేయాలని, పశువుల గర్భ విరోధక పథకాన్ని ప్రారంభించాలని సంకల్పించబడింది.

వెటరినరీ బయోలాజికల్ పరిశోధన సంస్థకు అదనపు సిబ్బంది, సరంజామా మొదలైనవి సమకూర్చి, సూపర్నెంటు పదవిని డిప్యూటీ డైరెక్టరు హోదాకు పెంచడం ద్వారా దానిని పటిష్టం చేయడం జరిగింది. ఇప్పుడీ సంస్థ, రాష్ట్రమంతటా వ్యాధుల నివారణకు కావలసిన వివిధ రకాల మందులను క్షేత్ర సిబ్బందికి లభ్యం చేయగలుగుతున్నది.

శాస్త్రీయ పద్ధతుల్లో పశువుల పెంపకం :

వివిధ పథకాలక్రింద పశువుల పెంపకానికి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా వాటి నాణ్యతను, ఉత్పత్తి శక్తిని అభివృద్ధి పరచడం పట్లకూడా శాఖ తగు శ్రద్ధ వహిస్తున్నది. ఇందుకు సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలను దిగువ ఉదహరించడం జరిగింది.

(i) కీలక గ్రామపథకం :

మన ఆవుల, గేదెల పాల ఉత్పత్తి శక్తిని, కాడి ఎడ్ల సామర్థ్యాన్ని అధికం చేయడమే ఈ పథకపు ప్రధానోద్దేశం. సహజోత్పత్తికి కావలసిన మేలు రకపు జాతి ఆబోతుల కొరత తీవ్రంగా వున్నందున, ఉన్న కొద్ది ఆబోతులను పూర్తిగా వినియోగించుకొనే నిమిత్తం ఈ పథకం క్రింద కృత్రిమ గర్భోత్పత్తి విధానం అనుసరించ బడుతున్నది.

సంతానార్హమైన గోగణంలో 25 శాతం జాతి గోవులు కాగా ఇప్పటికి వాటిలో 6 శాతం వరకు మాత్రమే గర్భోత్పత్తి చేయడం జరిగింది. అయితే మిగతా 74 శాతం సంకర జాతి పశువుల

స్థాయిని పెంచాలంటే మొత్తం 25 శాతం గోగణానికి గర్భోత్పత్తి కలిగించడం ద్వారా మేలురకం ఆబోతులను తయారు చేయవలసి వున్నది. ఈ ఆశయాన్ని దృష్టిలో వుంచుకొని ఇంకా ఎక్కువ ప్రాంతాలలో, అధిక సంఖ్యలో ఆవులను, గేదెలను ఈ పథకం క్రిందకు తేవడానికిగాను మూడవ ప్రణాళికా కాలంలో కార్య కలాపాలను తీవ్రతరం చేయడానికి నాలుగువేల గ్రామ కేంద్రాలను, వాటిని విస్తృత పరచడానికి మరో నాలుగు కేంద్రాలను చేపట్టడం జరిగింది. ఇదికాక దియోని జాతి పశువులున్న ప్రాంతంలో, 10 ఉపకేంద్రాలతో కొత్తగా రెండు కీలక గ్రామ కేంద్రాలు ప్రారంభించ బడ్డాయి. రాష్ట్రమంతటా ఈ పథకాలు అమలు జరపడానికి, అన్ని స్థాయిలలోను కృత్రిమ గర్భోత్పత్తి కార్యక్రమాన్ని కొనసాగించడానికిగాను రెండవ ప్రణాళికలో స్థాపించిన రెండు వీర్య సేకరణ కేంద్రాలకు తోడు మరో ఆరు కేంద్రాలు కేంద్ర ప్రదేశాలలో నెలకొల్పబడ్డాయి. కృత్రిమ గర్భోత్పత్తి కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న సిబ్బందికి ఇందుకోసం ఏర్పాటుచేసిన ఒక శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇవ్వబడుతున్నది. 1966–67 లో ప్రస్తుతమున్న వీర్య సేకరణ కేంద్రాలను, శిక్షణ కేంద్రాలను పటిష్ఠం చేయాలని, ఒక్కొక్కదానికి పదేసి ఉపకేంద్రాలతో కొత్తగా రెండు కీలక గ్రామ కేంద్రాలను నెలకొల్పాలని సంకల్పించబడింది.

(ii) సాంద్ర పశుగణాభివృద్ధి పథకం :

హైదరాబాదు, విజయవాడ పాల షెడ్డు ప్రాంతాలలో సాంద్ర పశుగణాభివృద్ధి కార్యక్రమం 1964 నవంబరులో ప్రారంభించబడింది. వ్యవసాయ ప్యాకేజి కార్యక్రమం మాదిరిగా విస్తృత ప్రాతిపదికపై ఒక్కొక్క బ్లాకులో లక్ష ఆవులకు, గేదెలకు వర్తించేటట్లు ఆ కార్యక్రమం తల పెట్టబడింది. శాస్త్రీయ పెంపకపు పద్ధతులను, మేలురకం పోషక నిర్వహణ విధానాలను అనుసరించడం ద్వారా అయిదేళ్ళ కాలంలో పాల ఉత్పత్తిని 30 శాతం అధికం చేయడమే ఈ పథకోద్దేశం. లాభనష్టాలులేని ప్రాతిపదికపై, మిశ్రమ గ్రాసాన్ని సరఫరా చేయడంద్వారాను, నీటిపారుదల సౌకర్యాల్ని ఏర్పాటు చేసుకొనడం కోసం ఋణాలు ఇవ్వడంద్వారాను పశుగ్రాసాభివృద్ధికి, పాలకు నమ్మకమైన విక్రయావకాశం కల్పించడానికి ప్రత్యేక ప్రాధాన్యంఇవ్వబడింది. పాలషెడ్డు ప్రాంతాలలో పాలిచ్చే పాల సగటు దిగుబడిని ఆవుల విషయంలో 382 పౌండ్లనుంచి 520 పౌండ్లకు, గేదెల విషయంలో 1·117 పౌండ్లనుంచి 1,490 పౌండ్లకు పెంచాలని ఆశించబడింది. ఇందుకుగాను హైదరాబాదు, విజయవాడలలో గల రెండు సాంద్ర పశుగణాభివృద్ధి బ్లాకులు ఒక్కొక్కటి లక్ష ఆవులను, గేదెలను అభివృద్ధి పరచడంపై తమ కృషిని కేంద్రీకరిస్తున్నాయి. మిశ్రమ గ్రాసం తయారు చేసేందుకు హైదరాబాదు బ్లాకులో ఒకటి, విజయవాడ బ్లాకులో ఒకటి మొత్తం రెండు ప్లాంటులు నెలకొల్పేపని జరుగుతున్నది. ఈ మార్చి నెలాఖరుకు అవి పూర్తి అయి, ఆయా బ్లాకులలోగల పశువుల ఖామందులకు మిశ్రమం చేసిన గ్రాసాన్ని సరఫరా చేయగలుగుతాయి. పశువుల పెంపకానికి, పాల ఉత్పత్తికి అధికావకాశాలు కల్పించే ప్రగతి దాయక పథకాలలో ఇదొకటి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఇదెంతగానో తోడ్పడగలదు.

(iii) పశుగణ క్షేత్రాలు :

మేలురకం జాతి ఆబోతులను తయారుచేసే ఉద్దేశంతో పెంపకం. పోషణ, నిర్వహణల విషయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడానికిగాను పశుగణ క్షేత్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రస్తుతం

రాష్ట్రంలో అటువంటి క్షేత్రాలు 14 వున్నాయి. గత ఆరు సంవత్సరాలలో ప్రభుత్వ క్షేత్రాలలో ఉత్పత్తిచేసి పంపిణీచేసిన మేలురకపు ఆబోతుల సంఖ్య దిగువ రీతిగా వున్నది :

| సంవత్సరం | ఉత్పత్తిచేసి, పంపిణీ చేసిన ఆబోతుల సంఖ్య |
|---|---|
| 1959–60 | 115 |
| 1960–61 | 159 |
| 1961–62 | 190 |
| 1962–63 | 200 |
| 1963–64 | 210 |
| 1964–65 | 173 |

(iv) విత్తులు కొట్టడానికి సామూహిక కార్యక్రమం :

నాసిరకం ఆబోతులను తొలగించనిదే పెంపకపు కార్యక్రమాలు విజయవంతం కాబోవు. కనుకనే మామూలుగా క్షేత్ర సిబ్బంది నిర్వహించే పనికితోడు కేంద్ర సహాయంతో మూడవ ప్రణాళికా కాలంలో భారీ ఎత్తున విత్తులుకొట్టే కార్యక్రమం అమలుపరచబడింది. నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఈ పథకాన్ని విస్తృతం చేయ సంకల్పించబడింది.

సక్రమ నిర్వహణ :

వివిధ రకాల వ్యాధులకు గురికాకుండా వుండాలంటే పశువులను ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచవలసి వుంటుంది. అధికోత్పత్తికి సక్రమ వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ అన్నవి ప్రధానాంశాలు. పశుగణ క్షేత్రాలు, కోళ్ళు, గొర్రెలు, పందులు పెంచే క్షేత్రాలు. ఈ శాఖ నడుపుతున్న ఇతర చిన్న రకం యూనిట్లు అన్నీ ఆదర్శప్రాయము. ఆరోగ్యప్రదము అయిన వాతావరణంలో నిర్వహణ జరుపుతూ రైతులకు, పశువుల యజమానులకు ప్రదర్శన కేంద్రాలుగా ఉపకరిస్తున్నాయి. గోశాల అభివృద్ధి పథకంక్రింద ఉత్తమ గృహవసతులు, సక్రమ నిర్వహణ సౌకర్యాలు కల్పించడానికి గ్రాంట్లు ఇవ్వబడతాయి. హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాలలో చూడివైన ఎండిపోయిన పశువుల రక్షణకోసం ఒక క్షేత్రం స్థాపించబడింది.

మార్కెటింగు :

పశువులు, కోళ్ళు మొదలైనవాటి యజమానులకు తగిన ప్రతిఫలం ముట్టేట్లు, కొనుగోలుదారుకు నాణ్యమైన పదార్థాలు లభించేట్లు, చూడడంకోసం తగు మార్కెటింగు వసతులు కల్పించబడ్డాయి. గుడ్లు, కోళ్ళ ఉత్పత్తికి, మార్కెటింగుకు హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణాలలో ఏర్పరచబడిన మూడు కేంద్రాలూ, హైదరాబాదు విజయవాడలలోగల పాల ప్రాజెక్టు కోళ్ళు, గుడ్లు పాల, విక్రయానికి సంబంధించిన అవసరాలను పూర్తిగా తీర్చగలుగుతున్నాయి. అనువైన స్థలాలలో పశువుల మార్కెట్లను ఏర్పాటుచేసే విషయం పరిశీలనలో వున్నది.

కోళ్ళ అభివృద్ధి :

ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమం క్రింద గుడ్లు, కోళ్ల ఉత్పత్తి విక్రయ కేంద్రం ఒకటి హైదరాబాదులో ప్రారంభించబడింది. 1965–66 లో విజయవాడ, విశాఖపట్నంలో మరో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా అత్యంతావశ్యమైన అధికాహారోత్పత్తి కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొనేట్లు చేయడానికి ఈ పథకం బాగా తోడ్పడింది. ప్రజలకెంతో ఉపకారం చేస్తూ గుడ్లు, కోళ్ళ విషయంలో ధరలను స్థిరీకరించ గలిగింది పథకం.

ముఖ్య ఉపహారాలైన మాంసం, గుడ్ల పరిమాణాన్ని నాణ్యతను అధికంచేసి ఆహార పరిస్థితిని మెరుగు పరచడంకోసం శాఖ 4 ప్రాంతీయ కోళ్ళ క్షేత్రాలను, 19 జిల్లా కోళ్ళ క్షేత్రాలను, 4 కోళ్ళ విస్తరణ కేంద్రాలను నడుపుతున్నది. ఈ ఉద్దేశంతోనే మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 2 ప్రాంతీయ కోళ్ళ క్షేత్రాలను 3 జిల్లా కోళ్ళ క్షేత్రాలను పటిష్టం చేయడం, 2 సాంద్ర కోళ్ళ అభివృద్ధి బ్లాకులను ప్రారంభించడం, స్వదేశీ పుంజాలను తీసుకొని విదేశీ పుంజాలను పంచి పెట్టడం. ఒకరోజు కోడిపిల్లలను పెంచడానికి ద్రవ్య సహాయం చేయడం. ఒక బాతు విస్తరణ కేంద్రాన్ని స్థాపించడం జరిగింది. అంతేకాక కోళ్ళ అభివృద్ధి అధికారి పదవిని అప్‌గ్రేడు చేయడం కోళ్ళ అభివృద్ధి కార్యకలాపాలను పర్యవేక్షించడం కోసం అదనపు సిబ్బందిని నియమించడంకూడా జరిగింది. నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఇప్పుడున్న కోళ్ళ క్షేత్రాలను పటిష్టం చేయడానికి తోడు 500 కోళ్ళతో ఒక జిల్లా కోళ్ళ క్షేత్రాన్ని, ఒక ప్రాంతీయ బాతు పెంపకపు క్షేత్రాన్ని స్థాపించాలని సంకల్పించబడింది. దేశీ పుంజాలను తీసుకొని విదేశీ పుంజాలను సరఫరా చేయడానికి కూడా ఉద్దేశించ బడింది.

గొర్రెల పథకాలు :

